

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 204 పేజిలు : 08, వెల రూ. 5రూ/ గురువారం - 26 - డిసెంబర్- 2024

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## అవినీతి కేసులో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై హై కోర్టు ఆదేశాలు




- కారు రేసులో తెలంగాణ హైకోర్టులో ఊరట
- కేటీఆర్ తెలంగాణ హైకోర్టులో డిసెంబర్ 20న లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు.
- మోసాలకు పాల్పడటం, బెదిరింపులకు దిగడం చేస్తే వారికి కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు.

ఫార్మూలా ఈ కారు రేసులో తెలంగాణ హైకోర్టులో శుక్రవారం ఊరట లభించింది. డిసెంబర్ 30 వరకు అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశించింది.దతనపై ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలని

# కేటీఆర్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ...

- రాజకీయ కుట్రలో భాగంగానే ఏసీబీ కేసు నమోదు చేశారని కేటీఆర్ తరపు న్యాయవాది కోర్టు
- తెలంగాణ హైకోర్టులో మాజీ మంత్రి కేటీఆర్ పిటిషన్‌పై విచారణ ప్రారంభమైంది.
- అవినీతి ఎక్కడ జరిగిందో చెప్పలేదని కేటీఆర్ తరపున లాయర్ సుందరం కోర్టులో వాదనలు

హైదరాబాద్, డిసెంబర్ 20: తెలంగాణ హైకోర్టులో మాజీ మంత్రి కేటీఆర్ పిటిషన్‌పై విచారణ ప్రారంభమైంది. ఏసీబీ కేసుపై కేటీఆర్




లంచ్ మోషన్ పిటిషన్‌ను దాఖలు చేవారు. ఫార్ములా ఈ-కార్ రేస్‌లో కేటీఆర్‌పై ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ కేసును కొట్టివేయాలని మాజీ మంత్రి పిటిషన్ వేశారు. దీనిపై హైకోర్టులో విచారణ మొదలవగా.. కేటీఆర్ తరపున సుప్రీంకోర్టు న్యాయవాది సుందరం వాదనలు వినిపించారు. అలాగే ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదించారు.

**మరో గుడ్ న్యూస్‌కు రెడీ అంటున్న ఏపీ సర్కార్..**

**కేటీఆర్ లాయర్ వాదనలు ఇవే..**

రాజకీయ కుట్రలో భాగంగానే ఏసీబీ కేసు నమోదు చేశారని కేటీఆర్ తరపు న్యాయవాది కోర్టు తెలిపారు.

# ప్రపంచస్థాయి ప్రమాణాలతో యువతకు శిక్షణే లక్ష్యమన్న నారా లోకేశ్

- ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయనున్న ఫిజిక్స్ వాలా, టీబీఐ
- మంత్రి నారా లోకేశ్ నివాసంలో ఒప్పందాలపై సంతకాలు
- రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఈ రెండు ఒప్పందాలు
- రాష్ట్రంలో ఉన్నత విద్యను ఆధునీకరించేందుకు టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ తో ఏపీ ప్రభుత్వం మరో ఒప్పందం



అధునాతన సాంకేతిక ఆవిష్కరణల కేంద్రంగా ఎదిగేందుకు అడుగులు వేస్తున్న ఆంధ్రప్రదేశ్ లో డీప్-టెక్ ను అభివృద్ధి చేయడంలో భాగంగా ఏపీ ప్రభుత్వం రెండు ప్రధాన సంస్థలతో కీలక ఒప్పందాలు చేసుకుంది. రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఈ రెండు ఒప్పందాలు జరిగాయి. ఫిజిక్స్ వాలా ఎడ్యుటెక్ కంపెనీ తన పరిశ్రమ భాగస్వామి అమెజాన్ వెబ్ తో కలిసి ఆంధ్రప్రదేశ్ లో -ఫోకస్డ్ ఫస్ట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్ యూనివర్సిటీ ఆఫ్ ఇన్నొవేషన్ ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకుంది. మరోవైపు,

## కేటీఆర్ ఎపిసోడ్.. మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు



- కేబినెట్ ఆమోదం తీసుకొని ఈ కార్ రేస్‌కు మాజీ మంత్రి కేటీఆర్ డబ్బులు చెల్లించారా
- బీఏసీలో ఈ ఫార్ములా మీద చర్చ కోసం బీఆర్ఎస్ ఎందుకు అడగలేదని
- దేశ ప్రజల మనోభావాలు దృష్టిలో పెట్టుకొని రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని

# ఇంకా సీఎం సీఎం అంటున్నారు... డిప్యూటీ సీఎం అయ్యాను కదా!:

**ఉత్తరాంధ్రలో పవన్ పర్యటన**

**ఓ గిరిజన గ్రామంలో రోడ్డుకు శంకుస్థాపన**

**ఓజీ ఓజీ అంటూ జనాల అరుపులు**

**నన్ను పనిచేసుకోనివ్వండి అంటూ పవన్ చిరుకోపం**

**నేను వచ్చినప్పుడు అందరూ నన్ను చుట్టుముడితే పనులు జరగవు.**




వివరాలు 2లో..


ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇవాళ పార్వతీపురం జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బాగుజోల అనే గిరిజన గ్రామంలో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అభిమానులు ఓజీ ఓజీ... సీఎం సీఎం అంటూ నినాదాలు చేశారు. అయితే, ఆ అభిమానులపై పవన్ చిరు కోపం ప్రదర్శించారు. కొంచెం మందలిస్తున్న ధోరణిలో వ్యాఖ్యానించారు.

## ఏపీలో ఆ ప్రాంతాలకు భారీ వర్ష సూచన



రానున్న 24 గంటల్లో ఏపీలో భారీ వర్షాలు పడే అవకాశం

భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలోని పలు పోర్టుల్లో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరికలు

విశాఖపట్నం, డిసెంబర్ 20: రానున్న

## అంబేద్కర్‌ని కాంగ్రెస్ అగౌరవపరిచింది..

కాంగ్రెస్‌కు ఉన్నట్టుండి రాజ్యాంగం, అంబేద్కర్ మీద ప్రేమ పుట్టుకువచ్చిందని విమర్శించారు.

ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో సమయాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు.

"అంబేద్కర్ పోటీ చేసినప్పుడు బీజేపీ అభ్యర్థిని పోటీకి దించకుండా ఆయన్ని బీజేపీ గౌరవించింది.

**మంత్రి సత్యకుమార్ ధ్వజం**



విజయవాడ: ప్రజలకు ఉపయోగపడే విధంగా రాజ్యాంగ బద్ధంగా పార్లమెంట్ సమావేశాలు జరుగుతాయని మంత్రి సత్యకుమార్ యాదవ్

## జైలు నుంచి పరిటాల రవి హత్య కేసు నిందితుల విడుదల




అమరావతి : మాజీ మంత్రి, టీడీపీ నాయకుడు పరిటాల రవి హత్యకేసులో నిందితులు శుక్రవారం జైలు నుంచి విడుదలయ్యారు. నిందితులకు శిక్ష పడి 18 ఏళ్లుగా కడప సెంట్రల్ జైలులో ఉన్నారు. నిందితులు హైకోర్టులో పెట్టుకున్న బెయిల్ పిటిషన్‌పై జరిగిన విచారణ అనంతరం హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో నిందితులైన పండు నారాయణ రెడ్డి, రేఖమయ్య, రంగనాయకులు వడ్డే కొండ, ఓబిరెడ్డి జైలు నుంచి విడుదలయిన వారిలో ఉన్నారు. వీరంతా ప్రతి సోమవారం సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో హాజరు కావాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. రూ.25వేల రెండు పూచీకత్తులు ఇవ్వాలని, జైలు నుంచి విడుదలయ్యాక సత్ప్రవర్తన సరిగా లేకపోతే వచ్చే ఫిర్యాదు మేరకు బెయిల్ రద్దు చేస్తామని కోర్టు హెచ్చరించింది. పరిటాల రవి 2005 జనవరి 24వ తేదీన ప్రత్యర్థుల చేతిలో దారుణ హత్యకు గురయ్యారు. పార్టీ కార్యాలయం నుంచి బయటకు వస్తుండగా అతడిపై దాడిచేసి చంపివేశారు.

## ఏబీఎన్‌తో.. నారా భువనేశ్వరి స్పెషల్ ఇంటర్వ్యూ..



చిత్తూరు డిసెంబర్ 20: చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత ఏపీ అభివృద్ధిలో దూసుకుపోతోందని నారా భువనేశ్వరి అన్నారు. ఆయన సీఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే పరిశ్రమలు రావడం మొదలైందని.. ఆరు మాసాల వ్యవధిలోనే ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయని చెప్పారు. చిత్తూరు పర్యటనలో ఉన్న ఆమె.. శుక్రవారం నాడు ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు. సీఎం చంద్రబాబు ఆరు నెలల పాలనా తీరుపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. మరి, ఇంటర్వ్యూలో ఆమె ఏం చెప్పారో ఈ కథనంలో తెలుసుకుందాం..

## తిరుమలలో భక్తులను మోసగించిన ఐటీబీపీ కానిస్టేబుల్‌పై కేసు నమోదు



నమ్మకంతో భక్తుల బలహీనతను ఆసరాగా చేసుకుని మోసం చేసిన కానిస్టేబుల్‌పై కేసు నమోదు

300 టికెట్ దర్శనం కల్పించడంతో మోసపోయామని గ్రహించిన భక్తులు

తిరుమల : ఆపదమొక్కులవాడు తిరుమల వేంకటేశ్వరుడిపై ఉన్న నమ్మకంతో

## వారి తాట తీస్తాం.. సీఎం చంద్రబాబు మాస్ వార్నింగ్..



అమరావతి, డిసెంబర్ 20: గత ప్రభుత్వం చేసిన విధ్వంసం, భూ కబ్జాలతో అనేక సమస్యలు ఉత్పన్నమయ్యాయని, వాటిని పరిష్కరించాల్సి ఉందన్నారు సీఎం చంద్రబాబు నాయుడు. శుక్రవారం నాడు కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం ఈడుపుగల్లు గ్రామంలో రెవెన్యూ సదస్సులో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభకు హాజరైన ప్రజలనుద్దేశించి మాట్లాడారాయన. బాధితుల భూమిని బాధితులకు అప్పగించే అంశంపై పట్టుదలతో ఉన్నానని సీఎం చెప్పారు. ప్రతీ సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు. ఓట్లు వేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన విధ్వంసం, భూ కబ్జాలతో ఇంకా చాలా సమస్యలు పరిష్కరించాల్సి ఉందని సీఎం చెప్పారు. ఏ నాయకుడూ చేయని విధ్వంసం చేసిన జగన్ చేశాడని ఆరోపించారు. ప్రజల జీవితాలను అంధకారంలో కి నెట్టారని విమర్శించారు. ఇప్పటి వరకు లక్షన్నరకు పైగా అర్జీలు తన వద్దకు వస్తే.. అందులో 57శాతం రెవెన్యూ సంబంధిత

# ఏపీలో స్మగ్లర్లు లేకుండా చేస్తాం.. సీఎం చంద్రబాబు హెచ్చరిక..

- ఎక్కడా తప్పు జరగడానికి వీల్లేదని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం
- రైతులకు సేవ చేసే విషయంలో ఇంప్రూవ్‌మెంట్ కనిపించాలని అధికారులకు ముఖ్యమంత్రి
- దిగుమతి దగ్గర ఒకేలాంటి కచ్చితత్వం ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.
- "ధాన్యం దిగుబడిలో మెకనైజేషన్ పెంచి రైతుల ఆదాయం మెరుగుపడేలా చర్యలు తీసుకుంటాం.




వివరాలు 2లో..


స్వయంగా అభిప్రాయాలు సేకరిస్తానని చంద్రబాబు చెప్పారు. అధికారుల నుంచి తనకు కావాల్సింది దాక్యుమెంటేషన్ కాదని, రైతులకు సేవ చేసే విషయంలో ఇంప్రూవ్‌మెంట్ కనిపించాలని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు.

అమరావతి: రైతుల వద్ద ధాన్యం సేకరణ విషయంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడా తప్పు జరగడానికి వీల్లేదని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఐవీఆర్ఎఫ్ ద్వారా రైతుల నుంచి తానే కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం గంగూరు రైతు సేవా కేంద్రాన్ని ముఖ్యమంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ మొదలు మిల్లులకు ఎగుమతి చేసే ప్రక్రియ మొత్తాన్నీ ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.

## ఏపీలో ఉచిత బస్సు ప్రయాణంపై కీలక ప్రకటన




మహిళలకు ఉచిత బస్ సదుపాయం కల్పిస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించారు.

కొద్ది రోజుల్లో 500 కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

ప్రజలకు అందుబాటులో ఏపీఎస్ఆర్టీసీ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని

గ్రామాల నుంచి నగరాలకు అనుసంధనం చేసే ఘనత ఏపీఎస్ఆర్టీసీ సొంతమన్నారు.

# ఏపీలో ఉచిత బస్సు ప్రయాణంపై కీలక ప్రకటన

మొదటి పేజి తరువాయి

విశాఖపట్నం: త్వరలో మహిళలకు ఉచిత బస్ సదుపాయం కల్పిస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించారు. ప్రజలకు అందుబాటులో ఏపీఎస్ఆర్టీసీ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. ద్వారకా బస్ స్టేషన్‌లో ఏపీఎస్ఆర్టీసీ డోర్ డెలివరీ సర్వీస్‌ను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇవాళ(శుక్రవారం) ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... కార్గో సర్వీస్‌ను డోర్ డెలివరీ ప్రారంభించటం సంతోషంగా ఉందని చెప్పారు. గ్రామాల నుంచి నగరాలకు అనుసంధనం చేసే ఘనత ఏపీఎస్ఆర్టీసీ సొంతమన్నారు. ప్రజలకు సేవ చేసే సిబ్బంది మరింత చేరువ కావటానికి డోర్ డెలివరీ సేవలు ప్రారంభించినట్లు తెలిపారు. సంస్థలో పని చేసే వారికి మంచి ఫలితాలు అందించేందు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. భారత్ దేశంలో నంబర్ వన్‌గా ఏపీఎస్ఆర్టీసీను నిలబెడతామని చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో మంచి బస్సులను ప్రయాణికుల కోసం సిద్ధం చేశామన్నారు. కొద్ది రోజుల్లో 500 కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ప్రయాణికుల భద్రతకు ఏపీఎస్ఆర్టీసీ ముందు ఉంటుందని అన్నారు. కష్ట నష్టాలు ఉన్న ఏపీఎస్ఆర్టీసీ నడుస్తూనే ప్రజలకు సేవ చేస్తూ ఉంటుందని వివరించారు. జగన్ ప్రభుత్వంలో ఆర్టీసీ భూములు అన్యాక్రాంతం జరిగాయని ఆరోపించారు. ఆక్రమణలకు గురైన ఏపీఎస్ఆర్టీసీ భూములు వెనక్కి తీసుకుంటామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఏపీలో ఆ ప్రాంతాలకు భారీ వర్ష సూచన

మొదటి పేజి తరువాయి

24 గంటల్లో ఏపీలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కారణంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అలాగే తీరం వెంబడి 60 కిలో మీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉంది. భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలోని పలు పోర్టుల్లో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరికలు కొనసాగుతున్నాయి. పశ్చిమమధ్య మరియు దానికి ఆనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడం కొనసాగుతోంది. రానున్న 12 గంటల్లో అల్పపీడనం ఉత్తర దిశగా కదలనుంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ప్రవేశించిన తర్వాత వాయుగుండంగా బలపడే అవకాశం ఉంది. తదుపరి 24 గంటలలో ఉత్తర-ఈశాన్య దిశగా వాయుగుండంగా కదిలే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించింది. దీని ప్రభావంతో ఉత్తర కోస్తా జిల్లాలో ఓ మోస్తరు వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. రానున్న 24 గంటలలో కాకినాడ, అల్లూరి, అనకాపల్లి, విశాఖ, మన్యం విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు.. గరిష్టంగా 60 కిలోమీటర్లు వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది. భారీ వర్షాల కారణంగా సముద్రం అలజడిగా ఉన్న నేపథ్యంలో రానున్న రెండు రోజులు పాటు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేశారు. అలాగే కళింగపట్నం నుంచి మచిలీపట్నం వరకు ఉన్న అన్ని పోర్టులలో 3వ నెంబర్ ప్రమాద హెచ్చరికలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ హెచ్చరించింది.

### నందిగం సురేష్‌కు సుప్రీంలో చుక్కెదురు

కాగా.. గడిచిన 24 గంటలలో విజయనగరం జిల్లా మెంటాడలో అత్యధికంగా 6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. అలాగే శ్రీకాకుళం, నెల్లూరు, విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి తదితర జిల్లాల్లో ఓ మోస్తారు వర్షాలు కురిశాయి. ఎడతెరిపిలేకుండా వర్షాలు కురవడంతో జనజీవనం స్తంభించింది. వర్షపు నీరు రోడ్లపైకి వచ్చి చేరడంతో వాహనాల రాకపోకలు అంతరాయం ఏర్పడింది. రానున్న 24 గంటల్లో భారీగా వర్షాలు పడతాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు భయాందోలనలో ఉన్నారు.

# కేటీఆర్ ఎపిసోడ్.. మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్: కేటీఆర్ తన సమస్యను రాష్ట్ర ప్రజల సమస్యగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి సీతక్క ధ్వజమెత్తారు. కేబినెట్ ఆమోదం తీసుకొని ఈ కార్ రేస్‌కు మాజీ మంత్రి కేటీఆర్ డబ్బులు చెల్లించారా అని ప్రశ్నించారు. ఇవాళ(శుక్రవారం) మీడియాతో మంత్రి సీతక్క చిట్‌చాట్ చేశారు. ప్రభుత్వం అనుమతి లేని అంశానికి సభలో చర్చ ఎందుకు అని నిలదీశారు. గవర్నర్ క్లియరెన్స్ ఇచ్చిన కేసుకు సభలో చర్చ అవసరం లేదని స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో అంబేద్కర్‌ను, అసెంబ్లీలో దళిత స్పీకర్‌ను అవమానించారని మంత్రి సీతక్క అన్నారు. బీఏసీలో ఈ ఫార్ములా మీద చర్చ కోసం బీఆర్ఎస్ ఎందుకు అడగలేదని అన్నారు. ముసుగు వేసుకుని బీఆర్ఎస్ రాజకీయం చేస్తుందని విమర్శించారు. జైలుకు వెళ్లి యోగా చేస్తానన్న కేటీఆర్ ఎందుకు బయపడుతున్నారని ప్రశ్నించారు. కేటీఆర్‌కు నిజాయితీ లేదని.. అందుకే అల్లర్లకు ప్లాన్ చేస్తున్నారని మంత్రి సీతక్క విమర్శలు చేశారు.

### ఆ వ్యాఖ్యలు వెనక్కి తీసుకునే వరకు పోరాటం: జగ్గారెడ్డి

అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకునే వరకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాటం చేస్తారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఇవాళ(శుక్రవారం) గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... చట్టాలు ,న్యాయాలు అంబేద్కర్ రాజ్యాంగం వల్లే ఉన్నాయని చెప్పారు. బీసీలుగా చెప్పుకొనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా అంబేద్కర్ రాజ్యాంగం వల్లే పదవులు పొందారని అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను తీవ్రంగాఖండిస్తున్నామన్నారు. దేశ ప్రజల మనోభావాలు దృష్టిలో పెట్టుకొని రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని చెప్పారు. అంబేద్కర్ రాజ్యాంగం వేరు భగవంతుడు వేరన్న విషయం అమిత్ షా గుర్తించాలని అన్నారు. రాహుల్ గాంధీ దేవుని మొక్కుతాడు కానీ పబ్లిసిటీ చేయరని అన్నారు. బీజేపీ దేవుడిని మొక్కేదే పబ్లిసిటీ కోసమని విమర్శించారు. దేవుడు అనేది నమ్మకం ధైర్యం. భగవంతుడు అనేది వ్యక్తిగత విషయమన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు రాహుల్ గాంధీ పిలుపునకు సిద్ధంగా ఉంటారని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## ఇంకా సీఎం సీఎం అంటున్నారు...

# డిప్యూటీ సీఎం అయ్యాను కదా!:

ఇంతకీ ఆయన ఏమన్నారంటే... “నన్ను పని చేసుకోనివ్వండి. కనీసం రోడ్డు కూడా కనిపించనంతగా నా మీద పడిపోయారు. మీకందరికీ దణ్ణం పెడతాను... రోడ్డు చూడనివ్వండి నన్ను అని చెప్పాల్సి వచ్చింది. ఓజీ ఓజీ ఓజీ అంటూ అరుస్తున్నారు... లేకపోతే, ఇంతకుముందు సీఎం సీఎం అనేవాళ్లు... అదింకా పోలేదు... నేను డిప్యూటీ సీఎం అయినా గానీ వాళ్లకు ఆనందం కలగడంలేదు. అందరికీ నేను చెప్పేది ఒక్కటే... నేను వచ్చినప్పుడు అందరూ నన్ను చుట్టుముడితే పనులు జరగవు. నన్ను పనిచేయనివ్వండి. ఉత్తరాంధ్ర... ప్రజలకు తెలుగు వాడుక భాష నేర్పించిన నేల ఇది, తిరుగుబాటు నేర్పించిన నేల ఇది, ఎవరైనా దోపిడీ చేస్తుంటే ఎదురు తిరిగే నేల ఇది. కానీ ఇవాళ మీరు సినిమాల మోజులో పడి... ఓజీ ఓజీ అని పోస్టర్లు పెట్టి, జేజేలు కొడితే జీవితంలో ముందుకు వెళ్లలేరు. మాట్లాడితే చాలు... అన్నా మీసం తిప్పు, మీసం తిప్పు అంటారు. నేను మీసం తిప్పితే రోడ్ల నిర్మాణం జరుగుతుందా? నేను ఛాతీ గుద్దుకుంటే రోడ్లు పడతాయా?... నేను వెళ్లి ప్రధానమంత్రి గారికి దణ్ణం పెట్టి, సమస్యను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళితే రోడ్లు పడతాయి. అందుకే, మీసాలు తిప్పడాలు, ఛాతీలు కొట్టుకోవడాలు నాకు చేతకావు... నాకు పనిచేయడమే తెలుసు” అంటూ పవన్ కల్యాణ్ అభిమానులకు హితోపదేశం చేశారు.

# కేటీఆర్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ...

ఏసీబీ నమోదు చేసిన సెక్షన్లు కేటీఆర్‌కు వర్తించవని.. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారనేందుకు ఆధారాలు లేవన్నారు. కేటీఆర్ లబ్ధిపొందినట్టు ఎఫ్ఐఆర్‌లో పేర్కొనలేదన్నారు. ఫార్ములా ఈ-కార్ రేస్‌తో హైదరాబాద్‌కు ప్రయోజనం చేకూరిందని కోర్టుకు తెలిపారు. ప్రొసీజర్ పాటించలేదనడం సరికాదన్నారు. 14 నెలల తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేశారని.. ప్రాథమిక విచారణ కూడా లేకుండా కేసు పెట్టారన్నారు. కేవలం రాజకీయ కుట్రలో భాగమే కేటీఆర్‌పై కేసు నమోదు చేశారని లాయర్ సుందరం వాదించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనతో ఏసీబీకి ఏం సంబంధమని ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరిగితే ఈసీ పరిశీలించాలన్నారు. రేస్ కోసం నిర్వాహకులు నిధులు చెల్లిస్తే కేటీఆర్‌పై కేసు ఎందుకు పెట్టారని అడిగారు. కేటీఆర్ ఎక్కడ లబ్ధి పొందారని లాయర్ ప్రశ్నించారు. ఈ కేసులో ఎన్నో తప్పులు కనిపిస్తున్నాయని.. కార్ రేస్ నిర్వహణకు 2022 అక్టోబర్ 25న ఒప్పందం జరిగిందని.. అయితే సీజన్ 10 నిర్వహణకు స్పాన్సర్లు వెనక్కి తగ్గారన్నారు. ఫార్ములా ఈ - రేస్ నుంచి స్పాన్సర్లు తప్పుకోవడం వల్ల.. హెచ్ఎండీఏ ద్వారా ఎఫ్ఈఓకు చెల్లింపులు జరిగాయన్నారు. ఈవెంట్ నిర్వహించకుంటే హైదరాబాద్ ఇమేజ్..డ్యామేజ్ అవుతుందనే ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. కార్ రేసింగ్ ఒప్పందాన్ని కొత్త ప్రభుత్వం ఉల్లంఘించిందని చెప్పారు.

### కేటీఆర్‌పై కేసులో కీలక పరిణామం..

కొత్త ప్రభుత్వం డబ్బు చెల్లించకపోవడంతో ఒప్పందం రద్దయిందన్నారు. సుప్రీం తీర్పుల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదులో ఆలస్యం తగదన్నారు. అఫెన్స్ జరిగిందని తెలిశాక 3 నెలల్లోపే కేసు రిజిస్టర్ చేయాలన్నారు. 11 నెలల తర్వాత కేసు నమోదు చేశారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఎఫ్ఐఆర్ నమోదులో ఆలస్యానికి కారణాలు చెప్పలేదన్నారు. ఎఫ్ఐఆర్‌కు ముందు ప్రాథమిక విచారణ అవసరమన్నారు. ప్రాథమిక విచారణ అవసరమని సుప్రీం తీర్పులున్నాయని తెలిపారు. సుప్రీం తీర్పులను ఏసీబీ అధికారులు పట్టించుకోలేదని అన్నారు. 18న ఫిర్యాదు అందగానే.. 19న ఎఫ్ఐఆర్ నమోదు చేశారని.. అవినీతి ఎక్కడ జరిగిందో చెప్పలేదని కేటీఆర్ తరపున లాయర్ సుందరం కోర్టులో వాదనలు వినిపించారు.

## తిరుమలలో భక్తులను మోసగించిన

# ఐటీబీపీ కానిస్టేబుల్‌పై కేసు నమోదు

భక్తుల బలహీనతను ఆసరాగా చేసుకుని మోసం చేసిన కానిస్టేబుల్‌పై కేసు నమోదు అయ్యింది. వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీవారి బ్రేక్ దర్శనాలు కల్పిస్తానని ఐటీబీపీ కానిస్టేబుల్ చంద్రశేఖర్ బెంగుళూరుకు చెందిన హరిబాబు, చంద్రశేఖర్‌ను బురిడీ కొట్టించాడు.అనంతపురం ఎమ్మెల్సీ శివరామిరెడ్డి సిఫార్సులేఖపై ఆరు టికెట్లకు గాను రూ.50 వేలు, అరకు ఎమ్మెల్యే మచ్చలింగం సిఫార్సు లేఖపై 20 వేలను కానిస్టేబుల్ వసూలు చేశాడు. అయితే బ్రేక్ దర్శనం కాకుండా రూ. 300 టికెట్ దర్శనం కల్పించడంతో మోసపోయామని గ్రహించిన భక్తులు టీటీడీ విజిలెన్స్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో తిరుమల పోలీసులు ఐటీబీపీ కానిస్టేబుల్ చంద్రశేఖర్‌పై కేసు నమోదు

# అవినీతి కేసులో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై హై కోర్టు ఆదేశాలు

మొదటి పేజి తరువాయి




కోరుతూ కేటీఆర్ తెలంగాణ హైకోర్టులో డిసెంబర్ 20న లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై శుక్రవారం మధ్యాహ్నం హైకోర్టు విచారణకు స్వీకరించింది. ఇరు వర్గాల వాదనలు విన్న తర్వాత ఈ నెల 30 వరకు ఆయనను అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది. పూర్తి వార్తా కథనం కోసం ఇక్కడ క్లిక్ చేయండి. తెలంగాణ అసెంబ్లీ సనావేశాల్లో ఎంఐఎం శాసనసభా పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ ధరణి వల్ల తెలంగాణ రాష్ట్రం కొన్ని వేల కోట్లు నష్టపోయిందన్నారు. రైతులు వేల ఎకరాల భూములు కోల్పోయారని అన్నారు. అసైన్డ్ భూములు పోయాయి. అటవీ శాఖ భూములు గల్లంతయ్యాయి అని అక్బరుద్దీన్ ఆరోపించారు. పస్తుతం ఈ ప్రభుత్వం ఆ సమస్యలను సవరించే ప్రయత్నం చేస్తోందని ఆయన చెప్పారు. ఈ సవరణల్లో కూడా ఇంకా సవరించాల్సిన అంశాలున్నాయని గుర్తుచేస్తూ వాటిని తాము ఈ సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. కానీ బీఆర్ఎస్ పార్టీ సభను సజావుగా సాగనివ్వకుండా ఆటంకం కలిగిస్తూ తమకు అడ్డుపడుతోందన్నారు. సభ జరగకుండా అడ్డం పడుతోన్న వారిని అడ్డం రాకుండా రిక్వెస్ట్ అయినా చేయండి.. లేదంటే వారిని సభ నుండి సస్పెండ్ చేయండి అని అక్బరుద్దీన్ ఒవైసి స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఇకపై ఎవరైనా సెంటు భూమి కబ్జా చేసినా సరే వారి తాట తీస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ల్యాండ్ గ్రాబర్స్‌కు వార్నింగ్ ఇచ్చారు. ఇతరుల భూములు కబ్జాలు చేయడం, మోసాలకు పాల్పడటం, బెదిరింపులకు దిగడం చేస్తే వారికి కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. కృష్ణా జిల్లా ఈడ్పుగల్లులో జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో తప్పుడు సర్వేలు జరిగాయని భారీ సంఖ్యలో జనం ఫిర్యాదు చేశారు. అందుకే ఇకపై ఎవ్వరూ ఇతరుల భూములు కబ్జా చేయకుండా కొత్త చట్టం తీసుకొచ్చామని చెబుతూ ఆయన ఈ హెచ్చరికలు చేశారు. ఉత్తర కోస్తాకు మరోసారి భారీ వర్షాల ముప్పు తప్పేలా లేదు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రానున్న 12 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశాలున్నాయని విశాఖపట్నం వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఈ వాయుగుండం కారణంగా విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. రాబోయే రెండు రోజుల పాటు మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీచేశారు. తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందిగా అధికారులు సూచించారు. హర్యానా మాజీ సీఎం, ఇండియన్ నేషనల్ లోక్ దళ్ పార్టీ అధినేత ఓం ప్రకాశ్ చౌతాలా ఇక లేరు. గురుగ్రామ్ లోని తన సొంత నివాసంలో శుక్రవారం మధ్యాహ్నం ఆయన తుదిశ్వాస విడిచారు. ప్రస్తుతం ఆయన వయస్సు 89 ఏళ్లు. శుక్రవారం ఉదయం వరకు ఆరోగ్యంగానే ఉన్న ఆయన ఉన్నట్లుండి గుండెపోటుతో కన్నుమూశారు. ఐఎన్ఎల్‌డి అధికార ప్రతినిధి రాకేష్ సిహాగ్ మీడియాతో మాట్లాడుతూ... చౌతాలకు గుండెపోటు వచ్చిందని, ఆ నొప్పితోనే ఆయన వెక్కిళ్లబారినపడి కన్నుమూశారని అన్నారు. ఓం ప్రకాష్ చౌతాలా హర్యానాకు ఐదుసార్లు ముఖ్యమంత్రిగా సేవలు అందించారు. భారత మాజీ ఉప ప్రధాని దేవీ లాల్ తనయుడే ఈ ఓం ప్రకాష్ చౌతాలా.

# అంబేద్కర్‌ని కాంగ్రెస్ అగౌరవపరిచింది.. మంత్రి సత్యకుమార్ ధ్వజం

మొదటి పేజి తరువాయి

తెలిపారు. ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో సమయాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు ఉన్నట్టుండి రాజ్యాంగం, అంబేద్కర్ మీద ప్రేమ పుట్టుకువచ్చిందని విమర్శించారు. ఇవాళ విజయవాడలో మంత్రి సత్యకుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. రాజ్యాంగంలో 24వ సవరణ తీసుకువచ్చి ప్రజలకు ఉన్న ప్రాథమిక హక్కులు హరించే విధంగా కాంగ్రెస్ పాలన చేసిందని అన్నారు. రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ భ్రష్టు పట్టించిందని విమర్శించారు. రాజ్యాంగం రచించేటప్పుడు అంబేద్కర్‌ని అవమానపరిచేలా కాంగ్రెస్ పార్టీ కార్టూన్స్‌ని విడుదల చేశారని ఫైర్ అయ్యారు. అంబేద్కర్‌ని నెహ్రూ చాలా విధాలుగా అగౌరవపరిచారన్నారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ని ప్రత్యక్ష ఎన్నికల్లో ఓడించారని చెప్పారు.

### అంబేద్కర్‌ను బీజేపీ గౌరవించింది

“అంబేద్కర్ పోటీ చేసినప్పుడు బీజేపీ అభ్యర్థిని పోటీకి దించకుండా ఆయన్ని బీజేపీ గౌరవించింది. అంబేద్కర్ స్మారకాన్ని నిర్మించటానికి నెహ్రూ అడ్డుపడ్డారు. అంబేద్కర్ సేవలకు భారతరత్న ఇవ్వకుండా నెహ్రూకు మాత్రం ప్రకటించుకున్నారు. అంబేద్కర్ సేవలు గుర్తించి బీజేపీ భారతరత్న ఇచ్చి గౌరవించింది. అంబేద్కర్ నడయాడిన ఐదు ప్రదేశాల్లో పంచ తీర్థ్ కార్యక్రమంతో బీజేపీ శ్రీకారం చుట్టింది. ఏపీలో కూడా కొత్త పిచ్చగాళ్ళు తయారయ్యారు. పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం అయ్యింది. అసత్య ప్రచారాలతో కాంగ్రెస్ మనుగడ కోల్పోతుంది. కాంగ్రెస్ తప్పు తెలుసుకుని అసత్య ప్రచారాలు చేయటం మానుకుంటే మంచిది. జమిలి ఎన్నికలు ఈ దేశానికి కొత్త కాదు. గతంలో చూసుకుంటే దేశంలో ఒకేసారి ఎన్నికలు జరిగాయి” అని మంత్రి సత్యకుమార్ తెలిపారు.

### వైసీపీ పార్టీ ఖాళీ..

“వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి 2027లో జమిలి ఎన్నికలు వస్తాయని అని చెప్పి పార్టీ నాయకులని కాపాడుకుంటున్నారు. పార్టీలో నుంచి ముఖ్యమైన నాయకులు బయటకు వెళ్లిపోతున్నారని వారిని కాపాడుకునేందుకు జగన్ 2027లో జమిలి వస్తాయని చెబుతున్నాడు. వైసీపీ పార్టీ ఖాళీ అవ్వకుండా కాపాడుకునేందుకు అలాంటి వ్యాఖ్యలు చేస్తున్నాడు. జమిలి ఎన్నికలపై కమిటీ వేశారు. కమిటీ అభిప్రాయాల మేరకు ఎప్పుడు జరుగుతాయో తెలియచేస్తారు. పార్లమెంట్‌లో బలం ఉంటే బిల్లు పెట్టాలని రూల్ లేదు. జమిలి ఎన్నికల వల్ల ప్రజాధనం ఆదా అవ్వడంతో పాటు దేశ అభివృద్ధి నిరంతరంగా కొనసాగుతుంది. రాష్ట్రాల్లో ఏదొక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పాలన పరంగా సంక్షేమ పథకాలు అమలు చేయటంలో ఇబ్బందులు ఎదురుకోవాల్సి వస్తుంది” అని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.

### అంబేద్కర్‌ను కాంగ్రెస్ నేతలు ఇబ్బందులకు గురిచేశారు: దేవానంద్

దళితులను ఉద్ధరించిన విధంగా, దళితుల కోసం కాంగ్రెస్ పుట్టినట్లుగా కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్నారని బీజేపీ ఎస్సీ రాష్ట్ర అధ్యక్షుడు దేవానంద్ విమర్శలు చేశారు. అంబేద్కర్ రెండు సార్లు పోటీ చేస్తే కాంగ్రెస్ ఓడించి అనేక విధాలుగా ఇబ్బందులకి గురిచేశారని మండిపడ్డారు. అంబేద్కర్ నడియాడిన ప్రాంతాల్లో బీజేపీ అంబేద్కర్ కోసం చాలా కార్యక్రమాలు చేసిందని దేవానంద్ గుర్తుచేశారు

# ప్రపంచస్థాయి ప్రమాణాలతో యువతకు శిక్షణే లక్ష్యమన్న నారా లోకేశ్

మొదటి పేజి తరువాయి



రాష్ట్రంలో ఉన్నత విద్యను ఆధునీకరించేందుకు టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ తో ఏపీ ప్రభుత్వం మరో ఒప్పందం చేసుకుంది. ఉండవల్లి నివాసంలో నారా లోకేశ్ సమక్షంలో ఫిజిక్స్ వాలా, టోనీబ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు వేర్వేరుగా ఏపీ ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకున్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటయ్యే ఇన్నోవేషన్ విశ్వవిద్యాలయం అకడమిక్ ఎక్సలెన్స్, ఇన్నోవేషన్స్ ను ఏకీకృతం చేసే దిశగా పని చేస్తుంది. పరిశోధన, విద్య, ఉపాధిలో కీలక సవాళ్లను పరిష్కరించడంపై దృష్టిసారిస్తుంది. హబ్-అండ్-స్పోక్ మోడల్‌ను అనుసరించి ఇన్నోవేషన్ యూనివర్సిటీ సెంట్రల్ హబ్‌గా పనిచేస్తుంది. దీని ద్వారా విభిన్న నేపథ్యాలు, ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు సమకాలీన, హైబ్రిడ్ విద్య అందుబాటులోకి వస్తుంది. ఆన్‌లైన్, వ్యక్తిగత అభ్యసన అనుభవాలను ఇంటిగ్రేట్ చేస్తారు.

### ప్రపంచస్థాయి ప్రమాణాలతో యువతకు శిక్షణే లక్ష్యం: నారా లోకేశ్

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... కృత్రిమ మేధ (ఏఐ)లో ఏపీ యువతను నెం.1గా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా ఈ ఒప్పందాలు జరిగాయని అన్నారు. అధునాతన ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లడం, అందుకు ఏపీ యువతను సన్నద్ధం చేయడమే తమ లక్ష్యమన్నారు. పరిశ్రమల డిమాండ్, ప్రమాణాలకు అనుగుణంగా స్కిల్ డెవలప్ మెంట్ పై యూనివర్సిటీ ఆఫ్ ఇన్నోవేషన్ దృష్టిసారిస్తుందని చెప్పారు. అధునాతన సాంకేతికత, విద్యను ఏకీకృతం చేయడానికి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్ కృషి చేస్తుందని చెప్పారు. ఏఐలో అభివృద్ధి చెందుతున్న సాంకేతిక, నెక్ట్ జనరేషన్ నైపుణ్యాలకు మార్గం సుగమం చేస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.

### ఉన్నత విద్య ఆధునీకరణకు టీబీఐతో ఒప్పందం

ఆంధ్రప్రదేశ్ లో ఉన్నత విద్య వ్యవస్థను ఆధునీకరించేందుకు టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్ (%ఐదీ×%)తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవగాహన ఒప్పందం పై సంతకం చేసింది. ప్రపంచస్థాయి ప్రమాణాలకు అనుగుణంగా ఏపీ విద్యార్థులను తీర్చిదిద్దడం ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యం. అంతర్జాతీయంగా విద్యావ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఏపీ ఉన్నత విద్యలో చేయాల్సిన మార్పులపై %ఐదీ×% ప్రభుత్వానికి సలహా ఇస్తుంది. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలను పెంపొందించే విద్యా విధానాలను గుర్తిస్తుంది. విశ్వవిద్యాలయాలు, పాలిటెక్నిక్ కళాశాలల్లో తృతీయ విద్య ల్యాండ్ స్కేప్ ను మెరుగుపర్చడానికి కృషిచేస్తుంది. ఏపీలో సమగ్ర, స్థిరమైన ఆర్థికవృద్ధి వేదిక ఏర్పాటుకు అవసరమైన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది. ప్రస్తుత వ్యవస్థలో నైపుణ్య అంతరాలను గుర్తించి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ విధానాలను అమలుచేసేందుకు ఏపీ ప్రభుత్వంతో టీబీఐ కలసి పనిచేస్తుంది. ఇందుకు అవసరమైన సమగ్ర రోడ్ మ్యాప్ ను అభివృద్ధి చేయడంలో సహకరిస్తుంది.

# ఏపీలో స్మగ్లర్లు లేకుండా చేస్తాం.. సీఎం చంద్రబాబు హెచ్చరిక..

మొదటి పేజి తరువాయి

### తేమశాతంపై ఆరా..

ధాన్యం తేమ శాతం నమోదు, ఇతరత్రా అంశాల్లో ఎగుమతి, దిగుమతి దగ్గర ఒకేలాంటి కచ్చితత్వం ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. తూకంలో హెచ్చుతగ్గులు, తేమ శాతంలో లొసుగులు వంటి అంశాలను ఆయన స్వయంగా పరిశీలించారు. తేమశాతంలో ఎందుకు మార్పులు వస్తున్నాయంటూ అధికారులను సీఎం ప్రశ్నించారు. తేమ శాతం నిర్ధారణ చేసే మిషన్ పనితనాన్ని పరిశీలించారు. రైతులకు ఐవీఆర్ఎస్‌పై సీఎం అవగాహన కల్పించారు. ఐవీఆర్ఎస్ ద్వారా ఎప్పటికప్పుడు తనకు ఫీడ్ బ్యాక్ పంపాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ధాన్యం సేకరణ విషయంలో ఎక్కడ తప్పు జరిగినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గంగూరు రైతులతో మాట్లాడి వారి నుంచి పలు అభిప్రాయాలను చంద్రబాబు తెలుసుకున్నారు.

### ఆ సమస్య వారి పొరపాటే..

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. “ధాన్యం దిగుబడిలో మెకనైజేషన్ పెంచి రైతుల ఆదాయం మెరుగుపడేలా చర్యలు తీసుకుంటాం. దిగుబడి పెరిగి డబ్బు సకాలంలో చేతికొస్తుండటంతో రైతులు గతేడాది కంటే ఇప్పుడు సంతోషంగా ఉన్నారు. ధాన్యం తేమ శాతం నిర్ధారణలో లోటుపాట్లు గుర్తించాం. రైతు సేవా కేంద్రాల్లో తేమ శాతం ఒకలా ఉంటే మిల్లర్ల వద్ద మెషీన్లలో మరోలా ఉంటోంది. ఈ వ్యత్యాసం లేకుండా రెండు చోట్లా ఒకేలా మెషీన్ వాల్యూ ఉండేలా



చర్యలు తీసుకుంటున్నాం. గోనె సంచుల సమస్య రైస్ మిల్లర్ల పొరపాటు వల్ల తలెత్తుతోందని గుర్తించాం. ధాన్యం డబ్బులు 93 శాతం రైతులకు 24 గంటల్లో చెల్లిస్తున్నాం. దీన్ని ఇంకా మెరుగ్గా అమలు చేసేందుకు సూచనలిచ్చా. డ్రయర్ల దగ్గర కూడా తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ప్రస్తుత డ్రయర్లు 23 శాతం కెపాసిటీతో మాత్రమే ఉన్నాయి.

### ఇకపై సడన్ విజిట్స్..

ధాన్యం సేకరణ కేంద్రానికి ఇవాళ చెప్పి వచ్చినట్లు ఇకపై చెప్పి రాను. ఆకస్మిక తనిఖీలతో సడన్ విజిట్స్ పెంచుతా. సాంకేతికత సక్రమ వినియోగంతో రైతుల ఖర్చు తగ్గించి ఎక్కువ లాభం వచ్చేలా చేస్తాం. ఎలాంటి పంటలు వేస్తే లాభసాటిగా ఉంటుందనే అంశంపై వారికి అవగాహన కల్పిస్తాం. లాభసాటి వ్యవసాయంపై రైతుల భాగస్వామ్యంతో పెద్దఎత్తున చర్చలు చేపడతాం. ఐవీఆర్ఎస్ ఫిర్యాదుల్లో చెప్పినట్లే గోనె సంచుల సమస్య తీవ్రంగా ఉంది. దళారీ ముసుగులో రైతులకు ఎవరు అన్యాయం చేయాలని చూసినా ఉపేక్షించను. రాష్ట్రంలో స్మగ్లింగ్‌కి చోటు లేదు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. బియ్యం అక్రమ రవాణాను అరికట్టి తీరుతాం. బియ్యం స్మగ్లింగ్, రీసైక్లింగ్ విషయంలో కఠినంగా ఉంటామని” అన్నారు.

# ఏబీఎన్‌తో.. నారా భువనేశ్వరి స్పెషల్ ఇంటర్వ్యూ..

మొదటి పేజి తరువాయి

చిత్తూరులో పర్యటిస్తున్న ఏపీ సీఎం సతీమణి నారా భువనేశ్వరి ఏబీఎన్‌తో ప్రత్యేకంగా ముచ్చటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై పలు కామెంట్స్ చేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజా సమస్యలను పట్టించుకోకుండా రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలేయడంతో.. ప్రజలు, మరీ ముఖ్యంగా మహిళలు నరకం అనుభవించారని అన్నారు. ఆర్థిక పరిస్థితులు పూర్తిగా తలకిందులైన స్థితిలో సీఎంగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబుగారి పాలనలో ఏపీ అభివృద్ధి పరుగులు పెడుతోందని వ్యాఖ్యానించారు.కూటమి ప్రభుత్వం ఆరు మాసాల వ్యవధిలోనే ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని చెప్పారు నారా భువనేశ్వరి. అందరూ గమనిస్తే గత వైసీపీ పాలనకు, కూటమి ప్రభుత్వ పాలనకు తేడా స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు. ఐదేళ్లు రాష్ట్రానికి రాకుండా వెళ్లిపోయిన పరిశ్రమలు ఇప్పుడు రావడమే అందుకు తార్కాణమని వెల్లడించారు. ఆరు మాసాల వ్యవధిలోనే గ్రామస్థాయిలో కూడా కూటమి ప్రభుత్వం తీసుకున్న అభివృద్ధి చర్యల ఫలితం ప్రత్యక్షంగా కళ్లకు కడుతోందని అన్నారు. మౌలిక వసతులు, ఇళ్ల స్థలాలు,ఉపాధి అవకాశాలు, బిడ్డలకు ఉద్యోగాలు కావాలని ఎక్కువగా డిమాండ్ వినిపిస్తోందని చెప్పారు భువనేశ్వరి. ప్రజలు కోరుకున్న విధంగానే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని అన్ని జిల్లాల అభివృద్ధి చెందాలని రేయింబవళ్లు శ్రమిస్తున్నారని



తెలిపారు. రాష్ట్రంలో విస్తృత స్థాయిలో అభివృద్ధి పనులు జరుగుతున్నా వైసీపీ పార్టీ రోడ్లపైకి వచ్చి ఆందోళనల పేరిట రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలలు గడవకముందే ఇలా చేయడం వింతగా అనిపిస్తోందన్నారు. ఇక మంగళగిరి అభివృద్ధిపై లోకేష్ ఫోకస్ చేస్తే.. తాను కుప్పం నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టి సారించానని తెలిపారు భువనేశ్వరి. ఈ అంశంలో మా ఇద్దరి మధ్య చాలా పోటీ ఉందని సరదాగా వ్యాఖ్యానించారు. ఈ రెండు నియోజకవర్గాలతో పాటు రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

# గుత్తాధిపత్యం గతచరిత్రే




ఏ మాత్రం అవకాశం దొరికినా ప్రాంతీయ పార్టీల మీద జాతీయ పార్టీలు దుమ్మెత్తి పోస్తుంటాయి. తమది సువిశాలమైన జాతీయవాదమనీ, వాటిది సంకుచిత ప్రాంతీయ వాదమనేది ప్రధానంగా ముందుకుతెచ్చే వాదన. కానీ, ఆసేతు హిమాచలం పరచుకొని ఉన్నది వైవిధ్యభరితమైన భారతం. దేశాన్ని ఒకే గాటన కట్టి పబ్బం గడుపుకోవాలన్నదే జాతీయ పార్టీల భావన. ఈ విషయంలో బీజేపీ, కాంగ్రెస్ అన్న తేడాలు ఉండవు. దొందూ దొందే. విభిన్నమైన జాతులు, భాషలు, ఆచారాలు ఉండటమనేది సమస్య కాదు. ప్రజలందరూ కలిసి మెలిసి ఉండాలనే కోరుకుంటారు. కానీ, ఒక్కో ప్రాంతం ప్రజల ఆశలు, ఆకాంక్షలు భిన్నంగా ఉంటాయి. అందులో నుంచే ప్రాంతీయ వాదం, దానికి కొనసాగింపుగా పార్టీలు ఆవిర్భవిస్తాయి. అధికారం కోసం జరిగే పోరులో ఓట్ల రూపంలో, సీట్ల రూపంలో ఆ ఆకాంక్షలే వ్యక్తమవుతాయి. తాజాగా వెలువడిన మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ప్రాంతీయ శక్తుల ప్రాముఖ్యాన్ని, అనివార్యతను చాటిచెప్పాయి. మహారాష్ట్రలో శివసేన షిండే వర్గం, ఎన్సీపీ అజిత్ పవార్ వర్గంతో పొత్తు పెట్టుకొని బీజేపీ తన ఉనికిని నిలబెట్టుకున్నది. రెండు ప్రాంతీయ పార్టీలను చీల్చి, ఆ చీలిక వర్గాలతో కలిసి పోటీచేసింది. అత్యధికంగా 149 స్థానాల్లో పోటీ చేసినప్పటికీ సొంతంగా మెజారిటీకి కొద్దిదూరంలో ఆగిపోయింది. అంటే మిత్రపక్షాలైన ప్రాంతీయ పార్టీల మీద ఆధారపడక తప్పని పరిస్థితి. 'ఏక్ హై తో సేఫ్ హై' వంటి హద్దు మీరిన ప్రచారం జరిపినప్పటికీ వేర్వేరు ప్రాంతాల్లో మిత్రపక్షాలైన ప్రాంతీయ పార్టీల ఓటు బదిలీ నుంచి లాభపడింది. కాంగ్రెస్ సీట్లు భారీగా నష్టపోతే బీజేపీ అతిపెద్ద పార్టీగా ముందుకువచ్చి పట్టు బిగించింది. ఇటు కాంగ్రెస్ చీలిక పార్టీల అవశేష వర్గాలతో కలిసి పోటీచేసినా కనీసం ప్రధాన ప్రతిపక్ష హోదాకు అవసరమైనన్ని సీట్లు కూడా దక్కించుకోలేకపోయింది. జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు గెలిచిన సీట్ల సంఖ్యను పోల్చి చూసుకుంటే అంతరం అంతంత మాత్రమేనని తెలిసిపోతుంది. జార?ండ్ ఫలితాలు ప్రాంతీయ పార్టీల ఉనికిని బలంగా చాటాయనే చెప్పాలి. రాష్ట్ర సాధనకు ఉద్యమించిన జేఎంఎం కేంద్రం వేధింపులను, బీజేపీ విష ప్రచారాన్ని తట్టుకొని నిలిచి ప్రజాక్షేత్రంలో జెండా ఎగురవేసింది. కాంగ్రెస్ అంటకాగే పార్టీ స్థాయికి దిగజారిపోయింది. కేంద్ర, రాష్ట్ర అధికార పీఠాలను జాతీయ పార్టీలు అధిరోహించాలంటే ప్రాంతీయ పార్టీల మద్దతు, అండదండలు లేకుండా సాధ్యమయ్యే రోజులు ఎప్పుడో పోయాయని ఈ ధోరణి సూచిస్తున్నది. రెండు పెద్ద పార్టీలు ఎంతగా వద్దనుకుంటున్నా ప్రాంతీయపార్టీలు మళ్లీ మళ్లీ తలెత్తుకుంటూనే ఉన్నాయి. తమ సత్తాను, అనివార్యతను చాటుకుంటున్నాయి. సమాఖ్యవాదం ప్రాముఖ్యాన్ని పదే పదే గుర్తుచేస్తూనే ఉన్నాయి. జాతీయ పార్టీలు ప్రాంతీయ ఆకాంక్షల పరిపూర్తిలో ఘోరంగా విఫలం కావడమే అందుకు ప్రధాన కారణం. ఎప్పటికైనా ప్రాంతీయ పార్టీలే దేశానికి శ్రీరామరక్ష అని చెప్పకతప్పదు.

# ప్రాంతీయ పార్టీలు చిరంజీవులు




దేశంలో ప్రాంతీయ పార్టీలు లేకుండా చేయాలని, జాతీయ పార్టీలైన తమది మాత్రమే ఎదురులేని ఆధిపత్యం కావాలని కాంగ్రెస్, బీజేపీ కొన్ని దశాబ్దాలుగా ప్రయత్నిస్తున్నాయి. అది నెరవేరేది కాదని ఇప్పటికే అనేకసార్లు రుజువైంది. ఈ రెండు జాతీయ పార్టీలు తమ సొంత బలంతో అధికారానికి రాలేక ప్రాంతీయ పార్టీలతో పొత్తు పెట్టుకోక తప్పని దశ వచ్చిన తర్వాత సైతం, ఒకవైపు వాటిపై ఆధారపడుతూనే మరొకవైపు వాటిని బలహీనపరిచి, చీల్చి, కబళించే వ్యూహాలను సాగిస్తూ వస్తున్నారు. ఆయా పరిస్థితుల్లో ఈ వ్యూహాలు అప్పుడప్పుడు పనిచేసి ప్రాంతీయ పార్టీలు బలహీనపడిన సందర్భాలు లేకపోలేదు. కానీ, అవి చిరంజీవుల వలె తిరిగి అంతలోనే పైకి లేస్తూ జాతీయ పార్టీలకు తమతో కలిసి నడవక తప్పని విధిలేని స్థితిని సృష్టిస్తున్నాయి. కొద్దిరోజుల కిందటి మహారాష్ట్ర, ఝార?ండ్ అసెంబ్లీ ఫలితాలు అందుకు తాజా ఉదాహరణ. ఎదురుగా ఉన్న సీట్ల లెక్కలే ఆ మాట చెప్తున్నాయి. మహారాష్ట్రలో బీజేపీ రెండు ప్రాంతీయ పార్టీలతో, కాంగ్రెస్ మూడు పార్టీలతో పొత్తులు కలిసాయి. ఝార?ండ్‌లోనూ ఇరువురూ అదే పనిచేశారు. ఆ రెండింటిలో గెలిచిందెవరు ఓడిందెవరు, ఎవరికెన్ని సీట్లు వచ్చాయి అన్నవి కాదు ప్రశ్నలు. ఇరువురు కూడా ఒంటరిగా పోటీ చేయలేకపోయారు, ప్రాంతీయ పార్టీలతో పొత్తు తప్పదనుకున్నారనేది విషయం. అట్లా భావించి బీజేపీ ఎన్డీయేని, కాంగ్రెస్ పార్టీ యూపీఏని ఏర్పాటుచేసుకోవటం మొదలై రెండు నుంచి మూడు దశాబ్దాలు గడిచాయి. వాటి బలహీనతలు అం తకు మరో దశాబ్దం ముందు నుంచి ఆరంభమయ్యాయి. ఆ బలహీనతలకు మూలాలను వెతకాలంటే ఇంకొక రెండు దశాబ్దాలు వెనుకకు వెళ్లాలి. ముఖ్యంగా కాంగ్రెస్‌కు సంబంధించి. స్వాతం త్ర్యం వచ్చినప్పటి నుంచి అది మన దేశాన్ని పాలిస్తున్న పార్టీ గనుక. ఆ విధంగా ఇది కనీసం అరవై ఏండ్ల చరిత్ర. బలహీనతల మూలాలు అప్పటివి కాగా, ప్రాంతీయ పార్టీలతో పొత్తులు తప్పవనుకునే విధిలేని స్థితి బీజేపీకి పూర్వరూపమైన జనసంఘ్‌కు నేషనల్ ఫ్రంట్ వేదికగా 1989లో ఏర్పడగా, కాంగ్రెస్‌కు యూపీఏ వేదికగా 2004లో ఎదురైంది. ఈ విధిలేని స్థితి ఉభయులకు కూడా ఈ 2024లోనూ కొనసాగుతున్నదనేది గుర్తించవలసిన విషయం. అంతే ముఖ్యమైన మరొక విషయం ఏమంటే, ఈ స్థితి నుంచి బీజేపీ, కాంగ్రెస్‌లలో ఏదీ కూడా కనుచూపు మేరలో బయటపడే అవకాశాలు లేవు. ఇది ఏదో జోస్యం వంటిదో లేక ఆశాభావం లాం టి మాటో కాదు. జాతీయస్థాయి పరిస్థితులను, వివిధ రాష్ట్రాల పరిస్థితులను గమనించినప్పుడు తోచేది ఇదే. పరిస్థితులు అంటే ఏమిటి? ఇందు లో ప్రధానంగా గమనించవలసినవి రెండున్నా యి. మొదటిది కాంగ్రెస్, బీజేపీ రెండూ కూడా తమ అస్తవ్యస్త విధానాలు, అసమర్థ పాలనలు, అవినీతి కారణంగా, తాము అధికారంలో ఉండిన సమయాలలో ప్రజల విశ్వాసాన్ని పొందలేకపోవటం. అదే స్థితి ఇప్పటికీ ఉండటం. వైఫల్యాల నుంచి, గత పరాజయాల నుంచి పాఠాలు నేర్వకపోవటం. ఇది మొదటిది కాగా, ప్రజలలో పలురకాల చైతన్యాలు, వాటితో పాటు ఆకాంక్షలు పెరుగుతుండటం. ఏ పార్టీ పట్ల, నాయకుని పట్ల కూడా ఒకప్పటి వలె గుడ్డిగా అనుసరించే విధేయతలు లేకుండా పోతుండటం. ఈ పరిణామాల ఫలితంగా వ్యక్తిగత ప్రయోజనాల నుంచి తమ ప్రాంతీయ ప్రయోజనాల వరకు ప్రధానం అవుతుండటం. ఇది రెండవది. ఇవి రెండూ మౌలికమైన స్థితులు. తక్కినవ న్నీ వీటికి లోబడి వీటి చుట్టూ తిరిగేవే. కాంగ్రె స్, బీజేపీలలో ఎవరు ఏ నినాదాలు ఇచ్చినా, ఏ మ్యానిఫెస్టోలు ప్రకటించినా, ఎవరితో పొత్తులు పెట్టుకున్నా, మరేమి ఎత్తుగడలు వేసి నా, ఏ సిద్ధాంతాలు మాట్లాడినా, ఎటువంటి అజెండాలు తెరపైకి తెచ్చినా, అన్నీ కూడా ఈ రెండు వైఫల్యాలను, బలహీనతలను అధిగమించి, ప్రజలను నమ్మించి, అంతిమంగా అధికారం సంపాదించటానికి మాత్రమే. తిరిగి గుర్తుచేసుకోవాలంటే, తమ అస్తవ్యస్త విధానా లు, అసమర్థ పాలనలు, అవినీతి కారణంగా కోల్పోయిన ప్రజల విశ్వాసాన్ని పలు విధాలుగా వారిని మరొకమారు వంచించటం ద్వారా సంపాదించి, అధికారం చేజిక్కించుకోవటం కోసమే. అదేవిధంగా, ప్రజలలో పెరుగుతున్న చైతన్యాలను, వారి సరికొత్త ఆకాంక్షలను మభ్యపెట్టి, ఏ పార్టీ పట్ల కూడా స్థిరంగా లేకుండాపోయిన విధేయతలను అధిగమించి ఎన్నికలు గెలవటం కోసమే. అందులో సఫలమవుతారా లేదా అన్నది వేరే ప్రశ్న. ఒకసారి కావచ్చు, మరోసారి కాకపోవ చ్చు. వారు ఆ వలయంలోంచి బయటపడలేరన్నది మాత్రం గుర్తించవలసిన ప్రధాన విష యం. బయట పడాలంటే పైన పేర్కొన్న రెండు పరిస్థితులను అధిగమించాలి. ఆ పనిచేయటం వారికి సాధ్యమయ్యేది కాదు. తమ స్వార్థ ప్రయోజనాలు నెరవేరేందుకు అస్తవ్యస్త విధానాలు, అసమర్థ పాలన, అవినీతి, ప్రజల మేలు కోసం చిత్తశుద్ధితో పనిచేయకపోవటం, వారి చైతన్యాలను, ఆకాంక్షలను పట్టించుకోకపోటం, పక్కదారి పట్టించటం, ప్రాంతాల ఫెడరల్ అవసరాలను, హక్కులను హరించి అధికార కేంద్రీకరణలు చేయటం వంటివన్నీ వారికి ఒక తప్పనిసరి అవసరం. తమ స్వార్థ ప్రయోజనాల ప్రాతిపదికగా వారికి ఏర్పడిన స్వభావమది. ఒకవైపు ఇది ఆ రెండు పార్టీల స్వభావం ఎట్లా అయిందో, మరొకవైపు దేశంలోని ప్రాంతాలకు, అక్కడి ప్రజలకు ఫెడరలిజం తమ స్వభావంగా మారింది. ఈ స్వభావం అనే దానిలోకి అనేకం వస్తాయి. తమ ఆర్థిక, రాజకీయ, సామాజిక ప్రయోజనాలు, చరిత్ర, సంస్కృతి, ఆకాంక్షలు, ప్రత్యేక గుర్తింపులు మొదలైనవన్నీ. ఒకవైపు ఇది ఆ రెండు పార్టీల స్వభావం ఎట్లా అయిందో, మరొకవైపు దేశంలోని ప్రాంతాలకు, అక్కడి ప్రజలకు ఫెడరలిజం తమ స్వభావంగా మారింది. ఈ స్వభావం అనే దానిలోకి అనేకం వస్తాయి. తమ ఆర్థిక, రాజకీయ, సామాజిక ప్రయోజనాలు, చరిత్ర, సంస్కృతి, ఆకాంక్షలు, ప్రత్యేక గుర్తింపులు మొదలైనవన్నీ. మరొకవైపు జాతీయపార్టీలకు జాతీయ ప్రయోజనాల పేరిట జాతీయస్థాయి ఆర్థికశక్తుల ప్రయోజనాలు, అనగా పెద్ద ధనవంతులు వ్యాపారాల వారు, వారితో సంబంధాలుండే విదేశీ ఆర్థికశక్తులు ప్రధానమవుతాయి. తమ యూనిటరిస్టు పెత్తందారీతనం ప్రధానమవుతుంది. అందుకు తగిన విధానాలతో పరిపాలిస్తూ అందుకోసం ప్రాంతాల ప్రయోజనాలను, ఆకాంక్షలను బలిపెట్టజూస్తారు. రెండింటి మధ్య వ్యతిరేకతలన్న వి, లేదా వైరుధ్యాలన్నవి అక్కడ మొదలవుతాయి. జాతీయ పార్టీలు, నాయకత్వాలన్నవి నిజం. జాతీయ దృష్టితో మొత్తం అన్ని ప్రాంతా ల ప్రయోజనాలను, వైవిధ్యతలను దృష్టిలో ఉంచుకొని ప్రజాస్వామికంగా పాలించినట్టయి తే, అది మన రాజ్యాంగం చెప్పిన సహకార ఫెడరలిజం అవుతుంది. ఇండియా వంటి వైవిధ్య దేశంలో ప్రాంతాలు, వాటి ప్రయోజనాలు, దేశ ప్రయోజనాలకు మధ్య సహకార సమన్వయాలు ఎంత అవసరమో స్పష్టంగా గుర్తించినందువల్లనే రాజ్యాంగ రచయితలు బలమైన కేంద్రం, బలమైన రాష్ట్రాలు, సహకార ఫెడరలిజం అనే సూత్రీకరణలను ఎంతో ముందుచూపుతో రాజ్యాంగంలో చేర్చారు. కానీ, పైన చెప్పుకున్నట్టు కాంగ్రెస్, బీజేపీలు రెండూ ఈ సూత్రీకరణలను తమ ప్రయోజనాల కోసం ఉల్లంఘిస్తూ రావటం వల్లనే తడబడుతున్నాయి. తరచూ ఓడుతున్నాయి. అధికారాన్ని సంపాదించేందుకు ప్రాంతీయ పార్టీలపై ఆధారపడక తప్పని పరిస్థితులను తమకు తామే సృష్టించుకున్నాయి. కొన్ని దశాబ్దాల కిందటే మొదలైన ఈ స్థితి నుంచి నేటికీ పాఠాలు నేర్చుకోవటం లేదు. అందుకే, ప్రాంతీయ శక్తులు, పార్టీలు ఫెడరలిజం సూత్రాల ప్రాతిపదికగా ఈ సువిశాల వైవిధ్య దేశంలో చిరంజీవులవుతున్నాయి. వాటిని తుద ముట్టించేందుకు కాంగ్రెస్, బీజేపీలలో ఏది ఎన్ని ఎత్తుగడలు వేసినా అది ఎంతమాత్రం సాధ్యం కావటం లేదు. సంఘపరివార్, బీజేపీ నాయకత్వాలు హిందూత్వ పేరిట ఆ పనిచేయవచ్చునని సాగించిన ఆలోచన సైతం పెండ్యులం కదలికల వలె మిగిలిపోవటం తప్ప, దశాబ్దాలు గడిచినా ప్రాంతీయతలను, ఫెడరలిజాన్ని గోవాల్కర్ తన 'బంచ్ ఆఫ్ థాట్స్'లో రాసినట్టు అంతం చేయలేకపోయాయి. ఆ విషయంలో కాంగ్రెస్ వలెనే ఈ శక్తులు కూడా పైన పేర్కొన్న తమ స్వార్థాలు, బలహీనతల వల్ల విఫలమవుతూ వస్తున్నాయి. ముున్ముందు సఫలం కాగల సూచనలూ లేవు. వాటి స్వభావంలోనే అది ఉన్నది. కనుక ప్రాంతీయతలు, ప్రాంతీయశక్తులు, పార్టీలు చిరంజీవులు.

## ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా అయితే అది ఫ్యాటీ లివర్ సమస్య కావచ్చు



మన శరీరంలో లివర్ అనేక ముఖ్య విధులను నిర్వహిస్తుంది. సుమారుగా 800 జీవక్రియలు సక్రమంగా నిర్వర్తించేందుకు లివర్ అవసరం అవుతుంది. అయితే లివర్ చేసే పనుల వల్ల అందులో కొవ్వు పేరుకుపోతుంది. దీంతో ఫ్యాటీ లివర్ సమస్య వస్తుంది. దీన్ని రెండు రకాలుగా చెబుతారు. నాన్ ఆల్కహాలిక్, ఆల్కహాలిక్ అని ఫ్యాటీ లివర్ రెండు రకాలుగా ఉంటుంది. మద్యం ఎక్కువగా సేవించడం వల్ల ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ వ్యాధి వస్తుంది. మద్యం సేవించకపోయినా తీసుకునే ఆహారాల వల్ల శరీరంలో కొవ్వు పేరుకుపోయి నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ వ్యాధి వస్తుంది. అయితే రెండింటిలోనూ లక్షణాలు సమానంగా కనిపిస్తాయి. వాటిని గుర్తించడం ద్వారా ఫ్యాటీ లివర్ సమస్య వచ్చిందని అర్థం చేసుకోవచ్చు.

**సైజ్ పెరుగుతుంది..**

ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారిలో లివర్ వాపులకు గురవుతుంది. దీంతో లివర్ సైజు పెరుగుతుంది. లివర్ ఉన్న చోట చర్మం ఉబ్బెత్తుగా మారుతుంది. దీన్ని అందరూ గుర్తించలేకపోవచ్చు. కానీ లివర్ ఉన్న భాగంలో మాత్రం కాస్త నొప్పిగా అనిపిస్తుంది. ఇక లివర్ పెరిగిపోవడాన్ని హెపాటోమెగాలి అంటారు. ఫ్యాటీ లివర్ వచ్చిన వారిలో ఇలా జరుగుతుంది. కనుక మీకు ఈ లక్షణం కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలవండి. అలాగే ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారిలో పాదాలు వాపులకు గురై కనిపిస్తుంటాయి.

**జీర్ణవ్యవస్థపై..**

ఫ్యాటీ లివర్ సమస్య ఉంటే జీర్ణవ్యవస్థ పనితీరుపై ప్రభావం పడుతుంది. దీంతో తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాక అజీర్తి ఏర్పడుతుంది. అలాగే ఆకలిగా కూడా ఉండదు. మెటబాలిజం సరిగ్గా ఉండదు. కొందరికి కడుపులో నొప్పి కూడా ఉంటుంది. ఏ ఆహారాన్ని చూసినా వాంతికి వచ్చినట్లు అనిపిస్తుంది. ఈ లక్షణాలు ఉంటే ఫ్యాటీ లివర్ సమస్యగా అనుమానించాల్సిందే. మీరు నిద్ర నుంచి అప్పుడే లేచినప్పటికీ తీవ్రమైన అలసట ఉందంటే దాన్ని కూడా ఫ్యాటీ లివర్ సమస్యగా అనుమానించాలి. ఈ దశలో చిన్న పని చేసినా తీవ్రంగా అలసిపోయినట్లు అనిపిస్తుంది. శరీరంలో శక్తి స్థాయిలు లేనట్లు అనిపిస్తుంది.

**పొట్ట ఉబ్బరం..**

లివర్ సమస్య ఉన్నవారిలో సహజంగానే పొట్ట ఉబ్బిపోయి కనిపిస్తుంది. ఉన్నట్లుండి అకస్మాత్తుగా ఈ సమస్య వచ్చినా కూడా దాన్ని ఫ్యాటీ లివర్ సమస్యగా అనుమానించాలి. లివర్ వ్యాధి ఉంటే శరీరంలోని వ్యర్థాలు సరిగ్గా బయటకు పోవు. దీంతో చర్మం దురదగా అనిపిస్తుంది. కొందరికి చర్మంపై దద్దుర్లు కూడా ఏర్పడుతుంటాయి. ఫ్యాటీ లివర్ వ్యాధి ఉన్నప్పుడు చికిత్స తీసుకోకపోతే అది లివర్ సిర్రోసిస్‌గా మారే ప్రమాదం ఉంటుంది. కొందరికి ఇది క్యాన్సర్‌గా కూడా మారవచ్చు. కనుక ఈ లక్షణాలు కనిపిస్తే ఎవరైనా సరే జాగ్రత్త పడాల్సిందే. వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుంది. ఫ్యాటీ లివర్ ఉన్నట్లు తేలితే డాక్టర్ సలహా మేరకు మందులను వాడాలి. అలాగే ఆరోగ్యవంతమైన ఆహారాలను తినాలి. దీంతో లివర్ పనితీరు మెరుగు పడుతుంది. లివర్ మళ్లీ ఎప్పటిలా పనిచేస్తుంది.

# మానుకోటలో కాళ్లగజ్జల హిమ్మతి




'మా భూములు మాగ్గావాలే' అంటూ లగచర్లలో లంబాడీ బిడ్డల లడాయి మట్టిబిడ్డల పంతానికి అద్దం పట్టింది. భూమి కోసం జరిగిన అన్ని పోరాటాల్లో భూమిపుత్రులే గెలిచారు తప్ప, రాజ్యం ఎన్నడూ పైచేయి సాధించలేదు. ఉన్న ఊరు కన్న తల్లితో సమానమని అంటారు. ఏ కన్నతల్లి తన సొంత బిడ్డకు శాపనార్థాలు పెట్టదు. కానీ, తన సొంత నియోజకవర్గ ప్రజలే 'నీ అధికారం కాలిపోను' అని శపించే దారుణ పరిస్థితికి దిగజారిన తర్వాత ముఖ్యమంత్రిగా ఉండి ఏం లాభమో ఆలోచించుకోవాలి. రాజకీయ వ్యవస్థలో ఏ నాయకుడికై నా తన సొంత నియోజకవర్గమే మొదటి ప్రాధాన్యంగా ఉంటుంది. అందుకే అంటారు వడ్డించేవాడు మనవాడైతే ఏ మూల న కూర్చున్నా డోకా ఉండదని. కానీ, ఆ వడ్డిం చే వాడే నడ్డి విరిచే వాడయ్యాడని కొడంగల్ ప్రజలు కన్నీళ్లు పెట్టే దుస్థితి నెలకొన్నది. ఫార్మా కంపెనీలకు తమ భూములను ధారాదత్తం చెయ్యబోమని, 'మా భూములు మాకే'నని మర్లబడ్డ లగచర్ల రైతుల లడాయిని బెదిరింపులతో, అక్రమ కేసులతో, తన రాజ్యహింసతో, పోలీసుల అణచివేతతో కప్పిపుచ్చాలని రేవంత్‌రెడ్డి చూస్తున్నారు. కానీ, మండే సూర్యుడిని గొంగడిలో దాచడం, నిప్పు రవ్వలను బట్టలో మూలకట్టడం, పారే ఏరును వలలో బంధించడం సాధ్యం కాదని తెలియ దు పాపం. పోరాటాల పురిటిగడ్డలో ప్రశ్నించడానికి అనుమతి తీసుకోవాల్నా? తల్లిపాలు తాగడానికి బిడ్డకు అనుమతి కావాల్నా? గిరిజనులకు, రైతు బిడ్డలకు భూమితో విడదీయరాని అనుబంధం ఉంటుంది. అది తల్లిపాలలాంటి పేగు బంధం. తల్లి నవమాసాలు మోసి అన్నం మెతుకులు అలవాటు అయ్యేదాకా పాలిచ్చి సాకితే, నేల తల్లి, వ్యవసాయ భూమి మాత్రం కట్టె కాలే దాకా అన్నం పెడుతూ తల్లిలా సాకుతుంది. ఆ తల్లిలాంటి భూమిని లాక్కుంటామంటే లడాయి చెయ్యక లొంగిపోతారా? పాలకులకు సైతం పరిమితులుంటాయని మర్చిపోవద్దు. లగచర్ల లడాయికి సంఘీభావంగా మానుకోటలో ధర్నా పెడితే అనుమ తి లేదన్న కాంగ్రెస్ ప్రభుత్వం.. గిరిజనుల భూములు లాక్కోవడానికి ఎవరి అనుమతి తీసుకున్నది? భూమి అంటే కేవలం రియల్ ఎస్టేట్ సరిహద్దులుగానే కనిపించే రేవంత్‌కు భూమి బంధం విలువ తెలుసా? ఈ నేలపై జరిగిన అనేక తిరుగుబాటులు భూమి కోసం, భుక్తి కోసం, తాడిత, పీడిత ప్రజల విముక్తి కోసం జరిగినవే. నాడు భారత స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్‌వారితో జరిగిన పోరు, నిజాం నవాబు రజాకార్లకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం%ౌ% ఏవైనా భూమి కోసం జరిగినవే. నాడు జల్, జంగల్, జమీన్ నినాదంతో కొమురం భీం పోరుసల్పిన నేల ఇది. దేశ్‌ముఖ్ దొరలను ఉరికిచ్చిన చాకలి ఐలమ్మ నడయాడిన నేల ఇది. జైలు గోడల మధ్య మగ్గుతూ ఆ గోడలపైనే బొగ్గుతో 'నా నిజాము తరతరాల బూజు' అని రాసి సంకెళ్ల మధ్య సైతం సమరం సాగించిన ధీశాలి దాశరథి పుట్టిన గడ్డ ఇది. 'అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి. అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి. అన్యాయాన్నెదిరించినోడు నాకు ఆరాధ్యుడు' అన్న ధిక్కార స్వరం కాళోజీని కన్న నేల ఇది. పోరాటాలకు పుట్టినిల్లు అయిన ఓరుగల్లు నుంచే కాంగ్రెస్ ప్రభుత్వంపై భారత రాష్ట్ర సమితి పోరుకు సిద్ధమైంది. మా జాతి బిడ్డలకు జరిగిన అన్యాయంపై గర్జించడానికి మానుకోట గడ్డకు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన బలగంతో వస్తున్నారన్న మతలబును అందుకొని నలుమూలల నుంచి వేలాదిమంది ప్రజలు మానుకోట నడిబొడ్డుకు చేరుకున్నారు. అడుగడుగునా సర్కారు పెట్టిన నిర్బంధం, కోర్టు విధించిన పరిమితికి మించి గిరిజన బిడ్డలు మానుకోట గడ్డకు తరలిరావడం విశేషం. లగచర్లలో లడాయి జరిగితే మానుకోటకు ఏం సంబంధం? అన్న ప్రభుత్వ ప్రశ్నకు ప్రజా స్పందనే సమాధానమైంది. మానుకోట రాళ్లు నాడు తెలంగాణ ఉద్యమ సత్తా ప్రపంచానికి చాటాయి. నేడు అదే మానుకోట రాళ్లను ముద్దాడి ఆ స్ఫూర్తిని నరనరాన నింపుకొని కాంగ్రెస్ కోటను బద్దలు కొట్టడానికి ప్రతీ తెలంగాణ బిడ్డ కంకణబద్ధులు కావడం శుభపరిణామం.

## గజగజ వణికిస్తున్న చలి పులి అన్ని జిల్లాల్లో 15 డిగ్రీలలోపు రాత్రి ఉష్ణోగ్రతలు

తెలంగాణలో చలి పంజా విసురుతోంది. తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 15 డిగ్రీలలోపు కనిష్ఠ



రాత్రి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్టు వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రత ఎకువగా ఉన్నదని చెబుతున్నారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో రాష్ట్రంలోనే అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. సిర్పూర్(యూ)లో రికార్డు స్థాయిలో 8.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో అత్యల్పంగా 8.8, ఆదిలాబాద్ జిల్లా బేలలో 9.9 డిగ్రీలు నమోదైంది. జోగులాంబ గద్వాలలో 15.1, సూర్యాపేటలో 15.6, వనపర్తిలో 15.9 డిగ్రీలుగా నమోదైంది. తూర్పు, ఈశాన్య ప్రాంతాల నుంచి రాష్ట్రం వైపు గాలులు వీస్తుండటమే చలి తీవ్రత పెరగటానికి కారణమని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా రానున్న మూడ్రోజులు చలి తీవ్రత మరింత అధికంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఆసిఫాబాద్, సంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో 10 డిగ్రీలలోపు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మిగిలిన 27 జిల్లాల్లో 15 డిగ్రీల లోపు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. ప్రతి ఏడాది డిసెంబర్‌లో ఉష్ణోగ్రతలు తకువ స్థాయికి పడిపోతుంటాయి. ఈ ఏడాది కొన్ని జిల్లాల్లో నవంబర్‌లోనే చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. పదేళ్లతో పోల్చితే ఈ నెల 23న రాత్రి నాలుగు జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు.

# వెర్రితలలు వేస్తున్న స్వేచ్ఛ

ఒక దినపత్రికలో ఇటీవల కేసీఆర్ గురించి ప్రచురితమైన తాటికాయంత శీర్షిక ఆయనపై దుష్ప్రచారానికి పరాకాష్ఠ. తెలంగాణ సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ప్రజల ఆరాధ్య నాయకుడిపై ఆ వార్తా పత్రిక విషం కక్కిందనడానికి ఆ శీర్షికే నిదర్శనం. ప్రజాస్వామ్యంలో మీడియాను ఫోర్త్ ఎస్టేట్‌గా పరిగణిస్తుంటాం. అలాంటిది ఒక పత్రికకు ప్రజా జీవితంలో ఏ వార్త ప్రధానమో, ఏది కాదో అర్థం కాని పరిస్థితి నెలకొనడం శోచనీయం. ఆ పత్రికకు ఎంత కసి, కక్ష ఉంటే తప్ప ఇంతటి దుస్సాహస శీర్షికతో కూడిన ఒక వార్త ప్రచురిస్తుంది? ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ, విలువలు పాటించవలసిన జర్నలిజం.. నిజనిర్ధారణ సిద్ధాంతాన్ని గాలికి వదిలేసి, విద్వేషపూరిత విష ప్రయోగం మనుషుల మస్తిష్కాల్లోకి జొప్పించజూడటం హేయనీయం. కేసీఆర్ వ్యక్తిత్వ హననానికి నిర్లజ్జగా, నిర్హేతుకంగా సదరు పత్రిక పూనుకోవడం అత్యంత దారుణం. మానసిక హీన దుర్బల ఉద్వేగంలో ఉచ్ఛరించిన పదజాలాన్ని సార్వజనీన ఆమోదమైందని, సత్యదూర భావనలను ప్రచురించడం ఏ పాటి జర్నలిజం నైతిక వర్తనమో అర్థం కావడం లేదు. దేశ కాలమాన పరిస్థితులను, సమస్యల విషవలయంలో చిక్కుకున్న ప్రజలను కాపాడుకోవడానికి సువిశాల మానవీయ దృక్పథంతో విలువలకు కట్టుబడి భావనలను వ్యక్తపరచవలసిన పత్రిక చేయవలసిన పని ఇదేనా? పొద్దస్తమానం మానవ ఉద్వేగాలతో ఆటలాడుతూ జర్నలిజాన్ని పచ్చి వ్యాపారాత్మకంగా, స్వార్థపూరిత ప్రయోజనాల కోసం బలి చేస్తూ సంయమనం, సుహృద్భావం, ప్రజా సంక్షేమం.. ప్రమాణాలుగా విరజిల్లవలసిన మాధ్యమం పచ్చి ప్రకోపాల వ్యక్తీకరణకు వాహకమై ప్రజలను రెచ్చగొట్టి సమాజ కల్లోలానికి ప్రేరేపించడం విచారించదగిన దుష్పరిణామం. ఉద్రేకాలను పురిగొల్పుతూ తాము సంధించే విషపూరిత, విద్వేషపూరిత శీర్షికల వల్ల సాధించేదేముంది? ఏ రాజకీయ పక్షాన్నో, ఏ పార్టీ నాయకుడినో సమర్థించి తను పబ్బం గడుపుకోవడానికి జర్నలిజం వ్యవస్థనే సాధనంగా మలుచుకోవడం ఒక దుష్ట సాంప్రదాయం. భారత రాజ్యాంగం ప్రసాదించిన 'స్వేచ్ఛ' వెర్రితలలు వేస్తున్న జర్నలిజం నియంత్రణ కోల్పోయి ఇలాంటి శీర్షికలు పెడుతూ ప్రజలను మభ్యపెడుతున్నది. తమ స్వార్థపూరిత పరిధిలో సమాజాన్ని నియంత్రించాలనుకోవడం పరమ దుర్మార్గం. ఏది రాస్తే ప్రజలకు చేరుతుందనేది ప్రధానం కాదు. ఏది రాసినా చెల్లుబాటు అవుతుందని.. స్వేచ్ఛ పేరుతో ఇంతగా దిగజారిన పరిస్థితిని కల్పించే ఏ మాధ్యమమైనా ఖండనీయమే. రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా అహరహం తపించి, రాష్ట్రాన్ని సాధించి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మహోన్నత వ్యక్తి కేసీఆర్. దేశంలో ఎవరికీ




ఊహకందని నిర్మాణాత్మక ప్రగతి పథకాలను ప్రవేశపెట్టి, సర్వవిధాలుగా తెలంగాణను తీర్చిదిద్దిన మహా మనీషి కేసీఆర్. అలాంటి వ్యక్తిని కించపరుస్తూ అదే సెన్సేషనల్ వార్తగా ప్రచురిస్తూ పైశాచికానందాన్ని పొందడం జర్నలిజానికి ఒక మాయని మచ్చ.

# ఓటమి నేర్పే పాఠం







జీవితంలో ఓడిపోతే.. ఎవరేంటో తెలుస్తుంది. నువ్వేంటో అర్థమవుతుంది. ప్రపంచం ఏమిటో తెలిసొస్తుంది. విజయం అనే పదార్థానికి ఓటమి కొత్త రుచిని అందిస్తుంది. ప్రతీ ఎదురుదెబ్బ.. మళ్లీ పుంజుకోవడానికి అవసరమైన అవకాశాన్ని ఇస్తుంది. అంతకుముందుతో పోలిస్తే గొప్పగా నిలవడానికి దోహదం చేస్తుంది. ఓటమి ఎరుగని వ్యక్తితో పోలిస్తే.. వైఫల్యాలతో పడిలేచిన మనిషే దృఢంగా ఉంటాడు. అందుకే ఓటములకు బెంబేలెత్తిపోకండి. పరాజయాలను గుండెకు హత్తుకోండి. ఫెయిల్యూర్ నేర్పిన పాఠం ఒంటబట్టించుకుంటే.. జీవన సమరంలో అంతిమ విజేత మీరే! 'విజయం వరించినప్పుడు సంబురాలు చేసుకోవడం మంచిదే! కానీ, ఓటమి పాఠాలు నేర్చుకోవడం అంతకంటే ముఖ్యం' అంటాడు మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు, వితరణశీలి బిల్ గేట్స్. విజయవంతమైన ఏ వ్యక్తి కథయినా సాదాసీదాగా సాగిపోదు. అందులో వాళ్లు ఎదుర్కొన్న అవమానాలు, గాయాలు, కష్టాలు, వేదన, మానసికంగా నలిగిపోవటాలు.. ఇలా ఎన్నెన్నో అనుభవాలు కనిపిస్తాయి. జీవితంలో ఎదురైన పరాజయాలే తమకు అద్భుతమైన తెలివితేటలు నేర్పాయనీ, తర్వాత ప్రయాణంలో తారసపడిన ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే శక్తియుక్తులు ఇచ్చాయనీ విజేతల మాట! ఉలి దెబ్బలు ఓర్చుకున్న శిల.. అందమైన శిల్పంగా మారినట్టు, ఓటమి నేర్పిన పాఠాలు.. మనిషిని ఉన్నతుడిగా, అజేయుడిగా నిలబెడతాయన్నమాట! ఏదో ఒక రూపంలో ప్రతిఘటన ఎదురుకాకపోతే.. జీవితంలో మజా రాదు. ఎన్నో కోతలకు గురైతే గానీ వజ్రం విలువ పెరగదు! తీవ్రమైన యాతనలు ఎదురైనా తట్టుకున్నప్పుడే మన విలువ అపరిమితంగా పెరుగుతున్నది సత్యం.

## ఏది విజయం? ఏది అపజయం?

పరీక్షల్లో తక్కువ గ్రేడ్ రావడం, పరీక్ష తప్పటం, ఇంటర్వ్యూకి పిలుపు రాకపోవడం, వచ్చినా ఉద్యోగం పొందలేకపోవడం, వృత్తివ్యాపారాల్లో ఎదురీతలు, కష్టానికి తగిన ప్రతిఫలం పొందకపోవడం, జీవితంలో అగచాట్లు.. ఇవన్నీ వైఫల్యాలు అనుకోవచ్చు. ప్రఖ్యాత విశ్వవిద్యాలయంలో సీటు రావడం, క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో భారీ వేతనంతో ఉద్యోగం పొందడం, కెరీర్‌లో ఊహించనంతగా ఎదగడం, సవాళ్లు ఎదురైనా మీ నిజాయతీని కాపాడుకోవడం, కీర్తి ప్రతిష్ఠలు పొందడం, అందరి ఆదరాభిమానాలు సంపాదించడం, మరిన్ని అవకాశాలను అందుకోవడం ఇవన్నీ గెలుపుబాటలో మైలురాళ్లుగా చెప్పుకోవచ్చు. వైఫల్యం వచ్చినంత మాత్రాన జీవితం ముగిసినట్టుకాదు. ఒక్క విజయంతో అన్నీ సాధించానని అనుకోవడం ఎలా తప్పో.. ఒక్క అపజయంతో అన్నీ కోల్పోయానని కుంగిపోవడమూ సమంజసం కాదు. అయితే ఓటమి మొదట నిరాశకు గురిచేస్తుంది. అయినవారు కూడా చులకనగా చూస్తారన్న భావన కలిగిస్తుంది. ఆ ఆవేదనలోనే కూరుకుపోతే బతుకు పరుగు అక్కడితో ఆగిపోతుంది. లోతుగా ఆలోచిస్తే.. ప్రతి ఓటమీ ఓ అద్భుతమైన పాఠం చెబుతుంది. మిమ్మల్ని ఆలోచింపజేస్తుంది. పరిస్థితులను అవలోకనం చేసుకోమని బోధ చేస్తుంది. అందుకు తగ్గట్టుగా మిమ్మల్ని మీరు తీర్చిదిద్దుకోవాలని హెచ్చరిస్తుంది. ఉదాహరణకు ఒకసారి బ్రేక్ దెబ్బతిని బైక్ పైనుంచి పడిపోయామని అనుకోండి. ఆ తర్వాత నుంచి బైక్ ఎక్కిన ప్రతిసారీ.. బ్రేకులు సరిగ్గా పడుతున్నాయో లేదో చెక్ చేసుకోవడం అలవాటుగా మారుతుంది. ఇంటి గుమ్మానికి తల కొట్టుకుంటే, ఇకపై జాగ్రత్తగా నడవాలని గ్రహిస్తాం. గుమ్మం దాటిన ప్రతిసారీ.. తెలియకుండానే తలొంచుకుంటాం. ఓటమి నేర్పిన పాఠమే కదా ఇది. అయితే వాటిని గుర్తించి, అందుకు తగ్గట్టుగా నడుచుకుంటేనే ఓటమి మనల్ని గెలుపు తీరాలకు చేరువ చేస్తుంది. లేకపోతే.. జీవితంలో ముందుకు వెళ్లడం అసాధ్యమవుతుంది. ఓ వ్యక్తి పిండి వ్యాపారం చేసేవాడు. అందులో రాణించలేకపోయాడు. పశ్చిమ గాలులు విపరీతంగా వీయడం వల్ల పిండి గాలికి ఎగిరిపోయేది. మరోవైపు ఉప్పు వ్యాపారం చేసే వ్యక్తి లాభాలు గడించాడు. ఈ విషయం తెలిసిన మొదటి వ్యక్తి మనసు మార్చుకుని తనూ ఉప్పు వ్యాపారం చేద్దామనుకున్నాడు. ఉత్సాహంగా రంగంలోకి దిగాడు. అప్పటికి వర్షకాలం రావటంతో వానకు మొత్తం ఉప్పు కరిగిపోయి వ్యాపారంలో నష్టం వచ్చింది. పనిని ఎంచుకోవటంలో లోపమే ఇక్కడ వైఫల్యానికి కారణం. ఆఫ్రికాలో తమకు మార్కెట్ ఉంటుందో, లేదో తెలుసుకోవాలని ఓ సంస్థ ఇద్దరు సేల్స్‌మెన్‌లను అక్కడికి పంపింది. ఒకరు తూర్పు తీరానికీ, మరొకరు పశ్చిమ తీరానికీ వెళ్లారు. ఇద్దరూ ప్రాథమికంగా సర్వే చేసి తమ నివేదికలను సంస్థ యజమానికి పంపారు. 'ఇక్కడ ఒక్కరు కూడా షూ ధరించటం లేదు. ఇక్కడ అసలు మార్కెట్టే లేదు' అని మొదటి వ్యక్తి తన సర్వే సారాంశాన్ని పేర్కొన్నాడు. రెండో వ్యక్తి అందుకు భిన్నంగా 'ఇక్కడ షూ ధరించే వ్యక్తులు ఎవరూ లేరు. మనకు మార్కెట్ బ్రహ్మాండంగా ఉంటుంది. వెంటనే ఇన్వెంటరీ పంపండి' అన్నాడు. మనం చూసే దృష్టి కోణాన్ని బట్టి పరిస్థితులు ఉంటాయి! ఇద్దరిలో ఒకరు ఇక్కడ పరిస్థితులు మార్చలేమని భావిస్తే, మరొకరు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని గుర్తించాడు. గెలుపు, ఓటమి సహజం అనే వైఖరి ఉన్నవాళ్లు మొదటి రకం సాధారణ మనుషులు. ప్రతికూల పరిస్థితుల్లోనూ అనుకూలతను దర్శించగలిగిన వాడు రెండో వ్యక్తి తరహా మనిషన్నమాట! 'వైఫల్యం అంటే నేర్చుకోవడంలో తొలి ప్రయత్నం' అంటారు ఏపీజే అబ్దుల్ కలాం. ఓడిపోతామన్న భయం మనిషిని గెలుపునకు దూరం చేస్తుంది. అదే ఓటమిని స్వీకరించగల నైతిక ట్కస్థైర్యం ఉంటే.. గెలుపు బావుటా ఎగురవేయడం పెద్ద కష్టమేం కాదనిపిస్తుంది.

## ఓటమి అంటే..

వైఫల్యం వచ్చిందంటే మీరు ఓడిపోయినట్టు కాదు. విజయం కోసం మీరు తాపత్రయపడుతున్నారని! విజయం వరించలేకపోవడానికి కారణాలు అనేకం ఉంటాయి. మీరు పనిచేసే విధానంలో ఏదో లోపం ఉండొచ్చు. విజయాన్ని అందుకునేంత శక్తిసామర్థ్యాలను, సమయాన్ని వెచ్చించి ఉండకపోవచ్చు. అంతమాత్రానికే.. 'మనతో కాదు' అని తోకముడిస్తే గెలుపు అందని ద్రాక్షగానే మిగిలిపోతుంది. మరో రకంగా ప్రయత్నించి చూడండి! మరింత సమయం వెచ్చించండి. మరింత లోతుగా అర్థం చేసుకుంటే.. ఓటమి ఎంత ఎరుకతో ఉండాలో చెబుతుంది. ఆ దిశగా ప్రయత్నిస్తే విజయపథం కనిపిస్తుంది. ఉదాహరణకు శాస్త్రవేత్తలు చేసే ప్రతి ప్రయోగం విజయవంతమైతే.. సైన్స్‌లో ఇన్ని ఆవిష్కరణలకు ఆస్కారం ఉండేది కాదేమో! ప్రయోగాల్లో వైఫల్యమైన ప్రతిసారీ వాళ్లు మరో కొత్త ఆవిష్కరణకు నాంది పలికారు. మీ ఆలోచనలను 'రీ డైరెక్ట్' చేసుకోవడం వల్ల.. మరిన్ని ఆప్షన్లు ఎదురవుతాయి. కొత్త మార్గంలో ప్రయాణించగలుగుతారు. ఓటమి పాలైనంత మాత్రాన మీరు ఆత్మగౌరవాన్ని కోల్పోయినట్టు కాదు. మళ్లీ కొత్తగా ప్రయత్నించటానికి ధైర్యాన్ని పోగు చేసుకున్నారన్నమాట!! ఒక ఇంటర్వ్యూలో ఎంపిక కానంత మాత్రాన మీరు పనికిమాలిన వాళ్లు కాదని గ్రహించాలి. ఆ అపజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని మీ నైపుణ్యాలను నిజాయతీగా విశ్లేషించుకోవాలి. అప్పుడు గతంలో కన్నా గొప్ప అవకాశం మీ తలుపు తడుతుంది. ఓడిపోవటం అంటే మీకేదీ మిగలలేదని కాదు. కొత్తదారులలోకి మీరు అడుగుపెట్టవలసిన సమయం వచ్చిందని తెలుసుకోండి. పట్టుదల, ఏకాగ్రతతో ముందుకు వెళ్లండి. ఓడిపోవటం అంటే ప్రయత్నాన్ని ఆపేయమని కాదు. మరింత శక్తిని వెచ్చించి కష్టపడవలసిన అవసరం ఉందన్న సూచన అది. కొన్ని సంవత్సరాల పాటు అహోరాత్రులు కష్టపడితే గానీ విజయం సాధ్యం కాని సివిల్ సర్వీసు పరీక్షల్లో నాలుగోసారి, ఐదోసారి విజయం సాధిస్తున్నవారు ఎంతమంది లేరు. వాళ్లంతా తొలి ప్రయత్నాల్లో విఫలమైన వారేగా! ఓడిపోయారంటే మీరు సాధించలేరని కాదు. ఓర్పు, పట్టుదలతో మరింత ప్రయత్నించాలని అర్థం. ఒక మార్గంలో ఎదురయ్యే అపజయం.. ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకునేందుకు సిద్ధంగా ఉండమని సూచన చేస్తుంది. ఓడిపోయారంటే మీరు బలహీనులని కాదు. మరింత బలం పుంజుకోవాలన్నమాట! వరుస ఓటములు ఎదురైతే.. మీ జీవితం వృథా అని భావించొద్దు. మళ్లీ కొత్తగా ప్రారంభించటానికి ఓ సాకు దొరికిందని సంతోషించాలి. ఓడిపోయారంటే మీకు అవకాశం తప్పిపోయినట్టు కాదు. మీకు రెక్కలు ఎగరటానికి సిద్ధమవుతున్నాయని భావించాలి. మొత్తంగా ఓటమి అంటే గెలుపు వాయిదా పడటం మాత్రమే! ఆ గెలుపు తీరం చేరే దాకా అలుపెరగని పోరాటం కొనసాగించాల్సిందే! ఓటమి నేర్పిన గుణపాఠం.. గెలుపు పాఠాన్ని చెబుతుంది. జీవితంలో గెలిచినప్పుడు మనమే కాదు.ఎవరైనా సంతోషంగానే ఉంటారు. ఓడిపోయినప్పుడు కూడా నిబ్బరంగా ఉండటం, ధైర్యంగా వ్యవహరించటం ఎలాగో తెలిసి ఉండాలి. వైఫల్యాన్ని హుందాగా స్వాగతించ గలిగితే.. గెలుపు వంగి వంగి సలాములు చేస్తుంది. అందుకే వైఫల్యం ఎదురైనప్పుడు లక్షసార్లు ధన్యవాదాలు చెప్పండి. ఇతరుల నుంచి మీ వృత్తికి సంబంధించిన విషయాలు నేర్చుకోండి. ఇతరుల వైఫల్యాల నుంచి మీరు పాఠాలు నేర్చుకోగలిగితే తెలివైన వారు అనిపించుకుంటారు. వైఫల్యాలు మీ తలుపు తడుతున్నాయంటే, మీరు కొత్త పాఠాలు నేర్చుకుంటున్నారని భావించండి. ఆ పాఠాల వల్ల అచిర కాలంలోనే మీరు అద్భుతమైన విజయాన్ని అందుకోగలుగుతారు.

## విజయం సాధించాలంటే..

ఓటమి పాలైనప్పుడు ఎవరిని వాళ్లు నిందించుకుంటారు. ఇంట్లోవాళ్లు సరేసరి. కానీ, మీ అంతర్గత శత్రువులను జయించండి. సంకోచం, అనుమానం, ఆత్మన్యూనతా భావం, సెల్ఫ్ పిటీ అనేవి నాలుగు అంతర్ శత్రువులు. అవి లోపల నుంచి దాడి చేసి మిమ్మల్ని ఎదగనివ్వవు. ఆత్మవిశ్వాసంతో సంకోచాన్ని జయించండి. పరిపూర్ణ విశ్వాసంతో అనుమానాన్ని అధిగమించండి. సమతౌల్యంతో ఆత్మన్యూనతను ఎదుర్కోండి. స్వీయ క్రమశిక్షణతో సెల్ఫ్ పిటీని తరిమికొట్టండి. అన్నిటినీ మించి గతంలో ఉండిపోవద్దు. భవిష్యత్తులో విహరించొద్దు. వర్తమానంలో జీవించాలి. గతంలో ఎదురైన చేదు అనుభవాలు మన ఉత్సాహాన్ని చంపేస్తాయి. అలాగే భవిష్యత్తు పట్ల భయం అవరోధాలను ఎదుర్కొనే అవకాశాన్ని




అడ్డుకుంటుంది. ఎవరు కాలాన్ని సద్వినియోగం చేసుకుంటారో వాళ్లు సత్ఫలితాలను సాధించగలుగుతారు. స్ఫూర్తినిచ్చే వ్యక్తుల కథలు చదవడం వల్ల ఉత్సాహం పొందొచ్చు. అలాగని విజయగాథలు చదువుతూ.. వాళ్లు సాధించిన దానికి మనం రొమ్ము విరుచుకోవాల్సిన పనిలేదు. ఓడిపోయిన వ్యక్తుల కథలు చదివితేనే.. ఓటమి తత్వం బోధపడుతుంది. విజేతల గాథలు సందేశాన్నిస్తాయి. ఓటమిపాలైన వ్యక్తుల కథలు గెలవడానికి కొత్త మార్గాలను నిర్దేశిస్తాయి. చివరిగా, పరాజయం అంటే ప్రయత్నించటంలో విఫలం కావటం. అంతే తప్ప అసలు ప్రయత్నించకపోవటం కాదు. ఈ సత్యాన్ని గ్రహించి మీ అదృష్టాన్ని మీరే పునర్ లిఖించుకోండి.

## చీమ చెప్పే సత్యం...

మీరెప్పుడైనా చీమల కదలికలను గమనించారా? వాటికి అంతరాయం కలిగించి చూడండి. అవి పక్కకు తొలిగి ముందుకు వెళ్లాటానికి ప్రయత్నిస్తాయే తప్ప ప్రయాణం ఆపవు. చీమలబారుకు అడ్డంగా ఓ చిన్నకర్రను అడ్డుపెడితే.. చీమలు తమ మార్గాన్ని మార్చుకొని కుడివైపు వెళ్తాయి. మరో కర్ర అడ్డం పెడితే.. అవి మళ్లీ కుడివైపు మళ్లుతాయి. ఇంకోసారి అడ్డుకోవటానికి ప్రయత్నించినప్పుడు వాటికి అర్థమైపోతుంది. ఈసారి అవి అద్భుతమైన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తాయి. అవి ఏ వైపూ తిరగకుండా.. కర్రపైకి ఎక్కి ప్రయాణించడం మొదలుపెడతాయి. వాన వచ్చినప్పుడు పక్షులు ఆశ్రయం కోసం చూస్తే, గద్దలు మేఘాలను దాటి పైకి ఎగురుతాయి. ఓటములు ఎదుర్కోవాలే కానీ, వాటి నుంచి పారిపోవద్దు. ఓటమిని ఢీ కొడితే.. విజయం తథ్యం.

## ఆర్థర్ ఆదర్శం...

ప్రసిద్ధ టెన్నిస్ ఆటగాడు ఆర్థర్ యాష్‌కు 1983లో గుండె సర్జరీ జరిగింది. ఆ సందర్భంగా అతనికి అందించిన రక్తం ఇన్‌ఫెక్షన్ కావడంతో ప్రాణాంతకమైన ఎయిడ్స్ వ్యాధి సోకింది. అతను మరణానికి చేరువయ్యాడు. అభిమానులకు గుండె పగిలినంత పనైంది. 'ఇంత దరిద్రమైన వ్యాధి మీకే రావాలా? భగవంతుడు మిమ్మల్నే ఎందుకు ఎంచుకున్నాడు?' అని కన్నీళ్లు పెట్టుకున్నారు. 'ఎందుకు ఎంచుకోకూడదు?' అని వాళ్లను తిరిగి ప్రశ్నించాడు ఆర్థర్. 'ప్రపంచ వ్యాప్తంగా 5,00,00,000 చిన్నారులు టెన్నిస్ ఆడాలని కోరుకుంటున్నారు. 50,00,000 మంది టెన్నిస్ నేర్చుకుంటున్నారు. 5,00,000 వృత్తిపరమైన శిక్షణ పొందుతున్నారు. 50,000 మంది సర్క్యూట్‌కి వస్తారు. 5,000 మంది తర్వాతి దశకు చేరుకుంటారు. అందులో వడపోత తర్వాత 500 మంది మిగులుతారు. 50 మంది గ్రాండ్‌శ్లామ్‌కి చేరతారు. నలుగురు సెమీఫైనల్ దాకా వెళతారు. ఫైనల్‌కి ఇద్దరు చేరతారు. ఒకే ఒక్కరు గెలుస్తారు. నేను విజేతగా కప్పు అందుకున్నప్పుడు%ా% 'నేనే ఎందుకు?' అని దేవుణ్ని ప్రశ్నించలేదు. అప్పుడు 'నేనే ఎందుకు?' అని అడగనప్పుడు.. ఇప్పుడు 'నాకే ఎందుకు ?' అని అడగటం న్యాయమా? అన్నాడు ఆర్థర్. ఇది నిజంగా ఆలోచించవలసిన అంశం. చిన్న చిన్న ఓటములకే కుంగిపోయి ఆత్మహత్యలకు సిద్ధపడుతున్న వారు ఈ టెన్నిస్ స్టార్ నుంచి ఎంతో నేర్చుకోవాలి. జీవితంలో పరిస్థితులు సానుకూలంగా లేవని ఆవేదనకు గురయ్యే ప్రతి ఒక్కరికీ ఆర్థర్ ఆదర్శం.



## ఓడి గెలిచిన వాళ్లెందరో..

నేడు మనం విజేతలని ఆరాధిస్తున్న ఎందరో తొలిరోజుల్లో పరాజయం చవిచూసిన వాళ్లే. వారిలో క్రీడాకారులు, రాజకీయ ఉద్ధండులు, వ్యాపారవేత్తలు, కవులు, కళాకారులు ఎందరో కనిపిస్తారు. వాళ్లు కోరుకున్న ఫలితాలు రాకపోయినా, 'నీ వల్ల కాద'ని ఇతరులు వెనక్కి లాగినా.. రాజీపడలేదు. చిన్నచిన్న ఓటములకు కుంగిపోలేదు. మళ్లీ మళ్లీ శక్తి కూడదీసుకొని లంఘించారు. ఓటమిని జయించి.. గెలుపు శిఖరాలను అధిరోహించారు. చరిత్ర పుటలను తిరగేస్తే.. అలాంటి వారెందరో కనిపిస్తారు. వారిలో కొందరిని ఇక్కడ ప్రస్తావించుకుందాం.. ఆపిల్ సంస్థ సహ వ్యవస్థాపకుడు స్టీవ్‌జాబ్స్‌ను 1985లో ఆ సంస్థ నుంచి బయటికి పంపారు. 1990లో ఆ సంస్థ దాదాపు దివాళా తీసే స్థితికి చేరుకుంది. మళ్లీ 1997లో స్టీవ్ ఆపిల్ సీఈవోగా మళ్లీ బాధ్యతలు చేపట్టాడు. తరవాతి సంగతి మనకు తెలిసిందే! వాల్ట్ డిస్నీలో సృజనాత్మకత, ఊహాబలం తక్కువని పేర్కొంటూ 'సిటీ స్టార్' అనే ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నుంచి అతణ్ని తొలగించారు. దిగ్గజ దర్శకుడు స్పీల్ బర్గ్‌కూ చేదు అనుభవాలు లేకపోలేదు. యూనివర్సిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియాకు అనుబంధంగా ఉన్న స్కూల్ ఆఫ్ సినిమాటిక్ ఆర్ట్స్ స్పీల్‌బర్గ్‌ని మూడుసార్లు తిరస్కరించింది. నాలుగో ప్రయత్నంలో అతనికి ప్రవేశం లభించింది. వాల్ట్ డిస్నీ, స్పీల్ బర్గ్ ఎంతటి సృజనాత్మకత కలిగిన వ్యక్తులో ప్రపంచమంతా తెలిసింది కదా! హైస్కూల్‌లో ఉండగా మైఖేల్ జోర్డాన్‌ను బాస్కెట్ బాల్ ఆటకు పనికిరాడని టీమ్ నుంచి బయటికి పంపారు. కానీ, అతను ఆ క్రీడలో ప్రపంచ ప్రఖ్యాత చాంపియన్‌గా నిలిచాడు. ఎగిరే యంత్రాన్ని కనుగొనడం అసాధ్యమని రైట్ సోదరులను ఎందరో చులకనగా చూశారు. ఆ మాటలకు వాళ్లు కుంగిపోయి ఉంటే.. విమానం ఆవిష్కరణ ఎప్పటికి జరిగి ఉండేదో! ప్రఖ్యాత నవలా రచయిత స్టీఫెన్‌కింగ్ మొదటి నవల 'కేరీ'ని దాదాపు 30 మంది ప్రచురణకర్తలు బాగాలేదంటూ వెనక్కి పంపారట. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక కాపీలు అమ్ముడైన నవలల్లో ఒకటిగా కీర్తి మూటగట్టుకున్న 'హారీపాటర్' నావెల్‌ను మొదట 12 మంది పబ్లిషర్స్ 'ఛీ' కొట్టారట. అబ్రహం లింకన్ అమెరికా అధ్యక్షుడు కాకముందు ఎన్నో వైఫల్యాలను చవిచూశాడు. ఐన్‌స్టీన్‌కు చదువు రాదని బడి నుంచి బయటికి పంపారు. తర్వాత రోజుల్లో కూడా అనేక యూనివర్సిటీలు ఆయనకు ప్రవేశం ఇవ్వలేదు. థామస్ ఎడిసన్ బల్బును కనుగొనడానికి ముందు వెయ్యి వైఫల్యాలను చవిచూశాడు. ప్రఖ్యాత శాస్త్రవేత్త మేరీ క్యూరీకి పోలాండ్ యూనివర్సిటీలో అడ్మిషన్ దొరకలేదు. దీంతో ఆమె ఫ్రాన్స్‌కు వెళ్లాల్సి వచ్చింది. ఇలా తరచి చూస్తే.. ఎందరో వ్యక్తులు శక్తులుగా ఎదగడానికి ముందు పతనం లోతులు చూసిన వాళ్లే అని తెలుస్తుంది. పాతాళానికి పడిపోయామని వాళ్లు కుంగిపోయి ఉంటే.. చరిత్రలో వాళ్ల ప్రస్తావన ఉండేది కదా కదా! ఓడిపోయారంటే మీరు సాధించలేరని కాదు.గెలుపు కోసం మరింత ప్రయత్నించాలని అర్థం. అపజయం పొందారంటే మీకు అవకాశం తప్పిపోయినట్టు కాదు. మీకు రెక్కలు ఎగరటానికి సిద్ధమవుతున్నాయని భావించాలి. ఫెయిల్యూర్ అంటే మీకేదీ మిగలలేదని కాదు.కొత్తదారులలోకి మీరు అడుగుపెట్టవలసిన సమయం వచ్చిందని తెలుసుకోండి. పట్టుదల, ఏకాగ్రతతో ముందుకు వెళ్లండి.

# అదానీ దుమారం



ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అత్యంత సన్నిహితుడైన గౌతమ్ అదానీకి అగ్రరాజ్యమైన అమెరికా అరెస్టు వారంట్ జారీచేయడంతో ఇండియాలో రాజకీయ దుమారం చెలరేగింది. భారతదేశంలో విద్యుత్తు ప్రాజెక్టుల కోసం రాజకీయ పెద్దలకు ముడుపులు ఇచ్చారనీ, పెట్టుబడుల సేకరణ సందర్భంగా నిజాలు దాచిపెట్టారనేవి అదానీపై ప్రధానమైన ఆరోపణలు. ఇవి అమెరికా చట్టాల ప్రకారం నేరాలనీ, వీటి ఉల్లంఘన ఎక్కడ జరిగినా తమ న్యాయవ్యవస్థ వదిలిపెట్టదనీ అమెరికా అంటున్నది. భారత కుబేరుడిని ప్రపంచ పెద్దన్న అమెరికా జైలుకు పంపేందుకు సిద్ధమైందన్న వార్త మన దేశంలో సహజంగానే ప్రకంపనలు సృష్టించింది. స్టాక్‌మార్కెట్ కుప్పకూలింది. ముఖ్యంగా అదానీ గ్రూప్ షేర్లు దారుణంగా దెబ్బతిన్నాయి. ఒక్కరోజులోనే కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. అదానీ విషయమై పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీలు హంగామా చేస్తున్నాయి. ఇది టీ కప్పులో తుఫానులా సమసిపోతుందా? లేక పైకప్పులు ఎగరగొట్టే వాయుగుండమవుతుందా? అనేది ఇదమిద్ధంగా చెప్పలేం. మోదీ ప్రాపకంలోనే వివాదాస్పద పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ అంచెలంచెలుగా ఎదిగి ప్రపంచ కుబేరుడయ్యారన్న సంగతి మరువరాదు. ఏది ఎలా ఉన్నప్పటికీ అదానీ గ్రూప్ సంస్థలకు హిండెన్‌బర్గ్ ఉదంతాన్ని మించిన నష్టాన్ని అమెరికా అరెస్టు వారంటు కలిగించిందని చెప్పక తప్పదు. అదానీ ప్రతిధ్వనులు మన రాష్ట్రంలోనూ వినిపించాయి. అదానీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఢిల్లీలో నిప్పులు చెరుగుతుంటే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అదే అదానీకి ఎర్రతివాచీ పరచి స్వాగతిస్తుండటం విస్మయం కలిగించింది. ఇప్పుడు అమెరికా వారంటు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అదానీతో జరిపిన సయ్యాటలపైకి అందరి దృష్టి మరోమారు మళ్లింది. వివాదాస్పద పారిశ్రామికవేత్త రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టేందుకు ఇదివరకూ ప్రయత్నాలు జరుపకపోలేదు. రాష్ట్రంలో 20 వేల మెగావాట్ల థర్మల్ ప్లాంట్ కోసం అదానీ గ్రూప్ వస్తే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సున్నితంగా తిరస్కరించడం తెలిసిందే. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. అధిష్ఠానం వైఖరికి భిన్నంగా అదానీపై ప్రత్యేకాభిమానం ప్రదర్శించడం విడ్డూరం. ప్రస్తుత వివాదాలు ముసురుకున్న వేళ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆత్మసమర్థనలో పడింది. అందులో భాగంగానే అదానీ ఇచ్చిన విరాళంపై యూటర్న్ తీసుకున్నది. స్కిల్ యూనివర్సిటీకి అదానీ ఇచ్చిన రూ.100 కోట్ల విరాళం తిరస్కరిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హడావుడిగా ప్రకటించారు. అదానీతో సహా ఏ సంస్థ నుంచీ తెలంగాణ సర్కారు విరాళాలు తీసుకోలేదని మీడియా సాక్షిగా వివరణ ఇచ్చుకున్నారు. అధిష్ఠానం అల్టిమేటంతోనే ఆయన అందుకు సిద్ధమయ్యారనేది తెలుస్తూనే ఉంది. అంతటి ఇరకాటంలోనూ విపక్ష పార్టీపై బట్టకాల్చి మీద వేసే ప్రయత్నాలు ఆపలేదు. కేంద్ర ప్రాజెక్టులను బీఆర్ఎస్ ఖాతాలో వేసేందుకు విఫలయత్నం చేసి అభాసుపాలయ్యారు. దావోస్‌లో అదానీ గ్రూప్‌తో అట్టహాసంగా కుదుర్చుకున్న వేల కోట్ల రూపాయల ఒప్పందాలను రద్దు చేసుకుంటారా? దీనిపై రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్ వివరణ ఇచ్చుకోవాల్సి ఉన్నది.

# శీతాకాలం ఎండ ఎంత మేలో!



సూర్యకిరణాలు శరీరాన్ని స్పర్శించడం వల్ల దేహం విటమిన్-డిని తయారు చేసుకుంటుంది. విటమిన్- డి కోసం శరీరాన్ని ఎండకు ఉంచేందుకు శీతాకాలం అనువైనది. ఈ కాలంలో ఎండ వేడి తక్కువగా ఉంటుంది. చల్లదనం వల్ల శరీరం బిగుసుకుపోయి, చర్మం పగుళ్లతో ఉంటుంది. ఉదయాన్నే ఎండకు ఉండటం వల్ల కండరాల కదలిక తేలిక అవుతుంది. శరీరానికి కావాల్సినంత విటమిన్-డి తయారు కావాలంటే రోజులో కనీసం 15 నిమిషాల నుంచి 30 నిమిషాల పాటు ఎండలో ఉండాలి. చర్మం ఎర్రగా ఉండేవాళ్లు ఎండకు తక్కువ సమయం ఉండాలి. నల్లని చర్మం ఉండేవాళ్లు ఎక్కువ సమయం ఎండలో గడపాలి. విటమిన్-డి వల్ల ఎముకలు క్యాల్షియాన్ని ఎక్కువగా శోషించుకోగలుగుతాయి. కాబట్టి ఎముకలు బలంగా ఉంటాయి. ఆస్టియోపొరోసిస్ సమస్య రాదు. ఎండలో ఉన్నప్పుడు మానసికోల్లాసం కలుగుతుంది. అలాగే రుతువులు మారినప్పుడు కలిగే మానసిక సమస్యలు తొందరగా తొలగిపోతాయి. గుండె పనితీరుని విటమిన్-డి మెరుగుపరుస్తుంది. హైపర్ టెన్షన్‌ని తగ్గిస్తుంది. సో, చలికాలంలో బారెడు పొద్దెక్కే వరకూ పడుకోకుండా.. ఉదయం ఎండలో ఎక్కువ సమయం గడిపే ప్రయత్నం చేయడం చాలా అవసరం అని గుర్తించండి.

# వీటిని రోజూ తీసుకుంటే చాలు కొలెస్ట్రాల్ ఎంత ఉన్నా సరే కరిగిపోతుంది



ప్రస్తుతం చాలా మంది నిత్యం గంటల తరబడి కూర్చుని పనిచేసే ఉద్యోగాలు చేస్తున్నారు. దీని వల్ల ఒత్తిడి బారిన పడుతున్నారు. అలాగే శారీరక శ్రమ కూడా ఉండడం లేదు. అస్తవ్యస్తమైన జీవన విధానాన్ని పాటిస్తున్నారు. రాత్రిపూట సరిగ్గా నిద్రించడం లేదు. జంక్ ఫుడ్‌కు బాగా అలవాటు పడ్డారు. ఇంట్లో వండిన ఆహారాల కన్నా బయటి ఆహారాలనే అధికంగా తింటున్నారు. అలాగే ధూమపానం, మద్యపానం చేస్తున్నారు. ఇవన్నీ శరీరంలోని కొలెస్ట్రాల్‌ను పెంచేందుకు కారణాలు అవుతున్నాయి. శరీరంలో కొలెస్ట్రాల్ చేరితే రక్తనాళాల్లో అడ్డంకులు వస్తాయి. దీంతో రక్త సరఫరాకు ఆటంకం ఏర్పడుతుంది. ఫలితంగా అది హార్ట్ ఎటాక్‌కు దారి తీస్తుంది. కనుక హార్ట్ ఎటాక్ రావొద్దంటే ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవన శైలిని పాటించాల్సి ఉంటుంది.

## పసుపు..

ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలను రోజూ తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. చాలా మంది ఇళ్లలో పసుపును విరివిగా ఉపయోగిస్తుంటారు. అయితే ఇది మనకు నిజంగా ఆరోగ్య ప్రదాయిని అని చెప్పవచ్చు. దీన్ని ఆయుర్వేదంలో ఎక్కువగా ఉపయోగిస్తారు. కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుంది. పసుపులో కర్‌క్యుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది రక్తనాళాలను క్లీన్ చేసి వాటిని ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. కనుక పసుపును రోజూ ఏదో ఒక విధంగా ఆహారంలో భాగం చేసుకోవాలి. దీంతో గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు.

## తులసి ఆకులు..

కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించడంలో తులసి ఆకులు కూడా బాగానే పనిచేస్తాయి. వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఈ ఆకులు యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కూడా కలిగి ఉంటాయి. అందువల్ల తులసి ఆకులను రోజూ 4 చొప్పున పరగడుపునే తింటుంటే కొలెస్ట్రాల్ లెవల్స్‌ను కరిగించుకోవచ్చు. దీని వల్ల గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో మెంతులు కూడా బాగానే పనిచేస్తాయి. వీటిల్లో ఫైబర్ అదికంగా ఉంటుంది. అలాగే సాపోనిన్స్ అనే సమ్మేళనాలు మెంతుల్లో ఉంటాయి. ఇవి శరీరంలో అధికంగా ఉండే కొలెస్ట్రాల్‌ను బయటకు పంపేస్తాయి. రాత్రి పూట మెంతులను కొన్ని తీసుకుని నీటిలో నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం పరగడుపునే వీటిని తినాలి. ఇలా చేస్తుంటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గిపోతాయి.

## దాల్చిన చెక్క..

శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించడంలో దాల్చిన చెక్క కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. దీన్ని రోజూ కషాయం రూపంలో తీసుకుంటే ఎంతో మేలు జరుగుతుంది. దాల్చిన చెక్క నీళ్లను తాగడం వల్ల షుగర్ లెవల్స్ కూడా తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. రోజూ ఉదయం అల్లం రసం సేవించడం వల్ల శరీరంలో రక్త సరఫరా మెరుగుపడుతుంది. దీంతో బీపీ తగ్గుతుంది. అలాగే శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్ కూడా తగ్గుతాయి. వెల్లుల్లిలో ఆల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది శరీరంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. కనుక వెల్లుల్లిని కూడా రోజూ తినాలి. రోజూ ఉదయం పరగడుపునే 2 పచ్చి వెల్లుల్లి రెబ్బలను తింటే ఎంతో మేలు జరుగుతుంది. ఇలా పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్‌ను సహజసిద్ధంగానే తగ్గించుకోవచ్చు.

## గిగా వర్కర్లు, వ్యక్తిగత అవసరాల కోసం ఓలా ఎలక్ట్రిక్ నాలుగు స్కూటర్లు ఇవీ డిటెయిల్స్



ప్రముఖ ఎలక్ట్రిక్ టూవీలర్స్ తయారీ సంస్థ ఓల ఎలక్ట్రిక్ మార్కెట్లోకి గిగ్, ఎస్1 జడ్ శ్రేణిలో కొత్త స్కూటర్లను తీసుకొచ్చింది. గిగ్ శ్రేణిలో ఓలా గిగ్ , ఓలా గిగ్ం స్కూటర్లు ఉన్నాయి. ఓలా గిగ్ స్కూటర్ రూ.39,999 (ఎక్స్ షోరూమ్), ఓలా గిగ్ ం స్కూటర్ రూ.49,999 (ఎక్స్ షోరూమ్) గా నిర్ణయించింది. ఇక ఎస్1 జడ్ శ్రేణిలో ఎస్2 జడ్, ఎస్1 జడ్ం స్కూటర్లు ఉన్నాయి. ఎస్1 జడ్ స్కూటర్ ధర రూ.59,999 (ఎక్స్ షోరూమ్), ఎస్1 జడ్ం స్కూటర్ ధర రూ.64,999 (ఎక్స్ షోరూమ్)లకు లభిస్తాయి. ఆసక్తి గల వారు రూ.499 చెల్లించి బుక్ చేసుకోవచ్చునని ఓలా ఎలక్ట్రిక్ వెల్లడించింది. వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి గిగ్ శ్రేణి స్కూటర్లు, మే నెల నుంచి ఎస్1 జడ్ శ్రేణి స్కూటర్ల డెలివరీ ప్రారంభం కానున్నాయి. ఓలా గిగ్ స్కూటర్ ని గిగా వర్కర్ల కోసం ఓలా ఎలక్ట్రిక్ ఆవిష్కరించింది. తక్కువ దూరం ప్రయాణించడానికి వీలుగా ఈ స్కూటర్ డిజైన్ చేసింది. 1.5 కిలోవాట్ల రిమూవల్ బ్యాటరీతో వస్తున్న ఈ స్కూటర్.. సింగిల్ చార్జింగ్ తో 112 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. గరిష్టంగా గంటకు 25 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. బీ2బీ కొనుగోళ్లకు, రెంటల్ అవసరాలకు అందుబాటులో ఉంటుంది. దూర ప్రయాణాలు చేసే గిగ్ వర్కర్ల కోసం ఓలా గిగ్ం తీసుకొచ్చింది ఓలా ఎలక్ట్రిక్. 1.5 కిలోవాట్ల ద్యుయల్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తున్న ఈ స్కూటర్ సింగిల్ చార్జింగ్ తో 81 కి.మీ దూరం, రెండు బ్యాటరీలతో 157 కి.మీ దూరం ప్రయాణించవచ్చు. ఈ స్కూటర్ కూడా బీ2బీ కొనుగోళ్ల కోసం, రెంటల్స్ కోసం అందుబాటులోకి తేనున్నది. తక్కువ ధరకే పర్సనల్ అవసరాల కోసం డిజైన్ చేసిన స్కూటర్ ఓలా ఎస్1 జడ్. 1.5 కిలోవాట్ల ద్యుయల్ బ్యాటరీలతో వస్తున్నది. సింగిల్ బ్యాటరీతో 75 కి.మీ, రెండు బ్యాటరీలతో 146 కి.మీ దూరం ప్రయాణిస్తుందీ స్కూటర్. గరిష్టంగా గంటలకు 70 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. ఎల్సీడీ డిస్ ప్లే, ఫిజికల్ కీ కూడా ఉంటాయి. పర్సనల్, వాణిజ్య వినియోగానికి రూపొందించిన స్కూటర్ ఓలా ఎస్1 జడ్ం. 1.5 కిలోవాట్ల ద్యుయల్ బ్యాటరీతో వస్తున్నది. ఐడీసీ రేంజీ 75 కి.మీ దూరం, రెండు బ్యాటరీలతో 146 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. గరిష్టంగా గంటకు 70 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. ఫిజికల్ కీ, ఎల్సీడీ డిస్ ప్లే కూడా ఉంటాయి. ఇంటి అవసరాల కోసం ఓలా ఎలక్ట్రిక్ 'పవర్ పాడ్' తెచ్చింది. దీని సాయంతో ఓలా పోర్టబుల్ బ్యాటరీని ఇన్వర్టర్‌లా వినియోగించుకోవచ్చు. 1.5 కిలోవాట్ల బ్యాటరీ సాయంతో 5 ఎల్ఈడీ బల్బులు, మూడు సీలింగ్ ఫ్యాన్లు, ఒక టీవీ, ఒక మొబైల్ ఫోన్, ఒక వై-ఫై రూటర్ మూడు గంటలు వాడుకోవచ్చు.. విద్యుత్ సరఫరా కొరత ఉన్న వారికి ఉపయుక్తంగా ఉంటుందని ఓలా ఎలక్ట్రిక్ తెలిపింది. ఓలా ఎలక్ట్రిక్ పవర్ పాడ్ రూ.9,999లకు లభిస్తుంది.

## శాంసంగ్ బంపరాఫర్ రూ.33,999లకే గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ



దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ మేజర్ శాంసంగ్ తన శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ ఫోన్‌పై భారీ డిస్కౌంట్ అందుబాటులోకి వచ్చింది. ఈ నెల 29తో ముగియనున్న ఫ్లిప్‌కార్ట్ బ్లాక్ ఫ్రైడే సేల్ లో 60 శాతం డిస్కౌంట్‌పై అసాధారణ ఫీచర్లు, పెర్ఫార్మెన్స్ గల శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ ఫోన్ విక్రయిస్తోంది. ఈ ఫోన్ లాంచింగ్ ధర రూ.84,999. కాగా, ఫ్లిప్ కార్ట్ ద్వారా రూ.33,999లకే లభిస్తుంది. మీరు కొత్త స్మార్ట్ ఫోన్ కొనుగోలు చేయాలనుకుంటే.. టాప్ హై ఎండ్ ఫోన్- శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ ఫోన్ తక్కువ ధరకే సొంతం చేసుకోవచ్చు. దీనికి అదనంగా ఫ్లిప్ కార్ట్ యాక్సిస్ బ్యాంకు క్రెడిట్ కార్డు ద్వారా శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ ఫోన్ కొనుగోలు చేస్తే ఐదు శాతం అన్ లిమిటెడ్ క్యాష్ బ్యాక్ పొందొచ్చు. ఎక్స్ఛేంజ్ ఆఫర్ కింద రూ.26 వేల వరకూ ధర తగ్గింపు పొందొచ్చు. శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.4 అంగుళాల ఎఫ్‌హెచ్‌డీ ం డైనమిక్ అమోలెడ్ 2ఎక్స్ డిస్ ప్లే, ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్ %-% 50 మెగా పిక్సెల్ వైడ్ కెమెరా, 12 మెగా పిక్సెల్ అల్ట్రావైడ్ కెమెరా, 8 మెగా పిక్సెల్ టెలిఫోటో కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 10 మెగా పిక్సెల్స్ కెమెరా ఉంటాయి. 50-మెగా పిక్సెల్ కెమెరా 3ఎక్స్ ఆప్టికల్ జూమ్ కలిగి ఉంటుంది. శాంసంగ్ నైటోగ్రఫీ మద్దతుతో అడ్వాన్స్డ్ డిజిటల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (వీడీఐఎస్), ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్) లతో కూడిన కెమెరా సిస్టమ్ ఉంటుంది. శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ ఫోన్ ఎక్స్ నోస్ 2200 ఎస్వోసీ ప్రాసెసర్ కలిగి ఉంటుంది. 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ కలిగి ఉంటుంది. 25 వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 4500 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. కేవలం 30 నిమిషాల్లో 50 శాతం చార్జింగ్ అవుతుంది. 5జీ, బ్లూటూత్ 5.3, ఎన్ఎఫ్‌సీ, జీపీఎస్, వైర్ లెస్ పవర్ షేర్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది.

## రియల్‌మీ ప్రీమియం ఫోన్ రియల్‌మీ జీటీ7 ప్రో ఇవీ డిటెయిల్స్




ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ రియల్‌మీ తన ప్రీమియం ఫోన్ రియల్‌మీ జీటీ7 ప్రో ను భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. రియల్‌మీ జీటీ7 ప్రో ఫోన్ 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.59,999, 16 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.65,999 పలుకుతుంది. ఈ నెల 29 మధ్యాహ్నం 12 గంటల నుంచి రియల్‌మీ జీటీ7 ప్రో ఫోన్ విక్రయాలు ప్రారంభం అవుతాయి. రియల్‌మీ వెబ్‌సైట్, ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ అమెజాన్‌ల్లో ఫోన్లు లభిస్తాయి. మార్స్ ఆరెంజ్, గెలాక్సీ గ్రే రంగుల్లో లభిస్తుందీ ఫోన్. రియల్‌మీ జీటీ7 ప్రో ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.78 అంగుళాల ఎల్టీపీఓ అమోలెడ్ ఫుల్ హెచ్డీం రిజొల్యూషన్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. క్వాడ్ కర్వ్డ్ స్క్రీన్ విత్ సపోర్ట్స్ డోల్బీ విజన్ అండ్ హెచ్డీఆర్ 10ం కంటెంట్ తో వస్తుంది. ఏజీ గ్లాస్ రేర్ ప్యానెల్ విత్ అల్యూమినియం ఉంటుంది. క్వాల్ కామ్ 8 స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్ ఎస్వోసీతో వస్తున్న తొలి స్మార్ట్ ఫోన్ ఇది. సోనీ ఐఎంఎక్స్906 50-మెగా పిక్సెల్ ప్రైమరీ కెమెరా, సోనీ ఐఎంఎక్స్ 882 50-మెగా పిక్సెల్ టెలిఫోటో కెమెరా, సోనీ ఐఎంఎక్స్ 355 8-మెగా పిక్సెల్ అల్ట్రావైడ్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16-మెగా పిక్సెల్ కెమెరా ఉంటుంది. ఆండ్రాయిడ్ 15 బేస్డ్ రియల్‌మీ యూఐ 6.0 వర్షన్ పై పని చేస్తుంది. మూడేండ్ల పాటు సాఫ్ట్ వేర్ అప్ డేట్స్, నాలుగేండ్ల పాటు సెక్యూరిటీ అప్ డేట్స్ అందిస్తుంది. రియల్‌మీ జీటీ7 ప్రో ఫోన్ చైనా మోడల్ ఫోన్ 6500 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తే, ఇండియా మోడల్ 5,800 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. ఈ బ్యాటరీకి 120 వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతు ఉంటుంది. రియల్‌మీ జీటీ7 ప్రో ఫోన్ కేవలం 30 నిమిషాల్లో చార్జింగ్ అవుతుంది.

# నేరాల నియంత్రణకు సాంకేతిక పరిజ్ఞానం జోడింపు

**గుత్తి, గుంతకల్లులలో డ్రోన్ లతో నిఘా...**

**శివారు ప్రదేశాలలో ఎగురవేత**

**డ్రోన్ లను చూసి పరారైనఅనుమానితులు...**

**వారిని గుర్తించే పనిలో పోలీసులు**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాల**

**కట్టడిలో డ్రోన్లు కీలక పాత్ర**

**గుంతకల్లులో 03 కేసులు...**

**గుత్తిలో 10 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు**





గుంతకల్లు, : శివారు ప్రదేశాలలో ఓపెన్ డ్రింకింగ్ చేసి ప్రజలను అసౌకర్యానికి గురి చేయడం, తదితర న్యూసెన్స్ క్రియేట్ చేయడం... పేకాట ఆడటం, గంజాయి సేవించడం, అమ్మాయిలను ఈవ్ టీజ్ చేయడం, ఒంటరిగా వెళ్లే మహిళలు బెదిరించడం, చోరీలకు పాల్పడటం, చైన్ స్నాచింగ్ చేసి పరారవ్వడం లాంటి ఘటనలకు ఆస్కారం లేకుండా డ్రోన్లతో ప్రత్యేక నిఘా వేశారు.

### గుత్తిలో డ్రోన్ ఎగుర వేసిన ప్రదేశాలు:-

గుత్తిలో శివారు కాలనీలు, పరిసర ప్రదేశాలలో డ్రోన్ తో నిఘా ఈరోజు మొదలైంది. తొలిరోజే...10 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో గుత్తి యు.పి.ఎస్ పోలీసు స్టేషన్ పరిధిలోని శివారు ప్రాంతాలలో డ్రోన్ ఎగురవేశారు. కోట ఏరియ, వైర్లెస్ కొండ, గుత్తి ఆర్ ఎస్, పత్తికొండ రోడ్డు, అనంతపురం రోడ్డు, తదితర శివారు ప్రదేశాలలో చట్ట వ్యతిరేక కార్యకలాపాల కట్టడి కోసం శుక్రవారం సాయంత్రం డ్రోన్ ఎగురవేసి నిఘా పెట్టారు. ఓపెన్ డ్రింకింగ్ చేస్తున్న వారిని గుర్తించి 10 కేసులు కూడా నమోదు చేశారు. కోట ప్రాంతంలో కొందరు అనుమానితులు పరారవడం డ్రోన్ లో నమోదయ్యింది. ఆ అనుమానితులను గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

### గుంతకల్లులో డ్రోన్ ఎగుర వేసిన ప్రదేశాలు:-





గుంతకల్లులో శివారు కాలనీలు, పరిసర ప్రదేశాలలో డ్రోన్ తో నిఘా ఈరోజు మొదలైంది. తొలిరోజే...3 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో గుంతకల్లు వన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని శివారు ప్రాంతాలలో డ్రోన్ ఎగురవేశారు. ఆలూరురోడ్డు, హనుమాన్ సర్కిల్, బళ్లారి రోడ్, ఉరవకొండ రోడ్, బస్టాండు, రైల్వే గ్రౌండ్, రైల్వే స్టేషన్, తదితర శివారు ప్రదేశాలలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై శుక్రవారం సాయంత్రం డ్రోన్ ఎగురవేసి నిఘా పెట్టారు. గుంతకల్లు వన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో ఓపెన్ డ్రింకింగ్ చేస్తున్న వారిని గుర్తించి 3 కేసులు కూడా నమోదు చేశారు.

# గోల్డ్ లవర్స్‌కు గోల్డెన్ న్యూస్ భారీగా తగ్గిన బంగారం ధర తులం ఎంతంటే



బంగారం ధరలు మళ్లీ తగ్గుముఖం పట్టాయి. గత మూడు రోజులుగా భారీగా తగ్గుతున్నాయి. గోల్డ్ లవర్స్‌కి ఇది నిజంగానే గోల్డెన్ న్యూస్ అండీ..! మరి లేట్ ఎందుకు హైదరాబాద్‌లో తులం బంగారం ఎంతుందంటే. బంగారం ధరలు మళ్లీ తగ్గుముఖం పడుతున్నాయి. ఆ మధ్య ఆల్‌టైమ్ హై రికార్డులతో హోరెత్తించినా.. ఆ తర్వాత వరుసగా క్షీణించాయి. కానీ తిరిగి పరుగులు పెట్టిన గోల్డ్ రేట్లు.. ఇప్పుడు పతనం దిశగా సాగుతున్నాయి. వరుసగా మూడు రోజుల నుంచి బంగారం ధరలు భారీగా తగ్గుముఖం పడుతున్నాయి. 24 క్యారెట్ల బంగారంపై సుమారు రూ. 2410 మేరకు తగ్గింది. నిన్నటితో పోలిస్తే 10 గ్రాముల బంగారం ధర కూడా స్వల్పంగా తగ్గింది. అటు వెండి ధరలు కూడా గత మూడు రోజుల్లో రూ. 2600 మేరకు తగ్గాయి. హైదరాబాద్‌లో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 77వేల 230 రూపాయలు పలుకుతోంది. అలాగే, 22 క్యారెట్ల గోల్డ్ రేట్ 70వేల 790గా ఉంది. ఇక, వెండి ధర కూడా తగ్గి.. ప్రస్తుతం కిలో వెండి 97వేల 900 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే.. ఢిల్లీలో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 77,380గా ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 70,940గా ఉంది. అటు ముంబై, కోల్‌కతా, బెంగళూరు, చెన్నైలో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 77,230గా ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 70,790గా కొనసాగుతోంది. కాగా, ఈ ధరలు బుధవారం ఉదయం ఆరు గంటలకు నమోదైనవిగా గమనించగలరు. బంగారం కొనుగోలు చేసే ముందు ఒకసారి ధరలు చెక్ చేసుకోవడం బెటర్. ఇక లేటెస్ట్ బంగారం ధరలను తెలుసుకోవడానికి, మీరు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

# ఐపీఓ బాటలో ఆ పది కంపెనీలు రూ. 20 వేల కోట్ల సేకరణే టార్గెట్

ఇటీవల కాలంలో పెట్టుబడుల సేకరణకు టాప్ కంపెనీలన్నీ ఐపీఓల బాట పడుతున్నాయి. ముఖ్యంగా పెద్ద మొత్తంలో పెట్టుబడుల సేకరించాలనుకునే కంపెనీలకు ఐపీఓలకు వెళ్లడమే మంచి మార్గంగా మారిందని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో డిసెంబర్‌లో దాదాపు ఓ పది కంపెనీలు ఐపీఓలకు వెళ్లనున్నాయి. ఐపీఓల్లో పెట్టుబడి గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. సూపర్‌మార్ట్ మేజర్ విశాల్ మెగా మార్ట్, బ్లాక్‌స్టోన్ యాజమాన్యంలోని డైమండ్ గ్రేడింగ్ సంస్థ ఇంటర్నేషనల్ జెమ్మోలాజికల్ ఇన్‌స్టిట్యూట్ (ఇండియా) లిమిటెడ్‌తో సహా కనీసం 10 కంపెనీలు డిసెంబర్‌లో ఐపీఓల ద్వారా రూ. 20,000 కోట్లను సమీకరించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఎడ్యుకేషన్-ఫోకస్డ్ ఎన్‌బీఎఫ్‌సీ అవన్సే ఫైనాన్షియల్ సర్వీసెస్, టీపీజీ క్యాపిటల్-బ్యాక్డ్ సాయి లైఫ్ సైన్సెస్, హాస్పిటల్ చైన్ ఆపరేటర్ పారాస్ హెల్త్‌కేర్, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ డీఏఎం క్యాపిటల్ అడ్వైజర్స్ కూడా డిసెంబర్‌లో తమ ఐపీఓలను ప్రారంభించాలని యోచిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ఐపీఓలు వివిధ రంగాలు, డీల్ పరిమాణాలలో విస్తరించి ఉంటాయి. తాజా సమస్యలతో పాటు అమ్మకానికి ఆఫర్‌లు రెండింటినీ కలిగి ఉంటాయి. ఇటీవల ఎన్నికల తర్వాత ఐపీఓ కార్యకలాపాలు, నిధుల సేకరణ ప్రయత్నాలను పెంచే సానుకూల మార్కెట్ సెంటిమెంట్‌ను సృష్టించాయని నిపుణులు చెబుతున్నారు. 2024 ఐపీఓలకు బలమైన సంవత్సరంగా ఉన్నప్పటికీ ఈ ఏడాది ద్వితీయార్థంలో ఐపీఓ మార్కెట్ కొన్ని ఒడిదుడుకులను ఎదుర్కొందని చెబుతున్నారు. ఎన్నికల తర్వాత గ్రే మార్కెట్ మళ్లీ యాక్టివ్‌గా మారడంతో ఐపీఓల రంగం కొంత ఊపందుకుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. విశాల్ మెగా మార్ట్ రూ. 8,000 కోట్ల ఐపీఓను ఓపెన్ చేయాలని చూస్తోంది. ఈ కంపెనీ పూర్తిగా ప్రమోటర్ సమయత్ సర్వీసెస్ ఎల్ఎల్‌పీ ద్వారా షేర్ల ఆఫర్-ఫర్-సేల్ (ఓఎఫ్ఎస్)గా ఉంటుంది. జెమ్మోలాజికల్ ఇన్‌స్టిట్యూట్ ఐపీఓ ద్వారా రూ.4,000 కోట్లపై దృష్టి సారిస్తోంది. ప్రారంభ వాటా విక్రయం బ్లాక్‌స్టోన్ అనుబంధ సంస్థ బీసీపీ ఏసియా టాప్‌కో ప్రైవేట్ లిమిటెడ్ ప్రమోటర్ ద్వారా రూ. 1,250 కోట్ల విలువైన ఈక్విటీ షేర్ల తాజా ఇష్యూతో పాటు రూ. 2,750 కోట్ల విలువైన ఓఎఫ్ఎస్ కలయికతో సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అవన్సే ఫైనాన్షియల్ సర్వీసెస్ రూ. 3,500 కోట్ల ఐపీఓను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది విక్రయించే వాటాదారుల ద్వారా రూ. 1,000 కోట్ల వరకు ఈక్విటీ షేర్లు, రూ. 2,500 కోట్ల వరకు ఓఎఫ్ఎస్‌లను కలిగి ఉంటుంది. ప్రైవేట్ ఈక్విటీ మేజర్ వార్‌బర్గ్ పింకస్‌కు అనుబంధంగా ఉన్న ఆలివ్ వైన్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్ ద్వారా ప్రమోట్ చేసిన కంపెనీ భవిష్యత్తు అవసరాల కోసం తన మూలధన స్థావరాన్ని పెంచుకోవడానికి నిధులను ఉపయోగించాలని ప్రతిపాదించింది.




# ఆ రాష్ట్ర ప్రజలకు నో ట్యాక్స్ ఎందుకో తెలుసా

భారతదేశంలో నిర్ణీత ఆదాయం దాటాక ఆదాయపు పన్ను చెల్లించడం అనేది పౌరుల ప్రాథమిక బాధ్యతగా ఉంటుంది. అయితే భారతదేశంలో ఓ రాష్ట్రం ప్రజలు అసలు ట్యాక్స్ చెల్లించాల్సిన అవసరం లేదని మీకు తెలుసా?




అవును మీరు విన్నది నిజమే. సిక్కిం రాష్ట్ర ప్రజలు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. అయితే వీరికి ఆ మినహాయింపు ఎందుకు ఇచ్చారో? మరిన్ని వివరాలను తెలుసుకుందాం. భారతదేశంలోని సిక్కిం రాష్ట్రం ఏకైక పన్ను రహిత రాష్ట్రంగా ఉంది. ఇక్కడ నివాసితులు ఆర్టికల్ 371(ఎఫ్) ప్రకారం పూర్తి ఆదాయపు పన్ను మినహాయింపును పొందుతారు. 1975లో భారతదేశంతో రాష్ట్ర విలీన ఒప్పందం ప్రకారం ఏర్పాటైన ఈ పన్ను రహిత స్థితి దాని పౌరులకు గణనీయమైన ఆర్థిక ప్రయోజనాలను అందిస్తుంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 371(ఎఫ్), ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 10(26ఏఏఏ) సిక్కింనకు సంబంధించిన పన్ను-రహిత స్థితిని కాపాడుతుంది. సిక్కిం నివాసితులు ఆదాయపు పన్ను నుంచి పూర్తిగా మినహాయింపు వస్తుంది. సిక్కిం సబ్జెక్ట్స్ రెగ్యులేషన్, 1961 ప్రకారం సిక్కిమీస్‌గా గుర్తించిన వ్యక్తులకు సెక్యూరిటీలు, డివిడెండ్‌లపై వడ్డీతో సహా అన్ని ఆదాయాలకు వర్తిస్తుంది. సాధారణంగా భారతదేశం అంతటా వ్యక్తులు వారి ఆదాయం నిర్దిష్ట పరిమితిని మించి ఉంటే తప్పనిసరిగా ఆదాయపు పన్ను చెల్లించాలి. దేశంలోని ఇతర ప్రాంతాల మాదిరిగా కాకుండా సిక్కిం నివాసితులు కోట్ల రూపాయల్లో ఆదాయం వారికి ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఉంటుంది. ఆదాయపు పన్ను చట్టం సిక్కిమీస్ నివాసితులకు మినహా అర్హులైన వ్యక్తులు ప్రతి ఏడాది జూలై 31లోపు ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయాలి. ఆదాయపు పన్ను లేకపోవడం వల్ల ప్రజలు పొదుపులు, పెట్టుబడులను వైపు మళ్లుతారని నిపుణులు చెబుతున్నారు. సిక్కిం రాష్ట్రానికి ఈ ప్రత్యేక హోదా పెట్టుబడులను ఆకర్షిస్తుంది. ఆర్థిక వృద్ధిని ప్రోత్సహిస్తుంది. పర్యాటకం, వ్యవసాయం, చిన్న వ్యాపారాలు వంటి రంగాలకు ప్రయోజనం చేకూరుస్తుంది. మినహాయింపు స్థానిక ఆర్థిక వ్యవస్థకు మద్దతివ్వడమే కాకుండా సిక్కింను పెట్టుబడి అనుకూల ప్రాంతంగా నిలబెట్టింది.సిక్కిం పన్ను-రహిత స్థితి, చారిత్రక ఒప్పందాల ద్వారా వచ్చింది. అలాగే చట్టపరమైన నిబంధనల ద్వారా బలోపేతం అయ్యిందని నిపులు వివరిస్తున్నారు.

# 79 వేల దిగువకు పుత్తడి

## మరో రూ.1,000 వరకు తగ్గిన తులం ధర



బంగారం ధరలు శాంతించాయి. ఆభరణాల వర్తకులు, అంతర్జాతీయంగా డిమాండ్ పడిపోవడంతో దేశీయంగా ధరలు దిగొచ్చాయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. ఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.800 దిగొచ్చి రూ.79 వేల దిగువకు రూ.78,300కి పడిపోయింది. అంతకుముందు ఇది రూ.79,100 గా ఉన్నది. అమెరికా ఫెడ్ రిజర్వ్ కఠిన ద్రవ్య వైఖరే ధరలు తగ్గడానికి ప్రధాన కారణమని ట్రేడర్ వెల్లడించారు. కిలో వెండి ఏకంగా రూ. 2,000 తగ్గి రూ.90 వేలుగా నమోదైంది. ఇటు హైదరాబాద్‌లో 24 క్యారెట్ తులం పుత్తడి ధర రూ.710 తగ్గి రూ.77,130కి దిగిరాగా, 22 క్యారెట్ ధర రూ.650 తగ్గి రూ.70,700కి తగ్గింది. ఇదిలా ఉంటే అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 2,634 డాలర్లకు, వెండి 29.90 డాలర్లకు తగ్గాయి.

# జియో సరికొత్త ప్లాన్

దేశీయ టెలికం దిగ్గజం రిలయన్స్ జియో..ప్రభుత్వరంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ నుంచి ఎదురవుతున్న పోటీని తట్టుకోవడానికి సరికొత్త ప్లాన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇప్పటికే టారిఫ్ చార్జీలు పెంచి




వినియోగదారులకు షాకిచ్చిన జియో..ఈసారి మాత్రం చౌకైన ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. 98 రోజుల కాలపరిమితితో రూ.999 ప్లాన్‌ను తెచ్చింది. ఈ ప్లాన్‌లో అన్‌లిమిటెడ్ కాల్స్‌తోపాటు రోజుకు 2 జీబీ డాటా చొప్పున 196 జీబీల డాటాను పొందవచ్చును. ఈ డాటా అయిపోయిన తర్వాత ఇంటర్నెట్ స్పీడ్ 64 కేబీపీఎస్‌కి పడిపోనున్నది. ప్రస్తుతం సంస్థకు 49 కోట్ల మంది మొబైల్ కస్టమర్లు ఉన్నారు.

# స్టౌవ్ క్రాఫ్ట్‌తో ఐకియా జట్టు

వంట సామాగ్రీ, గృహోపకరణాల తయారీలో ప్రముఖ బ్రాండ్ స్టౌవ్ క్రాఫ్ట్ లిమిటెడ్‌తో ప్రపంచ రిటైల్




దిగ్గజం ఐకియా జట్టు కట్టింది. స్టౌవ్ క్రాఫ్ట్‌ను తమ గ్లోబల్ సైప్లై భాగస్వామిగా ఐకియా ఎంచుకున్నది. దీంతో 2026 నుంచి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐకియా స్టోర్లలో స్టౌవ్ క్రాఫ్ట్ ఎక్స్‌క్లూజివ్‌గా ప్రపంచ శ్రేణి ఉత్పత్తులను విక్రయించనున్నది. ఇందుకోసం కర్ణాటకలోని హారోహళ్లిలో 1.80 లక్షల చదరపు అడుగుల్లో ఓ స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంట్‌ను కూడా తేబోతున్నది. కాగా, పిజియన్, గిల్మా, బ్లాక్ ప్లస్ డెకార్, పిజియన్ ఎల్ఈడీ బ్రాండ్లు స్టౌవ్ క్రాఫ్ట్‌కు చెందినవే.

**ఇంకా చదవల్సినా వార్తలు ఎయిర్‌టెల్ స్పెక్ట్రం బాకీ చెల్లు**

భారతీ ఎయిర్‌టెల్..స్పెక్ట్రానికి సంబంధించి టెలికం మంత్రిత్వ శాఖకు ఉన్న రూ.3,626 కోట్ల బకాయిలను పూర్తిగా చెల్లించింది. 2016లో స్పెక్ట్రం కేటాయింపునకు సంబంధించి ఈ బకాయితోపాటు 8.65 శాతం వార్షిక వడ్డీతో చెల్లింపులు జరిపినట్లు కంపెనీ వెల్లడించింది.

# మార్కెట్లోకి కియా సైరోస్




కొరియాకు చెందిన ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ కియా..మరో ఎస్‌యూవీ సైరోస్ మాడల్‌ను పరిచయం చేసింది. నాలుగు మీటర్ల లోపు పొడువు కలిగిన ఈ మాడల్ కంపెనీ నుంచి విడుదలైన మూడో ఎస్‌యూవీ మాడల్ ఇదే కావడం విశేషం. 1.0 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్ కలిగిన ఈ మాడల్‌లో ఆరు-స్పీడ్ మాన్యువల్, 7 స్పీడ్ డీసీటీ గేర్‌తో తీర్చిదిద్దింది. అలాగే 1.5 లీటర్ల డీజిల్ ఇంజిన్ కలిగిన మాడల్‌లో ఆరు స్పీడ్ మాన్యువల్ ఉన్నాయి. అడ్వాన్స్ ఫీచర్స్‌తో తయారైన ఈ మాడల్‌లో 12.3 ఇంచుల టచ్‌స్క్రీన్, వైర్‌లెస్ యాపిల్ కార్‌ప్లే, ఆండ్రాయిడ్ ఆటో, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, నాలుగు డిస్క్ బ్రేక్‌లతో ఏబీఎస్, ముందు-వెనుక పార్కింగ్ సెన్సార్ వంటి ఫీచర్స్ ఉన్నాయి. ఈ కారు ధర సంస్థ ప్రకటించకపోయినప్పటికీ ధర మాత్రం రూ.12 లక్షల నుంచి రూ.22 లక్షల లోపు ఉంటుందని అంచనా.

## అమెరాన్ బ్యాటరీస్‌తో హ్యుండాయ్ జట్టు ఎందుకంటే




ప్రముఖ కార్ల తయారీ సంస్థ హ్యుండాయ్ మోటార్ ఇండియా దేశీయంగా కార్ల తయారీలో అమెరాన్ బ్యాటరీ టెక్నాలజీని ఉపయోగించుకోనున్నది. అమెరాన్ మేడిన్ ఇండియా (ఏజీఎం) అబ్జార్బెంట్ గ్లాస్ మ్యాట్) బ్యాటరీని ఎస్ఎల్ఐ (స్టార్టింగ్, లైటింగ్, ఇగ్నిషన్) బ్యాటరీగా వినియోగించనున్నది హ్యుండాయ్. ఇందుకోసం అమెరాన్ నుంచి ఏజీఎం బ్యాటరీలను హ్యుండాయ్ కొనుగోలు చేసేందుకు రెండు సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో దేశీయ టెక్నాలజీతో రూపొందించిన బ్యాటరీలను తయారు చేయాలని అమెరాన్ భావిస్తున్నది. దేశీయ కస్టమర్ల కోసం దేశీయంగా అందుబాటులో ఉన్న సృజనాత్మక టెక్నాలజీని వినియోగించడంలో భాగంగా అమెరాన్ తో హ్యుండాయ్ జత కట్టింది.

# మార్కెట్లో ఫెడ్ ప్రకంపనలు



## సెన్సెక్స్ 965, నిఫ్టీ 247 పాయింట్ల పతనం

దేశీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను పావు శాతం మేర తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయంతోపాటు వచ్చే ఏడాది రేట్లను ఆశించిన స్థాయిలో కోత ఉండకపోవచ్చన్న సంకేతాలు ఇవ్వడం మదుపరుల్లో సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఫలితంగా నష్టాల బటన్ నొక్కిన మదుపరులు చివరి వరకు ఇదే పంతాను కొనసాగించడంతో రోజంతా నష్టాల్లో ట్రేడయ్యాయి. కన్స్యూమర్ డ్యూరబుల్, బ్యాంకింగ్, ఐటీ రంగ షేర్లు భారీ నష్టాల్లో కూరుకుపోవడంతోపాటు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులను తరలించుకుపోవడంతో సెన్సెక్స్ 80 వేల కీలక మైలురాయిని కోల్పోయింది. ఇంట్రాడేలో 1,100 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 964.15 పాయింట్లు లేదా 1.20 శాతం నష్టపోయి 79,218.05 వద్ద నిలిచింది. మరో సూచీ నిఫ్టీ 247.15 పాయింట్లు లేదా 1.02 శాతం నష్టపోయి 24 వేల పాయింట్ల దిగువకు 23,951.70 వద్దకు జారుకున్నది. గత నాలుగు రోజుల్లో సెన్సెక్స్ 2,915.07 పాయింట్లు లేదా 3.54 శాతం, నిఫ్టీ 816.60 పాయింట్లు లేదా 3.29 శాతం నష్టపోయింది.

**10 లక్షల కోట్ల సంపద ఆవిరి...**

స్టాక్ మార్కెట్ల వరుస నష్టాలతో లక్షల కోట్ల మదుపరుల సంపద హారతి కర్పూరంలా కరిగిపోయింది. గత నాలుగు రోజులుగా సూచీలు నష్టాల్లో ట్రేడవడంతో మదుపరులు రూ.10 లక్షల కోట్ల వరకు సంపదను కోల్పోయారు. దీంతో బీఎస్ఈలో లిస్టైన సంస్థల మార్కెట్ విలువ రూ.9,65,935.96 కోట్లు కరిగిపోయి రూ.4,49,76,402.63 కోట్లు (5.29 ట్రిలియన్ డాలర్లు)కు పడిపోయింది. ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్‌సర్వ్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టీసీఎస్, టాటా మోటర్స్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు భారీగా నష్టపోయాయి. మరోవైపు, సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్, హెచ్‌యూఎల్ షేర్లు లాభాల్లో ముగిశాయి. రంగాలవారీగా చూస్తే ఐటీ రంగ సూచీ అత్యధికంగా 1.20 శాతం నష్టపోగా, కన్స్యూమర్ డ్యూరబుల్ 1.15 శాతం, ఐటీ 1.13 శాతం, క్యాపిటల్ గూడ్స్ 1.07 శాతం, టెక్, ఆర్థిక సేవలు నష్టపోగా.. హెల్త్‌కేర్ సూచీ లాభాల్లో ముగిసింది. మొత్తం షేర్లలో 2,315 షేర్లు నష్టపోగా, 1,680 షేర్లు లాభాల్లో ముగిశాయి.

# డాలర్=రూ.85.13

**ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపాయి మారకం విలువ**
**ఒక్కరోజే 19 పైసలు దిగజారిన దేశీయ కరెన్సీ**
**గడిచిన 3 రోజుల్లో 33 పైసలు పతనం**
**మారిన ఫెడ్ రిజర్వ్ ద్రవ్య వైఖరితో డాలర్ ర్యాలీ**
**భారతీయ దిగుమతులపై పెరగనున్న భారం**
**ఆర్థిక వ్యవస్థకూ తప్పని ఇబ్బందులు**
**83 నుంచి 84కు రూపీ విలువ దిగజారేందుకు పట్టిన సమయం 14 నెలలు**
**కేవలం రెండు నెలల్లోనే 84 నుంచి 85కు క్షీణత**
**10 నెలల్లో 82 నుంచి 83కు పడిపోయిన రూపాయి మారకం విలువ**
**రూపాయి మారకం విలువ 85 మార్కును దాటేసింది.**



ఒక్క డాలర్‌కు బదులుగా 85.13 రూపాయలు ఇచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికా కరెన్సీ ముందు ఏమాత్రం నిలదొక్కుకోలేక నీరసించిపోతున్న భారతీయ కరెన్సీ కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థకే ప్రమాదం ముంచుకొస్తున్నదిప్పుడు. డాలర్ ధాటికి రూపాయి కుప్పకూలింది. గురువారం కీలకమైన 85 మార్కు దిగువకు పడిపోయింది. చారిత్రక కనిష్ఠ స్థాయిని తాకుతూ తొలిసారి 85.13 వద్దకు మారకపు విలువ చేరింది. ఈ ఒక్కరోజే డాలర్‌తో పోల్చితే రూపాయి విలువ ఏకంగా 19 పైసలు క్షీణించడం గమనార్హం. దీంతో ఈ వారం మొత్తంగా మూడు రోజుల్లో 33 పైసలు నష్టపోయినట్లైంది. సోమవారం 11 పైసలు కోల్పోయిన విషయం తెలిసిందే. కాగా, ఉదయమే ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్చేంజ్ వద్ద రూపాయి 85.14 వద్ద మొదలైంది. చివరకు కాస్త కోలుకుని 85.13 వద్ద ముగిసింది.

**డాలర్ ర్యాలీ...**

అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ బుధవారం నిర్వహించిన ద్రవ్యసమీక్షలో పావు శాతం వడ్డీరేట్లను తగ్గించింది. అయితే ఈ సందర్భంగా వచ్చే ఏడాది రెండుసార్లు మాత్రమే వడ్డీరేట్ల తగ్గింపులుండొచ్చని ప్రకటించింది. గతంలో నాలుగుసార్లు తగ్గిస్తామని చెప్పగా.. దాన్నిప్పుడు సగానికి కుదించేసింది. దీంతో ఫెడ్ రిజర్వ్ కఠిన ద్రవ్య వైఖరికి వెళ్తుందన్న సంకేతాలు మార్కెట్‌కు స్పష్టంగా వెళ్లాయి. ఫలితంగా డాలర్‌కు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. ఇది భారతీయ రూపీపై సహజంగానే ప్రభావం చూపిందని ఫారెక్స్ ట్రేడర్లు విశ్లేషిస్తున్నారు.

**జీడీపీకి దెబ్బ...**

డాలర్ ముందు అంతకంతకూ బలహీనపడుతున్న రూపాయి.. భారత ఆర్థిక వ్యవస్థను గట్టిగానే దెబ్బతీస్తున్నది. ఇప్పటికే మునుపెన్నడూ లేనివిధంగా గత రెండు నెలలుగా క్షీణిస్తూపోతున్న రూపీ.. తాజాగా 85 మార్కును దాటేసింది. ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే మరింతగా నష్టపోవచ్చన్న అంచనాలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే భారత్‌కు విదేశాల నుంచి వచ్చే దిగుమతులు ఇంకా ఖరీదెక్కడం ఖాయమే. దీనివల్ల ద్రవ్యోల్బణం మరింత విజృంభించగలదు. ఫలితంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వడ్డీరేట్లను ఇప్పటికే ఉన్న గరిష్ఠ స్థాయిల్లోనో లేక ఇంకా ఎక్కువకో చేర్చడానికి వీలున్నది. దాదాపు రెండేండ్లుగా రెపోరేటును 6.5 శాతం వద్దే ఆర్బీఐ ఉంచుతున్న సంగతి విదితమే. దీంతో ఇదే స్థాయిలోనో లేక పెరిగితే గనుక కీలక రంగాల్లో వృద్ధిరేటు దారుణంగా పడిపోవచ్చన్న ఆందోళనలు వ్యాపార, పారిశ్రామిక రంగాల నుంచి వ్యక్తమవుతున్నాయి. సామాన్యులు, ఇతర రుణగ్రహీతలపై ఈఎంఐల భారం కూడా తీవ్రమయ్యే ప్రమాదం ఉందని బ్యాంకింగ్ వర్గాలూ హెచ్చరిస్తున్నాయి.

**ఆర్బీఐ చర్యలతో..**

డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ జీవనకాల కనిష్ఠాలకు పతనమైన క్రమంలో ఆర్బీఐ జోక్యం చేసుకుంటే పరిస్థితులు కుదుటపడవచ్చన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. డాలర్లు మార్కెట్‌లోకి పెద్ద మొత్తంలో విడుదలైతే రూపాయి తిరిగి కోలుకుంటుందని అంటున్నారు. అయితే దేశంలో గతకొద్దిరోజులుగా డాలర్ నిల్వలు పడిపోతుండటం కూడా తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో దేశీయంగా డాలర్ నిల్వలు 704.885 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. కానీ 2 నెలల్లోనే సుమారు 30 బిలియన్ డాలర్లు కరిగిపోయాయి మరి.

**రూపీ క్షీణతకు కారణాలు...**

**వచ్చే ఏడాది వడ్డీరేట్ల కోతల్ని ఫెడ్ రిజర్వ్ కుదించడం**

**కరెన్సీ మార్కెట్‌లో డాలర్లకు పెరిగిన డిమాండ్**

**డాలర్ల కొనుగోలుకు ఎగబడిన భారతీయ దిగుమతిదారులు**

**దేశీయ స్టాక్ మార్కెట్లలో నష్టాలు**

**పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్న విదేశీ మదుపరులు**

# ఆర్బీఐ సంచలన నిర్ణయం 5 రూపాయల నాణేల నిలిపివేత ఎందుకో తెలుసా




భారతదేశంలో దుకాణాలు, బస్సులలో రూ.10 నాణేలను కొనుగోలు చేయడం లేదని ప్రజలు ఇప్పటికే ఫిర్యాదు చేస్తున్నారు. ఈ పరిస్థితిలో, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 5 రూపాయల నాణెం చలామణి గురించి సంచలన నిర్ణయం తీసుకుంది. ఐదు రూపాయల నాణెలను నిలిపివేస్తున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. అందుకు కారణాలను వివరించింది.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారతదేశ ఆర్థిక వ్యవహారాలతో వ్యవహరిస్తుంది. ఆ విధంగా ఆర్‌బీఐ ఎప్పటికప్పుడు కొన్ని ముఖ్యమైన ఆర్థిక, బ్యాంకింగ్ సంబంధిత ప్రకటనలను విడుదల చేస్తుంది. దీనికి సంబంధించి ఇప్పుడు ఆర్‌బీఐ నుంచి ఒక ముఖ్యమైన ప్రకటన వెలువడింది. ఈ ప్రకటనతో ప్రజలు షాక్ అయ్యారు. అంటే ఐదు రూపాయల నాణేల చలామణిని నిలిపివేయాలని ఆర్‌బీఐ యోచిస్తున్నట్లు సమాచారం. దీంతో ఐదు రూపాయల నోట్లు చెల్లుబాటు కావు. ఐదు రూపాయల నాణేలను ఏం చేయాలో తెలియక ప్రజలు అయోమయానికి గురవుతున్నారు.

**భారతదేశంలో చెలామణిలో ఉన్న నాణేలు...**

ప్రపంచంలోని ప్రతి దేశం దాని స్వంత కరెన్సీ ని ముద్రించుకుంటోంది. ఇందులో వివిధ విలువలతో కూడిన వివిధ రకాల నోట్లు, నాణేలు ఉంటాయి. ఆ విధంగా భారతదేశం కూడా దాని స్వంత ప్రత్యేక నాణేలు, బ్యాంకు నోట్లను కలిగి ఉంది. ఆ నాణేలు, నోట్లకు ఒక్కో విలువ ఉంటుంది. ఇది ఒక రూపాయి, రెండు రూపాయలు, ఐదు రూపాయలు, 10 రూపాయలు, ఇరవై రూపాయల నాణేలు, అలాగే రూ.10, రూ. 20, రూ.50, రూ.100, రూ.200, రూ.500 వంటి నోట్లు ఉన్నాయి.

# మైండ్ బ్లోయింగ్ న్యూస్ భారీగా తగ్గిన బంగారం ధర తెలుగు రాష్ట్రాల్లో ఎలా ఉన్నాయంటే

బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంనే సంగతి తెలిసిందే. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. బంగారం, వెండి ధరల్లో నిత్యం మార్పులు జరుగుతూనే ఉంటాయి. ఈ క్రమంలో ఓసారి ధరలు పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతుంటాయి. గత కొన్ని రోజులుగా క్రితం భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు.. మళ్లీ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా అంటే శుక్రవారం గోల్డ్, సిల్వర్ ధర భారీగా తగ్గింది. శుక్రవారం (20 డిసెంబర్ 2024) ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.650 తగ్గి రూ.70,690లకు చేరుకుంది. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 710లు తగ్గి రూ.77,120లకు చేరుకుంది. వెండి కిలో ధర నిన్నటితో పోల్చితే రూ. 1000లు తగ్గి రూ.98,900లుగా ఉంది. దేశంలోని ప్రధాన నగరాల్లో గోల్డ్, సిల్వర్ రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.

**బంగారం ధరలు..**

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.70,690లు కాగా, 24 క్యారెట్ల ధర రూ.77,120లుగా ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.70,690, 24 క్యారెట్ల ధర రూ.77,120లుగా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.70,840లు కాగా, 24 క్యారెట్ల ధర రూ.77,270లుగా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.70,690లు కాగా, 24 క్యారెట్ల ధర రూ.77,120లుగా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల రేట్ రూ.70,690లుకాగా, 24 క్యారెట్లు రూ.77,120 లుగా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.70,690లు కాగా, 24 క్యారెట్ల ధర రూ.77,120లుగా ఉంది.

**వెండి ధరలు..**

హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.98,900లుగా ఉంది.



విజయవాడ, విశాఖపట్నంలో రూ.99,900లుగా ఉంది. ఢిల్లీలో వెండి కిలో ధర రూ.92,400లు కాగా, ముంబైలో రూ.91,400, బెంగళూరులో రూ.91,400, చెన్నైలో రూ.98,900 లుగా ఉంది. కాగా, ఈ ధరలు పలు వెబ్‌సైట్లలో ఉదయం 6 గంటలకు నమోదైనవిగా గమనించగలరు. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలియాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

# హైబ్రిడ్ పద్ధతిలోనే..

## తటస్థ వేదికపై భారత్ పాక్ పోరు

## చాంపియన్స్ ట్రోఫీపై ఐసీసీ

దుబాయ్: కొంతకాలంగా చాంపియన్స్ ట్రోఫీ నిర్వహణపై నెలకొన్న ప్రతిష్టంభన తొలగింది. వచ్చే ఏడాది పాకిస్థాన్‌లో జరిగే ఈ




మెగా వన్డే టోర్నీని హైబ్రిడ్ పద్ధతిన నిర్వహించనున్నట్టు ఐసీసీ ప్రకటించింది. దీంతో భారత్-పాక్ మధ్య మ్యాచ్‌లు తటస్థ వేదికపై జరగనున్నాయి. అలాగే భారత్‌లో జరిగే 2025 మహిళల వన్డే వరల్డ్‌కప్, 2026 పురుషుల టీ20 వరల్డ్‌కప్, 2027 చాంపియన్స్ ట్రోఫీతో పాటు పాక్ నిర్వహించే మహిళల టీ20 వరల్డ్‌కప‌లోనూ ఇదే పరిస్థితి ఉంటుందని వెల్లడించింది. అప్పుడు కూడా ఇరు జట్ల మధ్య మ్యాచ్‌లు తటస్థ వేదికలపైనే జరుగుతాయని తేల్చింది. 'ప్రస్తుత సీజన్ (2024-2027)లో భారత్-పాక్ జట్లు ఐసీసీ టోర్నీల్లో ఆడే అన్ని మ్యాచ్‌లను తటస్థ వేదికల్లో జరిపేందుకు ఆమోదించాం. త్వరలోనే టోర్నీ షెడ్యూల్‌ను కూడా వెల్లడిస్తాం' అని ఐసీసీ ప్రకటించింది. అయితే వచ్చే ఏడాది ఫిబ్రవరి 23న భారత-పాక్‌ల మధ్య జరిగే మ్యాచ్‌తో టోర్నీ ప్రారంభమవుతుందని సమాచారం. భద్రతా కారణాల రీత్యా భారత క్రికెట్ జట్టు పాక్‌లో పర్యటించేందుకు బీసీసీఐ అంగీకరించని విషయం తెలిసిందే. అటు కేంద్ర ప్రభుత్వం కూడా అనుమతినివ్వకపోవడంతో, టోర్నీని హైబ్రిడ్ పద్ధతిన నిర్వహించాలని భారత్ కోరింది. అటు పాక్ మాత్రం దీనికి అంగీకరించలేదు. దీంతో కొద్ది రోజులుగా ఈ టోర్నీ నిర్వహణపై సస్పెన్స్ కొనసాగుతోంది. చివరకు పాక్‌ను హైబ్రిడ్ పద్ధతికి ఒప్పించడంతో కథ సుఖాంతమైంది. టోర్నీ ఆద్యంతం పాక్‌లోనే నిర్వహించాలని పట్టుబట్టినా ఎట్టకేలకు హైబ్రిడ్ పద్ధతికి ఆ దేశ క్రికెట్ బోర్డు పచ్చజెండా ఊపింది. అయితే ఇప్పుడు భారత్‌తో పాక్ మ్యాచ్‌లు ఎక్కడ జరుగుతాయనే ప్రశ్న అందరిలోనూ ఆసక్తిరేపుతోంది. రేసులో శ్రీలంక, యూఏఈ ఉన్నప్పటికీ ఐసీసీ మాత్రం ఎడారి దేశం వైపే మొగ్గు చూపే అవకాశం ఉంది. ఎందుకంటే ఇప్పటికే ఇక్కడ ఐపీఎల్, టీ20 వరల్డ్‌కపలాంటి మెగా టోర్నీలు విజయవంతంగా జరిగాయి. దీనికి తోడు దుబాయ్, షార్జా, అబుధాబిలలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియాలున్నాయి. అలాగే భారత్-పాక్ అభిమానులు కూడా సులువుగా ఇక్కడికి చేరుకోగలరు. అన్నింటికన్నా ముఖ్యంగా ఐసీసీ చైర్మన్ జైషాకు యూఏఈ నిర్వహణ సామర్థ్యంపై చక్కటి గురి ఉండడం కూడా ఓ కారణం కానుంది

# అశ్విన్ బాటలో రోహిత్, కోహ్లీ?



న్యూఢిల్లీ: సీనియర్ ఆఫ్ స్పిన్నర్ అశ్విన్.. అంతర్జాతీయ కెరీర్‌కు అనూహ్యంగా రిటైర్మెంట్ ప్రకటించడం ఫ్యాన్స్‌ను షాక్‌కు గురి చేసింది. అయితే, ఇది ఆరంభం మాత్రమేనని.. మరికొన్ని రోజుల్లో ఇంకొందరు స్టార్ ప్లేయర్లు కూడా వీడ్కోలు పలుకుతారన్న ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. టీ20 వరల్డ్‌కప్ గెలిచిన వెంటనే రోహిత్, కోహ్లీ, జడేజా పొట్టి ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పడంతోనే అది మొదలైంది. ఇప్పుడు ఆస్ట్రేలియాతో సిరీస్ ముగిసేలోపు మరికొన్ని రిటైర్మెంట్లు ఉంటాయని భావిస్తున్నారు. గతకొన్ని రోజులుగా రోహిత్, కోహ్లీ ప్రదర్శన ఏమాత్రం ఆకట్టుకోవడం లేదు. వీరిద్దరూ జట్టుకు భారంగా మారారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు విరాట్ లండన్‌లో స్థిరపడతాడనే వార్తలు కూడా వినవస్తున్నాయి. ఈ పరిణామాలను గమనిస్తే అశ్విన్ బాటలోనే రోహిత్, కోహ్లీ కూడా నడిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో ఘోరపరాజయం తర్వాత బీసీసీఐ కూడా కఠిన నిర్ణయాలు తీసుకోవాలనుకొంటోంది. ఈ నేపథ్యంలో భారంగా మారిన ఆటగాళ్ల భవితవ్యం తేల్చడానికి చీఫ్ సెలెక్టర్ అగార్కర్‌ను ఏకంగా నెలరోజులపాటు ఆస్ట్రేలియాలోనే ఉండి పని చక్కబెట్టాలని ఆదేశించడంలో మర్మం అర్థమవుతోంది. ఆసీసతో మిగిలిన మరో రెండు టెస్ట్‌లు ముగిసే సరికి ఆయా ఆటగాళ్లు ఎవరో స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి. రోహిత్ అసహనం చూస్తుంటే .. కెప్టెన్‌గా ఇదే అతడి చివరి సిరీసగా కనిపిస్తోంది. అనిల్ కుంబ్లే, గంగూలీ కూడా కెరీర్ ఉచ్ఛదశలో ఉన్నప్పుడే అశ్విన్ తరహాలో గౌరవంగా తప్పుకొన్నారు. ఎంతో కాలంగా భారత జట్టుకు మూలస్తంభాలైన రోహిత్, కోహ్లీ కూడా ఇదే బాటను అనుసరించే అవకాశాలున్నాయి. అయితే, ఏం జరగనుందో తెలియాలంటే మాత్రం మరికొన్ని రోజులు ఓపిక పట్టాల్సిందే.

# హైదరాబాద్‌లో మరో ప్రపంచస్థాయి బ్యాడ్మింటన్ శిక్షణ కేంద్రం



హైదరాబాద్: నగరంలో మరో ప్రపంచస్థాయి బ్యాడ్మింటన్ శిక్షణ కేంద్రం అందుబాటులోకి వచ్చింది. ఇండియన్ బ్యాడ్మింటన్ గురు పుల్లెల గోపీచంద్ నగరంలో మూడో అకాడమీని ప్రారంభించాడు. ఇప్పటికే రెండు అకాడమీలతో ఎంతోమందిని తీర్చిదిద్దిన గోపీచంద్‌తో కలిసి కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ తమ కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ గచ్చిబౌలిలో అంతర్జాతీయ ప్రమాణాలతో హై ఫెర్ఫార్మెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. ఇందులో ఆరు కోర్టులు, పూర్తిస్థాయి స్పోర్ట్స్ సైన్స్ సెంటర్, సింథటిక్ ట్రాక్, కోచ్ డెవలప్‌మెంట్ కోర్సు సదుపాయం ఉన్నాయి. కార్యక్రమంలో అకాడమీ ట్రస్టీ ఎల్వీ సుబ్రహ్మణ్యం, కోటక్ మహీంద్రా బ్యాంకు హోల్ టైం డైరెక్టర్ శాంతి ఏకాంబరం, కోటక్ గ్రూప్ ప్రెసిడెంట్ జైమిన్ భట్, సైనా నెహ్వాల్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గోపీచంద్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ ప్రమాణాలతో అకాడమీ నెలకొల్పాలన్న తన ప్రతిపాదనకు వెంటనే అంగీకరించినందుకకు కోటక్ మహీంద్రా బ్యాంకుకు గోపీచంద్ కృతజ్ఞతలు తెలిపాడు. ఈ అకాడమీ నుంచి మరికొందరు ప్రపంచ, ఒలింపిక్ చాంపియన్లు వెలుగులోకి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశాడు. ప్రతిభావంతులైన క్రీడాకారులకు అత్యుత్తమ శిక్షణ అందించేందుకు అంతర్జాతీయ స్థాయి కోచ్‌లతోపాటు అధునాతిన మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు అందిస్తున్నట్టు చెప్పాడు. శాంతి ఏకాంబరం మాట్లాడుతూ.. దేశం నుంచి ప్రపంచస్థాయి బ్యాడ్మింటన్ క్రీడాకారులను ప్రోత్సహించడం, క్రీడా మౌలిక సదుపాయాలను, మార్గాలను బలోపేతం చేయడంలో పుల్లెల గోపీచంద్‌తో కలిసి పనిచేస్తున్నట్టు చెప్పారు. సైనా నెహ్వాల్ మాట్లాడుతూ.. గోపీచంద్ లాంటి కోచ్ దొరకడం తన అదృష్టమన్నారు.

# భారత్‌తో చివరి రెండు టెస్టులకు స్టార్ ప్లేయర్‌ను తప్పించిన ఆసీస్.. యువ ఆటగాడికి చోటు

## భారత్‌తో చివరి రెండు టెస్టులకు ఆసీస్ జట్టు ప్రకటన

## ఓపెనర్ మెక్‌స్వీనీ తప్పించి యువ ఆటగాడు సామ్ కొన్‌స్టాస్‌కు చోటు

## గాయం కారణంగా స్టార్ పేసర్ హేజిల్‌వుడ్ జట్టుకు దూరం

## జే రిచర్డ్‌సన్‌తో పాటు సీన్ అబాట్, బ్యూ వెబ్‌స్టర్‌లకు జట్టులో చోటు




బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్‌తో మెల్‌బోర్న్, సిడ్నీలో జరిగే నాలుగో, ఐదో టెస్టు కోసం క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) 15 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. అయితే, స్టార్ ప్లేయర్, ఓపెనర్ బ్యాటర్ నాథన్ మెక్‌స్వీనీ జట్టు నుంచి తప్పించింది. అతని స్థానంలో 19 ఏళ్ల యువ ఆటగాడు సామ్ కొన్‌స్టాస్‌కు చోటు కల్పించింది. దీంతో ఉస్మాన్ ఖవాజాతో కలిసి ఈ యంగ్ ప్లేయర్ ఓపెనింగ్ చేయనున్నాడు. కాగా, పింక్-బాల్ టెస్ట్‌కు ముందు కాన్‌బెర్రాలో టీమిండియాతో జరిగిన ప్రైమ్ మినిస్టర్స్ ప్రాక్టీస్ మ్యాచులో కొన్‌స్టాస్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. అలాగే గాయం కారణంగా స్టార్ పేసర్ జోష్ హేజిల్‌వుడ్ జట్టుకు దూరమయ్యాడు. అతని స్థానంలో జే రిచర్డ్‌సన్‌తో పాటు సీన్ అబాట్, బ్యూ వెబ్‌స్టర్‌లకు జట్టులో చోటు దక్కింది. ఈ మేరకు నాలుగు కొత్త ఎంపికలతో క్రికెట్ ఆస్ట్రేలియా సెలెక్టర్ల ఛైర్మన్ జార్జ్ బెయిలీ జట్టును ప్రకటించారు. స్కాట్ బోలాండ్, జే రిచర్డ్‌సన్ ఇద్దరిలో ఒకరు ఆస్ట్రేలియా తరపున ప్లేయింగ్ లో జోష్ హేజిల్‌వుడ్ స్థానంలో ఆడతారని జార్జ్ బెయిలీ పేర్కొన్నారు.

చివరి రెండు టెస్టులకు ఆస్ట్రేలియా జట్టు ఇదే..

ప్యాట్ కమ్మిన్స్ (కెప్టెన్), స్టీవ్ స్మిత్, మార్నస్ లాబుషేన్, సామ్ కొన్‌స్టాస్, అలెక్స్ కేరీ, ఉస్మాన్ ఖవాజా, ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్, బ్యూ వెబ్‌స్టర్, సీన్ అబాట్, మిచెల్ స్టార్క్, నాథన్ లైయన్, జే రిచర్డ్‌సన్, స్కాట్

# అశ్విన్‌కు ఖేల్ రత్న అవార్డు ఇవ్వండి..

# కేంద్రానికి కాంగ్రెస్ ఎంపీ రిక్వెస్ట్

ఇటీవల అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన భారత ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డు ఇవ్వాలని కేంద్రానికి కాంగ్రెస్ ఎంపీ విజయ్ వసంత్ అభ్యర్థన చేశారు. ఈ విషయాన్ని ఆయన తన అధికారిక సోషల్ మీడియా అకౌంట్‌లో ఒక పోస్టు పెట్టారు. అయితే గత బుధవారం బ్రిస్బేన్ టెస్టు ముగిసిన అనంతరం జరిగిన ప్రెస్ మీట్‌లో రవిచంద్రన్ అశ్విన్ తన రిటైర్‌మెంట్ విషయాన్ని ప్రకటించారు. ఈ నేపథ్యంలో అశ్విన్ భారత క్రికెట్‌కు అందించిన సేవలకు గుర్తింపుగా ఆయనకు ఖేల్ రత్న అవార్డు ఇవ్వాలని కేంద్ర యువజన క్రీడల మంత్రి మన్‌సుక్ మాండవీయను కోరారు. 'అశ్విన్‌కు మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డు ఇవ్వాలని క్రీడల మంత్రి మన్‌సుక్ మాండవీయను కోరాను. భారత క్రికెట్‌కు అశ్విన్ అందించిన సేవలకు అమూల్యమైనవి. ఆయన ఖేల్ రత్న అవార్డుకు అర్హుడు' అని ఎంపీ విజయ్ వసంత్ పేర్కొన్నారు. అశ్విన్ తన కెరీర్‌లో 106 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి 537 వికెట్లు తీశాడు. అందులో 37 సార్లు ఐదేసి వికెట్ల చొప్పున పడగొట్టాడు. అదేవిధంగా బ్యాటింగ్‌లోనూ తనవంతు పాత్ర పోషించాడు. మొత్తం 3,503 పరుగులు చేశాడు. టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసుకున్న ఏడో బౌలర్‌గా అశ్విన్ గుర్తింపు దక్కించుకున్నాడు. అదేవిధంగా భారత్ బౌలర్‌లలో అనిల్ కుంబ్లే (619 వికెట్లు) తర్వాత రెండో బౌలర్‌గా నిలిచాడు.



# క్రికెట్ మేధావి

బ్యాటర్ బుర్రను చదివేసే మేధావి అతను. ఏ షాట్‌కు ఎలా వికెట్ పడగొట్టాలన్న ప్రణాళిక వేసుకునే ఇంజనీర్ అతను. బంతిపై పట్టు సాధించి వేళ్లతోనే మాయ చేసే మాంత్రికుడు. మొత్తంగా విభిన్నమైన అస్త్రాలతో ప్రత్యర్థి జట్టును కకావికలం చేయగల స్పిన్ యోధుడు. ప్రపంచ క్రికెట్‌లో అతికొద్ది మందికి మాత్రమే సాధ్యమయ్యే ఘనతలెన్నో అందుకున్న బౌలర్ రవిచంద్రన్ అశ్విన్ ఆటను ముగించాడు. పద్నాలుగేళ్ల తన సుదీర్ఘ కెరీర్‌కు తెరదించుతూ ఆస్ట్రేలియా పర్యటనలో ఉండగానే అంతర్జాతీయ క్రికెట్ నుంచి వీడ్కోలు తీసుకుంటున్నట్టు ప్రకటించాడు. అనిల్ కుంబ్లే రిటైరయ్యాడు.. హర్భజన్ సింగ్ కెరీర్ చరమాంకంలో ఉన్నాడు. మరి.. దశాబ్దాలుగా భారత బౌలింగ్‌కు ప్రధాన ఆయుధంగా ఉన్న స్పిన్ దళాన్ని ముందుకు నడిపించేదెవరు? కుంబ్లే, హర్భజన్‌ల వారసత్వాన్ని కొనసాగించేదెవరు? ఇలాంటి సందేహాలు ముసురుకున్న వేళ భారత జట్టులోకి వచ్చాడు అశ్విన్. ఆరంభంలో సాధారణ బౌలర్‌గానే కనిపించినా, రానురాను తన శైలిని అసాధారణంగా మార్చుకున్నాడు. తన అమ్ములపొదిలోని ఒక్కో అస్త్రాన్ని బయటకు తీస్తూ ముందుకు సాగాడు. ఒక ఓవర్‌లో ఆరు బంతులను ఆరు రకాలుగా వేయగలిగే నైపుణ్యాన్ని సంతరించుకొని బ్యాటర్లకు కఠిన పరీక్షలా నిలిచాడు. బంతిని మధ్యవేలితో




పట్టుకొని సంధించే క్యారమ్‌బాల్‌తో ప్రత్యర్థి జట్టు ఆటగాళ్లను ముప్పుతిప్పలు పెట్టడం అశ్విన్‌కే చెల్లింది. క్రీడాకారులు చిన్నప్పుడు ఆటలను కెరీర్‌గా ఎంచుకునే క్రమంలో చదువుపై అంతగా దృష్టి సారించరు. కానీ, అశ్విన్ అందుకు భిన్నం. క్రికెట్‌పై ఆసక్తి పెంచుకుంటూనే చదువులోనూ రాణించాడు. ఏకంగా ఇంజనీరింగ్ పట్టభద్రుడయ్యాడు. మొదట మీడియం పేసర్‌గా క్రికెట్‌లోకి అడుగుపెట్టినా, అమ్మ సూచనతో ఆఫ్ స్పిన్ బౌలింగ్‌కు మారడం, అతని కెరీర్‌కు ఎంతో దోహదం చేసింది. కెరీర్ ఆరంభంలో అశ్విన్‌కు మోకాలి నొప్పి సమస్యగా ఉండేది. ఆ సమయంలో అమ్మ..'పేస్ బౌలింగ్‌తో ఎక్కువగా ఎందుకు పరుగులు పెడతావు? కొన్ని అడుగులు వేసేలా స్పిన్ బౌలింగ్ వేయొచ్చు కదా' అని కుమారుడికి సలహా ఇచ్చింది. వెంటనే బౌలింగ్ తీరును మార్చుకొన్న అశ్విన్.. తర్వాతి కాలంలో స్పిన్నర్‌గా అత్యున్నతస్థాయికి ఎదిగిన తీరు అమోఘం. ఈ ఏడాది ఇంగ్లండ్‌తో సిరీస్ ఆడుతున్న సందర్భంలో తన తల్లికి గుండెపోటు వచ్చిందని తెలియడంతో పరామర్శకు వెళ్లి వచ్చి మళ్లీ ఆడడం అశ్విన్ అంకితభావానికి నిదర్శనం. 'ప్రతి ఒక్కరికీ వీడ్కోలు సమయం వస్తుంది.. ఇప్పుడు నా వంతు' అని అశ్విన్ మీడియా సమావేశంలో హుందాగా వెల్లడించి ఆట నుంచి తప్పుకొన్నాడు. ప్రతి ఆటగాడు ఏదో ఒకరోజు గుడ్‌బై చెబుతాడు. ఇందులో విశేషమేమీ లేకపోవచ్చు. కానీ, తానెంచుకున్న ఆటపై అతని ప్రభావం ఎంత అనేదే ప్రధానాంశం. 106 టెస్టులాడిన అశ్విన్ 537 వికెట్లు పడగొట్టాడు. అత్యధిక వికెట్లు సాధించిన భారత బౌలర్ల జాబితాలో అనిల్ కుంబ్లే తర్వాత రెండోస్థానంలో ఉన్నాడు. ఒక ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు తీసిన ఘనతను 37 పర్యాయాలు అందుకున్నాడు. టెస్టుల్లో పదకొండుసార్లు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డులను ఖాతాలో వేసుకున్నాడు. ఇన్నిసార్లు ఈ అవార్డు అందుకున్న ప్రథముడిగా శ్రీలంక దిగ్గజ బౌలర్ ముత్తయ్య మురళీధరన్‌తో సమంగా నిలిచాడు. స్పిన్నర్ అంటే తమకు అనుకూలమైన పిచ్‌లపై మాత్రమే ప్రభావం చూపగలరన్న ముద్రను చెరిపేసిన బౌలర్. బంతితోనే కాదు, బ్యాటుతోనూ సత్తాచాటిన ప్రతిభావంతుడు అశ్విన్. ఎన్నో సందర్భాల్లో తనదైన బ్యాటింగ్ ప్రదర్శనతో భారత జట్టు విజయాల్లో తోడ్పాటు అందించిన అతడు నాలుగువేలకు పైగా పరుగులు కూడా రాబట్టాడు. టెస్టుల్లో ఆరుసార్లు శతకాలు సాధించి ఆల్‌రౌండర్‌గానూ తనకు తిరుగులేదని నిరూపించుకున్నాడు. ప్రత్యర్థి జట్టును జయించే క్రమంలో సారథి రచించే ప్రణాళికలు, వ్యూహాల్లో ఎన్నోసార్లు భాగస్వామి అయ్యాడు. ఆటను సునిశితంగా పరిశీలిస్తూ, వైవిధ్యమైన ఆలోచనలతో రాజుకు మంత్రి తరహాలో అండగా నిలవడంలోనూ అశ్విన్‌కు మరెవరు సాటిరారు. ఇలా తనకు అంది వచ్చిన ప్రతి పాత్రలో పూర్తిగా ఒదిగిపోయిన అతను ఆటకు వందశాతం న్యాయం చేశాడు. భారత క్రికెట్ చరిత్రలో తనకంటూ ప్రత్యేకమైన అధ్యాయాన్ని లిఖించుకొన్నాడు. క్రికెట్ అభిమానుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయే ఆటను ప్రదర్శించి కెరీర్‌ను పరిపూర్ణంగా ముగించాడు.

## జగన్, అదానీ వ్యవహారంలో
# వెలుగులోకి కొత్త విషయాలు..




అమరావతి: దేశ వ్యాప్తంగా ప్రకంపనలు రేపుతున్న జగన్ వ్యవహారంలో సరికొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిబంధనలు ఉల్లంఘించి మరీ అదానీకి అనుమతులు ఇచ్చిన విషయం సంచలనం రేపుతోంది. ఆఘ మేఘాలపై కుదిరిన అనుబంధం.. ఒప్పందాల గుట్టు రట్టయింది. మంత్రి వర్గం ఆమోదం లేకుండానే రెండు అనుబంధ విద్యుత్ విక్రయ ఒప్పందాలు జరిగిన విషయం బయటకు వచ్చింది. ఈ వ్యవహారం మొత్తంలో ఏపీపీసీసీ ఛైర్మన్ ( హోదాలో విజయానంద్ తీవ్ర ఉల్లంఘలకు పాల్పడినట్లు సమాచారం. మంత్రి వర్గం ఆమోదం మేరకు ఏదైనా ఒప్పందం కురుర్చుకుంటే అందులో మార్పు చేర్పులకు మళ్లీ మంత్రి వర్గం ఆమోదం పొందాలి. కానీ అందుకు విరుద్ధంగా అధికారుల కమిటీయే ఆ ఒప్పందంలో మార్పు చేర్పులకు సమ్మతిస్తే వాటి ఆధారంగా అనుబంధ ఒప్పందాలు కూడా జరిగిపోతే అది ఖచ్చితంగా నిబంధనల ఉల్లంఘనే. ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఇలాంటి తీవ్ర ఉల్లంఘనలకు పాల్పడ్డారు. సెకీ నుంచి 7వేల మెగావాట్ల సౌరవిద్యుత్ కొనుగోలు కోసం డిస్కంలతో కలిపి ఏపీ ప్రభుత్వం 2021 డిసెంబర్ 1న ప్రధాన ఒప్పందం కుదుర్చుకుంది. అదే సమయంలో 4,667 మెగా వాట్ల అదానీ రెన్యువబుల్ ఎనర్జీ నుంచి 2,333 మెగావాట్ల అజూర్ పవర్ ఇండియా నుంచి కొనుగోలు చేసి ఏపీ ప్రభుత్వానికి సరఫరా చేసేలా సెకీ.. ఆ సంస్థలతో మరో ఒప్పందం చేసుకుంది.సెకీకి 2,333 మెగావాట్ల సౌర విద్యుత్ సరఫరా ప్రాజెక్టులో తాము కొనసాగలేమంటూ సీటీయుఐఎల్ 2023 జులై 6 నిర్వహించిన సమీక్ష సమావేశంలో అజూర్ పవర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తెలియజేసింది. సెకీతో తాము కుదుర్చుకున్న ఒప్పందం నుంచి వైదొలిగేందుకు అనుమతించాలని విన్నవిస్తూ సెకీకి వ్యతిరేకంగా ఏపీ హైకోర్టులో రిట్ పిటిషన్ కూడా వేసింది.

# సరిహద్దులు గుర్తించే వరకు ఎలాంటి నిర్మాణాలు చేయకండి..



హైదరాబాద్ : మాదాపూర్ ఈదులకుంట చెరువుని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. ఖానామెట్ విలేజ్ లో 6.5 గుంటల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఈదులకుంట చెరువు శిఖాన్ని పూడ్చివేసి కొంతమంది బిల్డర్లు నిర్మాణాలు చేపడుతున్నట్లు గుర్తించారు. చెరువులోకి వర్షం నీటిని మోసుకువచ్చే నాలాను దారి మళ్లించి బిల్డర్లు కబ్జా చేసినట్లు తెలుసుకున్నారు.

### అక్రమ అనుమతులతో..

పక్కన ఉన్న పట్ట భూమి సర్వే నెంబర్ తో డాక్యుమెంట్ సృష్టించి చెరువులో అనుమతులు తీసుకున్నారని.. అక్రమ అనుమతులతో బిల్డర్లు చెరువులో నిర్మాణాలు చేపట్టారని హైడ్రా కమిషనర్ గుర్తించారు. కూకట్పల్లి శేరిలింగంపల్లి రెవెన్యూ సరిహద్దుల్లో ఉన్న ఈదుల కుంటను సర్వే చేసి సరిహద్దులు గుర్తించే వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా చూడాలని అధికారులకు రంగనాథ్ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణలో ఆక్రమణలు చేసిన అక్రమార్కుల పాలిట హైడ్రా ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చి వేస్తోంది. భారీ యంత్రాలతో అక్రమంగా నిర్మాణించిన కట్టడాలను హైడ్రా సిబ్బంది నేల మట్టం చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులు, చెరువుల పరిరక్షణ కోసం జూలై 19వ తేదీన తెలంగాణ సర్కార్ హైడ్రాను ఏర్పాటు చేస్తూ జీవో 99ను తీసుకువచ్చింది. రాష్ట్ర చరిత్రలోనే మూడున్నర నెలల వ్యవధిలో దాదాపు 300కు పైగా అక్రమ నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేసింది.

# పార్లమెంటులో మూసీ రివర్ డెవలప్మెంట్ ప్రాజెక్టు ప్రస్తావన

ఢిల్లీ: పార్లమెంటులో మూసీ రివర్ డెవలప్మెంట్ ప్రాజెక్టు ప్రస్తావన వచ్చింది. నదీ పునర్జీవనం కోసమే మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టు చేపట్టినట్లు కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టు కోసం పెద్ద ఎత్తున కూల్చివేతలు ఉండవని రాష్ట్ర ప్రభుత్వం సమాచారం ఇచ్చింది. పెద్దఎత్తున ప్రజలను నిరశ్రాయులు చేయమని కూడా రాష్ట్ర ప్రభుత్వం తెలిపిందని అన్నారు. అవసరం మేరకు మాత్రమే తొలగింపులు తరలింపు చేస్తామని పేర్కొంది.తొలగింపులు, తరలింపులు చెస్తే బాధిత కుటుంబాలకు తగిన విధంగా సహాయ పునరావాస చర్యలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. నదీ పునర్జీవనం కోసం భూసేకరణకు, భూములు కోల్పోయే బాధిత కుటుంబాలకు విషయంలో సంబంధిత చట్టాల ప్రకారం ముందుకు వెళ్తామని కూడా రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. మూసీ నదీ గర్భం నుంచి, బఫర్ జోన్ నుంచి తరలించే వారికోసం మానవతా దృక్పథంతో 15 వేల ఇళ్లను కేటాయించినట్లు కూడా రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. నదీ పునర్జీవం, కాలుష్య నివారణ , వరదల బారి నుంచి కాపాడేందుకే మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. బాధిత కుటుంబాల కోసం వారి జీవన ప్రమాణాలకు మద్దతు కోసం ఒక కమిటీని కూడా నియమించినట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు, ప్రజల నుంచి వస్తున్న ఆందోళనలు గురించి రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేష్ రెడ్డి ప్రస్తావించారు. సురేష్ రెడ్డి అడిగిన ప్రశ్నకు రాతపూర్వక సమాధానంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి టోకెన్ సాహు వివరాలు వెల్లడించారు.

### మూసీ ప్రాజెక్టుపై అధికార యంత్రాంగం సన్నాహాలు

కాగా.. రాష్ట్ర ప్రభుత్వానికి మానస పుత్రిక మూసీ నది అభివృద్ధి ప్రాజెక్టును త్వరలోనే పట్టాలెక్కించేందుకు అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలోని తాత్కాలిక, శాశ్వత నిర్మాణాలను త్వరలోనే తొలగించనున్నారు. దీనిపై మూసీ రివర్ ఫ్రంట్ డెవల్పమెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్ఎఫ్డీసీఎల్) సన్నాహాలు చేస్తోంది. ఈ తొలగింపులో సర్వం కోల్పోయే కుటుంబాలకు ఇందిరమ్మ ఇళు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. సంబంధిత కుటుంబాల జాబితాను కొద్ది రోజుల్లో ప్రకటించనున్నారు. మూసీ నది ప్రక్షాళన, పునరుజ్జీవ ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం రెండు దశల్లో ప్రాజెక్టును పూర్తి చేయాలన్న ఆలోచనతో ఉంది. మొదటి దశలో మూసీ ప్రవహిస్తున్న ప్రాంతాన్ని మాత్రమే అభివృద్ధి చేస్తారు. అంటే దీని పరిధిలో ప్రస్తుతం నదీగర్భం.. మూసీకి అటూ ఇటూ ఉన్న ప్రాంతం (కట్టలు) మాత్రమే వస్తాయి. రెండో దశలో మూసీ నదికి అటూ ఇటూ 50 మీటర్ల పరిధిలోని బఫర్జోన్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తారు. అయితే డీపీఆర్ను మాత్రం ఒకే ప్రాజెక్టు కింద రూపొందిస్తారు. పనులు నిరంతరాయంగా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సాగేందుకే ప్రాజెక్టును రెండు దశల్లో పూర్తిచేయాలని సర్కారు ఆలోచిస్తున్నట్లు సమాచారం. అందునా.. మొదటి దశ పనులు మొదలుపెట్టిన కొద్దిరోజులకే రెండోదశకు అవసరమైన కార్యాచరణ మొదలు పెడతారని సమాచారం. మూసీ నది గర్భంలో కొన్ని ఇళ్లే ఉండటం, బఫర్జోన్ పరి?ధికొచ్చేసరికి ఎక్కువ ఇళ్లు ఉండటమూ రెండు దశల్లో ప్రాజెక్టును చేపట్టేందుకు ప్రధాన కారణం అన్న భావన వ్యక్తమవుతోంది. మూసీ నది గర్భంలో ప్రభుత్వం గుర్తించిన దాని ప్రకారం 1600 ఇళ్లు ఉన్నాయి. ఈ కుటుంబాల్లో చాలామందిని ఇప్పటికే ఖాళీ చేయించి అక్కడి నుంచి తరలించారు. ఫలితంగా ప్రాజెక్టు తొలి దశను త్వరితగతిన ప్రారంభించుకునేందుకు వీలు కలుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. బఫర్జోన్తో కలుపుకొంటే సుమారు 13వేల మంది వరకు ఇళ్లను కోల్పోతున్నారని అంచనా వేశారు. దీనిపై సీఎం రేవంత్రెడ్డితో కూడా చర్చించారని సమాచారం. కాగా ఈ ప్రాజెక్టు డీపీఆర్ తయారీకి ఏడాదిన్నర సమయం పడుతుందని... మొత్తం ప్రాజెక్టును ఆరేళ్లలో పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిసింది. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగా తొలి దశలో ప్రస్తుతం మూసీకి అటూ ఇటూ రిటెయినింగ్ వాల్ నిర్మించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. వాల్ మధ్యలో ఉన్న మూసీ నదిని శుద్ధి చేసి.. అటూ ఇటూ కట్టలను సుందరీకరణ చేయాలని భావిస్తోంది. ఇక బఫర్జోన్లో మూసీ నది వెంబడి 55 కిలోమీటర్ల మేర రెండు వైపులా విశాలమైన రహదారిని నిర్మిస్తారు. అటూ ఇటూ రహదారుల ప్రక్కన ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారు.

## రూ.113.751 కోట్లు విడుదల..
# కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి..



అమరావతి: రాష్ట్ర పర్యాటక రంగానికి ఊతమిస్తూ కేంద్ర ప్రభుత్వ పథకమైన "సాస్కి-2024-25 "ద్వారా తొలి విడతగా రూ.113.751 కోట్లు (66 శాతం) విడుదల చేసినట్లు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. తొలి విడత నిధుల్లో 75 శాతం వినియోగించాక తదుపరి విడత నిధులు (34 శాతం) విడుదల చేస్తామని కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించిందన్నారు. సాస్కి పథకం ద్వారా విడుదలైన నిధులతో అఖండ గోదావరి, గండికోటను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. సాస్కి నిధులతో ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు, సౌకర్యాల కల్పనతో పాటు పర్యాటకులను ఆకర్షించేలా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. కీలకమైన ప్రాజెక్టులను తగిన విధంగా అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రంలోని పర్యాటకులనే కాకుండా, జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించవచ్చని అన్నారు.

భవిష్యత్ పర్యాటకానిదే..

ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్ర ప్రభుత్వానికి సంబంధిత కార్యక్రమాలకు సంబంధించిన సమగ్ర నివేదిక (డీపీఆర్) సమర్పించామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. పర్యాటకాంధ్రప్రదేశ్ కు సహకరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్కు మంత్రి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్ అంతా పర్యాటకానిదే అని వ్యాఖ్యానించిన సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచనలు నిజం చేస్తూ త్వరితగతిన నిధుల విడుదలకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో టెంపుల్, ఎకో, అడ్వెంచర్, హెరిటేజ్ టూరిజం అభివృద్ధికి కార్యాచరణ, పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి ఇచ్చిన హామీల అమలుపై పర్యాటక శాఖ ప్రయత్నాలు చేస్తుందన్నారు. దేవాదాయ, ఆర్ అండ్ బీ శాఖల మంత్రులతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధ్యక్షతన సమావేశం జరిగిందన్నారు. ఢిల్లీలో డిప్యూటీ సీఎం పర్యటించి త్వరితగతిన నిధులు విడుదలకు చొరవ చూపించడంపై కృతజ్ఞతలు తెలిపారు. గండికోటను ఇండియన్ గ్రాండ్ కేనియన్ లా అభివృద్ధి చేయవచ్చన్న పవన్ కళ్యాణ్ ఆలోచనలను ఆచరణలో చేసి చూపిస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాబోయే ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పర్యాటక రంగంలో నెంబర్ 1 గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.

# ప్రమాదం అయితే మాకేంటి..?

**పలు ఇళ్ల వద్ద ప్రమాదకరంగా చెట్లు**

**అనుమతికి అటవీ అధికారుల జాప్యం**

**ఇబ్బందులు పడుతున్న యజమానులు**




అనంతపురం న్యూటౌన, : జిల్లా కేంద్రంలో వింత వైఖరి నెలకొంది. పాత భవనల వద్ద ప్రమాదకరంగా ఉన్న చెట్లను గానీ, నూతన భవన నిర్మాణాలకు అడ్డుగా ఉన్న చెట్లను గానీ తొలగించాలంటే నిబంధనల ప్రకారం అటవీశాఖ అధికారుల నుంచి ముందుగా అనుమతి పొందాలి. అనుమతి లేకుండా తొలగిస్తే తగిన రీతిలో అపరాధ రుసుం చెల్లించాలి. అయితే దీనితో పాటు అటవీవాఖ క్షేత్రస్థాయి సిబ్బందికి చేతులు తడపాల్సిందేనన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అనుమతి లేకుండా చెట్లు తొలగిస్తూ పట్టుపడిన వారు, దాని నుంచి బయట పడటానికి అటవీశాఖ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిందేనన్న ప్రచారం జరుగుతోంది. అక్కడ సిబ్బందికి బేరం కుదరకపోతే ముప్పతిప్పలు పెడతారన్న ప్రచారం జరుగు తోంది. ఇలాంటి బాదితు కార్యాలయం చుట్టు తిరగ డం వారి వంతుగా మారింది. ముఖ్యంగా అనుమతి పొందాలంటే ఆనలైన ద్వారా అటవీశాఖ ఖాతాకు తగిన రుసుము చెల్లించి, ఆ రసీదుతో దరఖాస్తును కార్యాలయంలోని సిబ్బందికి అందజేయాలి. దరఖాస్తు ను పరిశీలించిన అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనకు సిబ్బందికి ఆదేశాలు జారీ చే స్తారు. అనంతరం ఏ రెండు రోజులకో సిబ్బంది క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రమాద తీవ్రను బట్టి ఉన్నతాధి కారుల ఆమోదానికి నివేదిక పంపుతారు. ఇంతటితో క్షేత్రస్థాయి సిబ్బంది పని అయిపోతుంది. అయితే అనుమతి ఇవ్వడానికి దరఖాస్తుదారుడికి చుక్కలు చూపుతున్నారన్న విమర్శ లు వినిపిస్తున్నాయి. అయితే అక్కడ ప్రమాద పరిధిని బట్టి అంతవరకు కొమ్మలు కొట్టుకొనే వెసులుబాటు కల్పిస్తారు. అయితే కొందరు చెట్లను పూర్తిగా తొలగించేందుకు అనుమతి ఇవ్వాలని పట్టుబట్టేవారు ఉన్నారు. ఇక్కడ ముడుపుల బేరానికి తెరలేస్తుంది. బేరం కుదిరితే ఓకే.... లేదంటే కార్యాలయం చుట్టు ప్రదక్షిణలు చేయాల్సిందేనన్న ఆరోపణలు ఉన్నాయి. ఇదిలాఉంటే మున్సిపాలిటీ స్థ లంలో ఉన్న చెట్టు భవనం మీద పడి పూర్తి స్థాయిలో ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ అటవీ అధికారులు మున్సిపల్ అధికారుల నుంచి అంగీకారపత్రం తెచ్చే వరకు అనుమతి ఇవ్వ రు. ఇక మున్సిపల్ కార్యాల యంలో చెట్టు కొట్టడానికి మేమేందుకు అనుమతి ఇస్తామని అంటున్నారు. దీని గురించి అక్కడ పట్టిం చుకునేవారు లేరు. దీంతో ఈ రెండు కార్యాలయాల చుట్టూ బాధితులు తిరిగి తిరిగి వాళ్ల కాళ్లు అరగాల్సిందే తప్ప అనుమతి కష్టమన్న ప్రచారం జరుగుతోంది. జిల్లా కేంద్రం పరిధిలోని ఇం టి ఆవరణ, సమీపప్రాంతాల్లో మొక్క లు నాటేది ఎం దుకు... ఏదైన సమస్య వచ్చినప్పుడు అధికారుల చు ట్టూ తిరగడం ఎందుకు? అంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రమాద తీవ్రతను బట్టి వీలైనంత త్వరగా అనుమతులు ఇచ్చేలా చూడాలని కోరుతున్నారు.

### ఎక్కువ శాతం క్షేత్రస్థాయికి వెళ్లాల్సి వస్తోంది- శ్రీనివాసులు, ఎఫ్ఆర్ఓ

దరఖాస్తులు స్వీకరించిన అనం తరం సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లాలి. అక్కడ ఇంటిపై చెట్టు ప్రభావం ఎంత అన్నది నివేదిక తయారు చేయాలి. అందుకు అనుగుణంగానే అను మతి ఇవ్వాల్సి ఉంటుంది. దీంతో సిబ్బంది ఎక్కువ శాతం క్షేత్ర స్థాయికి వెళ్లాల్సి వస్తోంది. దీంతో అనుమతుల మంజూరులో కొంత ఆలస్యం అవుతోంది. ఇకపై ఆలస్యం కాకుండా వీలైనంత త్వరగా అనుమతులు మంజూరు చేస్తాం.

# ప్రభుత్వ ప్రకటనతో సంబురాలు..




రెండు రోజులుగా స్థానికుల ఆందోళనలతో అట్టుడికిన నిర్మల్లో ప్రస్తుతం ప్రశాంత వాతావరణం నెలకొంది. మహాధర్నాతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన జనం ఒక్కసారిగా టపాసులు కాల్చిమరీ సంబురాలు చేసుకున్నారు. నిర్మల్ జిల్లా దిలావర్పూర్-గుండంపల్లి గ్రామాల మధ్య చేపట్టిన ఇథనాల్ పరిశ్రమ నిర్మాణానికి వ్యతిరేకంగా మంగళవారం నుంచి రెండు గ్రామాల మహిళలు ఆందోళనకు దిగారు. 61వ జాతీయ రహదారిపై బైఠాయించారు. రాజకీయాలతో తమకు సంబంధం లేదని, ఇథనాల్ పరిశ్రమ రద్దు కావడమే తమ ఎజెండా అంటూ మహాధర్నా చేపట్టారు. ఎన్నికలకు ముందు ఇథనాల్ పరిశ్రమ రద్దుకు కృషి చేస్తామని చెప్పిన ముగ్గురు నాయకులు ఇప్పుడు కనిపించకుండా పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆందోళనకారులతో అధికారులు చర్చలు జరిపినా సఫలం కాలేదు. దీంతో విషయాన్ని ప్రభుత్వానికి అధికారులు నివేదించారు. ప్రస్తుతానికి ఇథనాల్ పరిశ్రమ పనులు నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో మహాధర్నాను విరమిస్తున్నట్లు ఆందోళనకారులు ప్రకటించారు. తాత్కాలికంగా ఆందోళన విరమిస్తునట్టు ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యతిరేక కమిటీ నేతలు ప్రకటించారు. కలెక్టరేట్ లో జేఏసీ నేతలతో సమావేశమైన కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల ఇథనాల్ పరిశ్రమ పనులను నిలిపి వేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు. కలెక్టర్ హామీకి నాయకులు సంతృప్తి వ్యక్తం చేస్తూ.. ఉద్యమాన్ని తాత్కా లికంగా నిలిపి వేస్తున్నట్టు వెల్లడించారు. ప్రభుత్వానికి, అధికారులకు అన్ని విధాలా సహకరిస్తామని, పరిశ్రమను ఇక్కడి నుంచి శాశ్వతంగా తరలించాలని ఉద్యమ నేతలు కోరారు. ఇథనాల్ పరిశ్రమ పనులను నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండల కేంద్రంలో ఇథనాల్ పోరాట కమిటీ ఆధ్వర్యంలో సంబురాలు చేసుకున్నారు. కలెక్టర్, ఎస్పీలతో చర్చలు సఫలం కావడంతో టపాసులు పేల్చి ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ హామీతో మహాధర్నాను స్థానికులు విరమించారు. స్థానిక ప్రజల ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకుందని, భవిష్యత్తులో కూడా స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలిగించే, కాలుష్య పరిశ్రమలు ఈ ప్రాంతానికి రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఇథనాల్ పరిశ్రమ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు తెలిపారు.

### అసలు ఏం జరిగింది..

ఇథనాల్ పరిశ్రమకు వ్యతిరేకంగా స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో నిరసనకారులతో మాట్లాడేందుకు దిలావర్పూర్కు వచ్చిన ఆర్డీవో రత్న కళ్యాణిపై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ 10మంది గ్రామస్థులను చర్చలకు రమ్మంటున్నారని ఆర్డీవో చెప్పారు. తాము న్న దగ్గరకే కలెక్టర్ రావాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. ఆర్డీవో తిరిగి వెళ్లే క్రమంలో కారులో ఎక్కేందుకు ప్రయత్నించగా మహిళలు అడ్డుకున్నారు. కలెక్టర్ వచ్చే వరకు వెళ్లనిచ్చేది లేదని స్పష్టం చేశారు. దీంతో ఆర్డీవో రాత్రి వరకు కారులోనే ఉండాల్సి వచ్చింది. ఆ తర్వాత ఆర్డీవో రత్నకళ్యాణి ఆరోగ్యం క్షీణించడంతో రాత్రి 9 గంటలకు వైద్యులు వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించారు. రాత్రి 10 గంటల వరకు నిరసనకారుల నిర్బంధంలో ఉన్న ఆర్డీవో రత్న కళ్యాణిని విడిపించేందుకు నిర్మల్ ఎస్పీ జానకీ షర్మిల ఆదేశాలతో పోలీసులు వలయంగా ఏర్పడి తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో ఆందోళనకారులు ఆర్డీవో కారును ధ్వంసం చేశారు. పోలీసులు అతి కష్టం మీద ఆర్డీవోను పోలీసు వాహనంలో నిర్మల్కు తరలించారు. మహిళల ఆందోళన నేపథ్యంలో దిలావర్పూర్ను పోలీసులు అష్ట దిగ్బంధం చేశారు. చుట్టూ రోడ్లు మూసివేసి, తనిఖీలు చేపట్టారు. పరిశ్రమ నిర్మాణం వైపు ఎవరినీ వెళ్లనీయకుండా ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక బలగాలను రప్పించారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఉదయం నుంచి దిలావర్పూర్లోనే ఉంటూ పరిస్థితిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు.. ఎస్పీతోనూ వాగ్వాదానికి దిగారు. దీంతో వారికి ఎస్పీ సర్దిచెప్పారు. చివరకు ప్రభుత్వం ఇథనాల్ పరిశ్రమ పనులను నిలిపివేయాలని ఆదేశించడంతో ఆందోళనకారులు శాంతించారు.

# త్వరలో 10వేల ఇళ్లను పూర్తి చేస్తాం

### ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్



అనంతపురం అర్బన, : అర్బన నియోజకవ ర్గంలో త్వరలో పదివేల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక రెండో డివిజనలోని వినాయక నగర్, భాగ్యనగర్లో మంగళవారం 'మీ ఇంటికి - మీ ఎమ్మెల్యే' కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర పాలక సంస్థ కమిషనర్ నాగరాజు, సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ఇళ్లు, డ్రైనేజీ, రేషన సమస్యలను స్థానిక ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. గతంలో టిడ్కో ఇళ్ల కోసం డబ్బులు చెల్లించినా అతీగతీలేకుండా పోయిందని ఎమ్మెల్యే ఎదుట వాపోయారు. ఎమ్మెల్యే స్పందిస్తూ.. గత ఐదేళ్లల్లో ఒక్క ఇల్లు కూడా నిర్మించకుండా మాయ మాటలతో కాలయాపన చేశారన్నారు. ఐదేళ్ల క్రితం టీడీపీ హయాంలో ఇళ్ల నిర్మాణలు ఏ దశలో ఉన్నాయో.. అలాగే ఉండిపోయాయన్నారు. కేవలం రంగులు మార్చి హంగామా చేశారన్నారు. రేషన బియ్యాన్ని బ్లాక్ మార్కెట్కు తరలించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుర్రం నాగభూషణం, రాయల్ మురళీ, కుంచెపు వెంకటేష్, మున్వర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బేడ, బుడగ జంగాలకు ఎస్సీ సర్టిఫికెట్లు ఇవ్వండి

బేడ, బుడగ జంగాలకు ఎస్సీ సర్టిఫికెట్లు జారీ చేసేలా చర్యలు తీసుకో వాలని ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్కు బేడ, బుడగ జంగాల సంక్షేమ సంఘం నాయకులు కోరారు. మీ ఇంటికి - మీ ఎమ్మెల్యే కార్యక్ర మంలో ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేశారు. నాయకులు నారాయణస్వా మి, రాంబాబు, అంజి, మల్లి, చిన్న మారెన్న, దస్తగిరి పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710



జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

కదిలించే వార్త
తెలుగు దినపత్రిక



**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ, అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న కదిలించే వార్త తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు, అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 9959292159



Circulated by:ananthapuram,puttaparthi,Kadapa,Chittoor,pulivendula,Srikakulam,Telangana సంపుటి: 5 సంచిక: 206 గురువారం డిసెంబర్ 26 2024 వేల 5:00


# అనంతపురం పేరు జాతీయ స్థాయిలో మారుమ్రోగాలి ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంత క్రీడాకారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచన

**రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులకు ప్రశంసలు**

**బంగారు పతకాలతో ఎమ్మెల్యే దగ్గుపాటి వద్దకు వచ్చిన క్రీడాకారులు**

**కదిలించే వార్త, అనంతపురం డిసెంబర్ 25 :** అనంతపురం పేరు జాతీయ స్థాయిలో మారుమ్రోగాలని క్రీడాకారులకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. 68వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ లో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు అర్బన్ కార్యాలయంలో ఎమ్మెల్యేని కలిశారు. రైల్వే కోడూరులో జరిగిన కురాష్ రాష్ట్ర స్థాయి గేమ్స్ లో అనంతపురంలోని వివిధ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఏకంగా 30బంగారు పతకాలు సాధించి.. ఓవర్ ఆల్ ఛాంపియన్ షిప్ గా నిలిచారు. వీరంతా త్వరలోనే జాతీయ స్థాయి పోటీలల్లో పాల్గొనున్నారు. వీరంతా బంగారు పతకాలతో ఎమ్మెల్యే దగ్గుపాటిని కలిశారు. వీరిలో లక్ష్మీ సెనర్జీ స్కూల్ విద్యార్థులు 12పతకాలు, కూడేరు కేజీబీవీ విద్యార్థులకు 8, గ్లోబర్ స్కూల్ వారికి 3, బుక్కరాయసముద్రం కేజీబీవీకి 3, తపోవనం జడ్పీ హైస్కూల్ కి 3, మాంటిస్సోరి ఎలైట్ స్కూల్ కు చెందిన ఒక విద్యార్థి బంగారు పతకాలు వచ్చాయి. వీరందరితో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేకంగా ముచ్చటించారు. క్రీడల్లో రాణిస్తూ ఇలా బంగారు పతకాలు సాధించడం గొప్ప విషయమన్నారు. అందునా ప్రభుత్వ పాఠశాలకు చెందిన



విద్యార్థులు కూడా పతకాలు తీసుకొచ్చినందుకు ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మీరు ఇక్కడితో ఆగకూడదని.. జాతీయ స్థాయిలో కూడా రాణించి.. ఏపీ సత్తా చాటాలని సూచించారు. అనంతపురం క్రీడాకారుల గురించి జాతీయ స్థాయిలో చర్చించుకునే విధంగా చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి క్రీడాకారులతో అన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ బలిజ సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్, మాజీ కార్పొరేటర్ పావురాల శేఖర్, పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని భారతరత్న శ్రీ అటల్ బిహారి వాజ్ పాయ్ శత జయంతి సందర్భంగా ఘన నివాళులు



**కదిలించే వార్త, అనంతపురం డిసెంబర్ 25 :** నాడు భారతరత్న మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారి వాజ్పేయి శత జయంతి సందర్భంగా అనంతపురం బిజెపి జిల్లా కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీ సంధి రెడ్డి శ్రీనివాసులు మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యతరగతి ఉపాధ్యాయుడుగా కుమారుడు స్థాయి నుంచి దేశం గర్వించే ప్రధానమంత్రిగా ఎదిగారని రాజకీయ జీవితంలో ఎన్నో అవరోధాలు అధిగమిస్తూ రాజనీతికి ఆదర్శంగా నిలిచారు. భారత రాజకీయాల్లో ప్రత్యామ్నాయ పార్టీని సిద్ధాంతాలను విధానాలను పరిచయం చేశారు ప్రజాస్వామ్యం విలువల ఆధారిత రాజకీయాలను బలోపేతం చేయడానికి కృషి చేశారు ఆయన దూల దృష్టి ఫలితం దేశం వికసిత్ భారత దిశగా ముందడుగు వేసేందుకు పటిష్టమైన పునాది ఏర్పడింది అని రాజకీయాల కన్నా ప్రజలకే విలువ ఇచ్చారు అందుకే ప్రతిపక్షంలో ఉండి కూడా నాటి ప్రధాని పీవీ నరసింహారావు అడిగిన వెంటనే ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించేందుకు అంగీకరించి పాక్ దుర్నీతిని ఎండగట్టారు వాజ్పేయి దేశం కోసం ఓ ప్రధానిగా కాకుండా ఓ సంస్కర్తల పనిచేశానడంలో సందేహం లేదు. 1984లో బిజెపికి ప్రజలు ఇచ్చింది రెండే సీట్లే ఆ స్థాయి నుంచి పార్టీకి ప్రజాదరణ పెంచి సంకీన ప్రభుత్వాన్ని నడుపుతూ ఐదేళ్లు ప్రధానమంత్రిగా కొనసాగిన తొలి కాంగ్రెస్ నేతర ప్రధానిగా చరిత్ర సృష్టించారు, ముఖ్యంగా ఆయన ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఆయన తెచ్చినటువంటి సంస్కరణలు స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టు ద్వారా దేశవ్యాప్తంగా విస్తృత రహదారి వ్యవస్థను నిర్మించిన ఘనత వాజ్పేయి సర్కార్ సొంతం. అదే సమయంలో గ్రామీణ భారతంలోనూ రహదారులు నిర్మించాలని గ్రామీణ సడక్ యోజన ప్రతిపాదించినప్పుడు అందరిని ఒప్పించాలంటూ ఆయన చేసిన దిశా నిర్దేశం ఎప్పటికీ మరువలేనిది, అటల్ జీని ఒక పార్టీ నాయకుడిగా కాకుండా ఒక జాతికి నాయకుడిగా ప్రజలు



కలకాలం గుర్తించుకుంటారు భావితరాలు ప్రగతిలో వికసిత్ భారత్ నిర్మాణంలో ఆయన ఎప్పటికీ జీవించి ఉంటారు, నేటి రాజకీయ నాయకులకి వాజ్పేయి ఆదర్శమని వారి గురించి నేటితరం తెలుసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ మెంబర్ రత్నమయ్య, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, మాజీ రాష్ట్ర కార్యదర్శి చిరంజీవి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిరణ్ గౌడ్, పార్లమెంటు కన్వీనర్ లలిత్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, సీనియర్ నాయకులు అల్లాడి రామచంద్రయ్య, కుళ్లాయప్ప,కొనకొండ్ల రాజేష్, గొంది అశోక్, శాంత కుమార్, చంద్రకళ, కొట్టం జయలక్ష్మి, సాకే శివశంకర్,ఇలియాజ్, రంజిత్, నాగరాజు, రాజేష్, మల్లోబులు, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# చండీగఢ్ విద్యుత్ కార్మికుల సమరశీల పోరాటాలకు జేజేలు ‐ నాగేంద్ర కుమార్ సిఐటియు

**సంఘీభావం ప్రకటించి నిరసన**

**స్మార్ట్ మీటర్స్ రద్దు చేయాలి**

**విద్యుత్ ప్రైవేటీకరణ ఆపాలి**

**శాశ్వత ఉద్యోగులు మాత్రమే ఉండాలి**

**కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులర్ చేయాల్సిందే**

**ఎస్ నాగేంద్ర కుమార్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి**
**కదిలించే వార్త, అనంతపురం డిసెంబర్ 25 :**
అనంతపురం నగరంలో టవర్ క్లాక్ వద్ద గాంధీ విగ్రహం ముందు సిఐటియు కార్యకర్తలు విద్యుత్ ప్రవేటీకరణ చండీగఢ్ విద్యుత్ ఉద్యోగుల ఆందోళనకు మద్దతుగా నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ,కేంద్రంలో మూడవసారి ఏర్పడిన మోదీ ప్రభుత్వం గతంలో కన్నా మరింత దూకుడుగా ప్రజా వ్యతిరేక,వినాశకర విధానాలను అవలంబిస్తున్నది. విద్యుత్ రంగంపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాడి ప్రత్యక్షంగా ప్రజలు బలిపూసలవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. చండీగఢ్, ఉత్తరప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో డిస్కంలను ప్రైవేటీకరించే ప్రయత్నాలు మొదలయ్యాయి. అన్ని రాష్ట్రాలలో స్మార్ట్ మీటర్లు నెలకొల్పడం ద్వారా ప్రైవేటీకరించే ప్రయత్నాలు ఊపందుకున్నాయి. పవర్ గ్రిడ్ సబ్స్టేషన్లను గంపగుత్తగా ఔట్సోర్స్ చెయ్యమని ఆదేశాలు జారీ అయ్యాయని గుర్తు చేశారు. పునరుత్పత్తి ఇంధన సరఫరా కాంట్రాక్టులు చేజిక్కించుకుని, అధిక ధరలకు విద్యుత్ అమ్మజూపుతున్న అదానీపై లంచాలు ఇచ్చి మరీ ఈ కాంట్రాక్టులు దక్కించుకున్నాడన్న ఆరోపణలు వెలుగులోకి వచ్చాయన్నది తెలిసిందే. అయినప్పటికీ స్మార్ట్మీటర్ల అమలు సహా అన్ని కాంట్రాక్టులూ అదానీకే కట్టబెట్టారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించడానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యుత్ రంగ కార్మికులు వీరోచితమైన పోరాటం చేస్తున్నారు. చండీగఢ్ విద్యుత్ కార్మికులు,ఉత్తరప్రదేశ్ విద్యుత్ రంగ కార్మికులు ఈ పోరాటంలో అగ్రభాగాన ఉన్నారు. 'దేశవ్యాప్తంగా సి ఐ టి యు ఈ పోరాటాలను బలపరుస్తున్నది. దేశవ్యాప్త సంఘీభావం ప్రకటిస్తూ ప్రత్యక్షంగా పాల్గొంటుందన్నారు.చండీగఢ్ విద్యుత్ రంగం 2019-20, 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాల్లో వరుసగా 365, 225, 261 కోట్ల రూపాయల లాభాలు సంపాదించిన ప్రభుత్వ రంగ సంస్థగా గుర్తింపు పొందింది. విద్యుత్ లైన్ సరఫరా నష్టాలు జాతీయ స్థాయిలో 15 శాతంపై మాటే కానీ చండీగఢ్ విద్యుత్ రంగం ఈ నష్టాన్ని 10 శాతం లోపుగా ఉండేలా సాధించింది.ప్రభుత్వ రంగంలో ఉన్న విద్యుత్ సంస్థని కార్పొరేషన్ స్థాయికి కుదించేందుకు చేసిన ప్రయత్నాలను కార్మికవర్గం కొన్ని దశాబ్దాలుగా నిలువరించింది. 2003 విద్యుత్ చట్టానికి బలవంతంగా మార్పులు చెయ్యడానికి ప్రయత్నించి నపుడు కూడా చండీగఢ్ విద్యుత్ రంగ కార్మికులు సమరశీలంగా పోరాడారు.ఆ వారసత్వాన్నే నేటికీ కొనసాగిస్తున్నారు. భాక్రా-బియాస్ మేనేజ్మెంట్ బోర్డు నుంచి దీర్ఘకాలం పాటు తక్కువ ధరకు జలవిద్యుత్ను కేటాయించడం, అలాగే కేంద్ర ఆధీనంలో ఉన్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నుంచి




చండీగఢ్ వాటాగా కేటాయించే విద్యుత్ల మూలంగా ఈ కేంద్ర పాలిత ప్రాంతంలో యూనిట్ విద్యుత్ ధర రూ.4.50 పైసలుగా ఉన్నది. దేశం మొత్తంగా చూస్తే ఇదే అత్యంత కనిష్ట ధర. అన్ని విధాలా అత్యుత్తమ సామర్థ్యం కలిగిన చండీగఢ్ విద్యుత్ సంస్థను కారు చౌకగా రూ.174.63 కోట్లకు వేలం పాట పెట్టారు. సంస్థ భూములను,ఆస్తులను నెలకు ఒక్క రూపాయి అద్దెగా చెల్లించి వాడుకోవడానికి అనుమతి ఇస్తున్నారు. స్థిరాస్తుల రిజిస్టరులో నమోదయి లేవన్న కుంటిసాకుతో ఇతర ఆస్తుల విలువను ఒక్క రూపాయిగా లెక్కకట్టారు.అందుకే కంప్ట్రోలర్ అండ్ ఆడిట్ జనరల్ (కాగ్) ద్వారా సంస్థ స్థిర, చరాస్తుల విలువను మదింపు చెయ్యాలని ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, నేషనల్ కో-ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ అండ్ ఇంజనీర్స్ సంఘాలు సంయుక్తంగా డిమాండ్ డిమాండ్ చేస్తున్నాయని గుర్తు చేశారు. టెండర్ ధరను నిర్ణయించడానికి ప్రాతిపదికగా తీసుకున్న ఆర్థిక సమాచారం మొత్తాన్ని మదింపు చెయ్యాలని కోరాయి. విద్యుత్ చట్టం 2003 ననుసరించి ఈ రెండు సంస్థలూ ఫిర్యాదులను గానీ, విజ్ఞప్తులను గానీ పరిశీలించి తగు నిర్ణయం చెయ్యాలి. కానీ పై రెండు సంస్థలూ వాటి బాధ్యత నుంచి తప్పుకున్నాయి. తద్వారా ప్రైవేటు సంస్థలు గరిష్ట లాభాలు ఆర్జించడానికి వినియోగదారుల మీద భారాలు వేసేందుకు వెసులుబాటు కల్పించాయి.కాంట్రాక్టు దక్కించుకున్న ఇ.ఇ.డి.యల్ కంపెనీ కలకత్తా విద్యుత్ సరఫరా కార్పొరేషన్ (సి.ఇ.యస్.సి)కి అనుబంధ సంస్థగా నమోదయి ఉన్నది.ఈ సి.ఇ.యస్.సి కంపెనీ దేశంలోనే అత్యధిక విద్యుత్ చార్జీలు వసూలు చేస్తున్నది.ఈ కంపెనీ ఎలక్టోరల్ బాండ్ల రూపంలో బిజెపికి కోట్లాది రూపాయలు విరాళంగా ఇచ్చింది. ఇందుకు ప్రతిగా తన అనుబంధ సంస్థ ద్వారా చండీగఢ్ కాంట్రాక్టు దక్కించుకున్నదని జనం సందేహిస్తున్నారు.'ఆత్మనిర్భర భారతదేశం' సాధిస్తాం అని గంభీరమైన ప్రకటనలు ఇచ్చే మోడీ ప్రభుత్వం లాభాల బాటలో ఉన్న ప్రభుత్వ రంగ చండీగఢ్ విద్యుత్ సంస్థను కారుచౌకగా ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టాలని చూడడం పచ్చి మోసం, దగా.రైతులు, పౌరులు, కార్మికులకు మద్దతుగా నిలబడుతున్నారు. కుటుంబాలు, పిల్లల సహా ఆందోళన పథంలో ఉన్న విద్యుత్ రంగ కార్మికులకు బాసటగా వచ్చి నిలుస్తున్నాయి. పాలకవర్గాలు కార్పొరేట్ విధానాలు కాకుండా ప్రజా అనుకూల విధానాలు కొనసాగించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఎం నాగమణి నగర అధ్యక్ష కార్యదర్శులు ముత్తుజా, వెంకట్ నారాయణ, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి మధు సిఐటియు నాయకులు మన్నిలరామాంజనేయులు, లతీఫ్, బండారి ఎర్రి స్వామి, బి హెచ్ రాయుడు, ఆజం భాష ,నాగరాజు, రామాంజనేయులు, శివ ,చౌడప్ప తదితరులు పాల్గొన్నారు.

# చురుకుగా సాగుతున్న రోడ్డు పనులు



చిలమత్తూరు(కదిలించే వార్త) డిసెంబర్ 25 : చిలమత్తూరు పట్టణం నడిబడ్డులో ఉన్నటువంటి అంబేద్కర్ సర్కిల్ నుండి ప్రభుత్వ కార్యాలయాలకు ప్రభుత్వ ఆసుపత్రికి మరియు వడ్డీచెన్నంపల్లి గ్రామం మీదుగా బైపాస్ రోడ్డుకు అనుసంధానం చేస్తూ,వేస్తున్న నూతన రోడ్డులో నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ లేకుండా ప్రజల శ్రేయస్సు కొరకు తారురోడ్డు నిర్మించడానికి చిలమత్తూరు మండల జడ్పిటిసి అనుష మరియు టిడిపి మండల లీడర్ అయినా నాగరాజు యాదవ్ మరియు ఎంపీటీసీ భర్తనాగరాజ్ స్వామి ఇతరులు కలిసి రోడ్డు పనులలో అడుగడుగునా పరిశీలిస్తూ పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా పూర్తి చేయడానికి చేస్తున్న కృషి ప్రతి పనిలోనూ ప్రతి ప్రభుత్వకార్యక్రమంలోనూ ఎంతో చురుకుదనంగా ఆయన పనితీరు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మండల ప్రజల కష్టనష్టాలు తెలుసుకుంటూ చురుకుదనంగా పనిచేస్తున్నటువంటి నాయకుడు నాగరాజ్ యాదవ్ పట్ల చిలమత్తూరు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అనూష మామ, టిడిపినాయకుడు నాగరాజ్ యాదవ్, ఎంపీటీసీ భర్త నాగరాజు స్వామి, అప్పన్నపల్లి నారాయణరెడ్డి, చిలమత్తూరు చెరువు ప్రెసిడెంట్ బి శివప్ప, పాతచామలపల్లి నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్పేయి జయంతి కార్యక్రమం



**సింహాద్రిపురం కదిలించే వార్త డిసెంబర్ 25 :** సింహాద్రిపురం మండలం సింహాద్రిపురం గ్రామం నందు మీసేవ సెంటర్ నందు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి వంద సంవత్సరాల జయంతి సందర్భంగా సింహాద్రిపురం బిజెపి మండల నేతలు కార్యక్రమం పాల్గొని జన్మదిన వేడుకలలో ఘనంగా నిర్వహించడం మహానేత భారత ప్రధానిగా మూడుసార్లు ఉన్న ఆయనకు సొంత గృహము కూడా లేదు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ రహదారులు, 1998 మే నెలలో అనుపరీక్ష టైములో పోక్రాన్ ప్రయోగాన్ని నిర్వహించారు ప్రపంచానికి మహానేత సత్తా చాటారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి కార్యదర్శి కే లక్ష్మీనారాయణ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు ద్వారకనాథరెడ్డి మండల యువమోర్చా ప్రకాష్ బీసీ మోర్చా హరికృష్ణ ఉపాధ్యక్షుడు సాకే నారాయణ స్వామి కిసాన్ మోర్చాఅమర్నాథ్ రెడ్డి పాల్గొనడం జరిగిన సందర్భంగా స్వీట్లు మిఠాయిలు పంచడం జరిగినది.

# సభ్యత్వ నమోదును అధిష్టానం నిశితంగా పరిశీలిస్తోంది ఎమ్మెల్యే దగ్గుపాటి

**పార్టీ ముఖ్య నాయకులతో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**సభ్యత్వ నమోదుపై అర్బన్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం**

**హాజరైన అబ్జర్వర్ లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**మరికొన్ని రోజుల్లో సభ్యత్వ నమోదు ముగుస్తుందన్న ఎమ్మెల్యే**

**కదిలించే వార్త, అనంతపురం డిసెంబర్ 25 :**సభ్యత్వాల నమోదు అంశాన్ని పార్టీ అధిష్టానం నిశితంగా పరిశీలిస్తోందని.. ఇందులో వెనుకబడ్డ నాయకులు సభ్యత్వ నమోదులో వేగవంతంగా ముందుకు సాగాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అర్బన్ నియోజకవర్గ కార్యాలయంలో క్లస్టర్ ఇన్ ఛార్జిలు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు లక్ష్మీనారాయణ కూడా పాల్గొన్నారు. ముందుగా సభ్యత్వ నమోదు వివరాలను ఆయన వెల్లడించారు. ఆ తర్వాత ఎందుకు కొన్ని ప్రాంతాల్లో సభ్యత్వాలు తక్కువ ఉన్నాయన్నది ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ సభ్యత్వాల నమోదులో ముందున్న నాయకుల్ని అభినందించారు. అలాగే ఇంకా పురోగతి సాధించాల్సిన వారి ప్రాంతాల్లో పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మరికొన్ని రోజుల్లో ఈ ప్రక్రియ ముగుస్తుందని.. త్వరగా మీ లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. పార్టీ అధిష్టానం మనపై ఎంతో



నమ్మకంతో ఈ బాధ్యత పెట్టిందని.. అలాంటప్పుడు మనం మరింత కష్టపడి పని చేయాల్సింది పోయి కొందరు నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. పార్టీ అధిష్టానం అన్నీ పరిశీలిస్తోందని ఆయన సున్నితంగా హెచ్చరించారు. ఇప్పటి నుంచైనా అనుకున్న టార్గెట్ రీచ్ అయ్యే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, క్లస్టర్ ఇన్చార్జులు గోపాల్ గౌడ్, రాజారావు, వన్నూరప్ప, గుర్రం నాగభూషణం, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సైఫుద్దీన్, పద్మశాలి ఫెడరేషన్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహ, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, జిల్లా పార్టీ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, తెలుగుదేశం పార్టీ నాయకులు రమేష్, తమ్మినేని వేణు, తాటి మధు, వడ్డే భవాని తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు కోసం అర్బన్ లో కొనసాగుతున్న విరాళాలు ఎమ్మెల్యే దగ్గుపాటి

**50వేలు అందజేసిన 25వ డివిజన్ టిడిపి నాయకులు వేణి మనోహర్, రజక కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగేశ్వరరావు**

**టార్గెట్ చేరుకునే వరకు నాయకులు కష్టపడాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన**

**కదిలించే వార్త, అనంతపురం డిసెంబర్ 25 :** తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదు కోసం అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో విరాళాలు కొనసాగుతున్నాయి. తాజాగా 25వ డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన టిడిపి నాయకులు వేణి మనోహర్, విజయ్, మాజీ రజక కార్పొరేషన్ చైర్మన్, విడపనకల్ మండలం మాజీ ఎంపీపీ నాగేశ్వరరావు చెరొక 50వేలు విరాళాన్ని అందజేశారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కలసి వేణి మనోహర్ అందించారు. మాజీ రజక కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వరరావు టిడిపి నాయకుడు దగ్గుపాటి రాజాకు అందజేశారు. ఇరువురు నాయకులను అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభినందించారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పార్టీకి సానుభూతిపరులుగా ఉండి.. ఆర్థిక స్తోమత కారణంగా సభ్యత్వాలు నమోదు చేసుకోలేకపోతున్న వారిని గుర్తించాలన్నారు. ఇలాంటి విరాళాల ద్వారా ఎక్కువ మందికి మేలు చేసిన వారు అవుతారని అన్నారు. చాలా మంది



సభ్యత్వాల నమోదు చేసుకునేందుకు ఉత్సాహం చూపిస్తున్నారని.. నాయకులు వారి దగ్గరికి వెళ్లి ప్రోత్సహించాలన్నారు. కొన్ని డివిజన్లలో సభ్యత్వాల సంఖ్య తక్కువగా ఉందని.. మనం అనుకున్న లక్ష్యం చేరుకునే వరకు ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. పంచాయతీల పరిధిలో కూడా ఇంకా సభ్యత్వాలు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారం, రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, దగ్గుపాటి రాజా, లక్ష్మీనారాయణ రెడ్డి, వెంకటపతి, డాక్టర్ హరి, టిడిపి నాయకులు వెంకటేశ్, రమేష్ బాబు, రామప్ప, పకీరప్ప, నాగలింగ, శ్రీనివాసులు, మల్లయ్య, ఆది, నాగరాజు, రాము, ఆదినారాయణ, శివారెడ్డి, వెంకట్ రాముడు, లక్ష్మీనారాయణ, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**జిల్లా ఎస్పీ ఆదేశాలతో ముఖ్య అతిథిగా పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన ఏ.ఆర్ అదనపు ఎస్పీ**

**కదిలించే వార్త, అనంతపురం డిసెంబర్ 25 :** జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ చర్చిలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు ఈ వేడుకలకు ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఏ.ఆర్ అదనపు ఎస్పీ ప్రసంగించారు. ఏసు క్రీస్తు ప్రేమకు ప్రతిరూపమన్నారు. ఆయన ప్రేమతో ప్రపంచాన్ని జయించాడన్నారు. ఆయన ఆదర్శాలను స్ఫూర్తిగా చేసుకోవాలని సూచించారు. ఇతరుల పట్ల ప్రేమతో స్నేహభావంగా ఉండాలని ఆకాంక్షించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ కులమతాలకు అతీతంగా సేవాభావం, ప్రేమ,




మానవత్వం కలిగి ఉండి ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర్ రెడ్డి, చర్చి ఫాదర్ వినోద్ కుమార్ , ఆర్ ఐ లు రాముడు, బాబు, పోలీసు అధికారుల సంఘం ర కార్యకర్గసభ్యులు జాఫర్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు గాండ్ల హరినాథ్, తేజ్ పాల్ , శ్రీనివాసులునాయుడు, నాగరాజు, మసూద్ వలీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దహార్తి తీర్చేందుకే కొత్త నీటి బోర్లు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి

**పులివెందుల కదిలించే వార్త డిసెంబర్ 25 :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని నగిరిగుట్టలో ప్రజల దాహార్తి తీర్చేందుకే కొత్త నీటి బోర్లు వేస్తున్నామని మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. బుధవారం నగిరిగుట్టలోని శ్రీశ్రీశ్రీ కోదండ రామస్వామి ఆలయం సమీపంలో బోర్ వేసే కార్యక్రమానికి పూజా కార్యక్రమం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో నక్కలపల్లి సమ్మర్ స్టోరేజ్ నుండి నీళ్లు సరింగా రావడం లేదని ప్రజలు తమ దృష్టికి తేవడంతో మంత్రి తో మాట్లాడి కొత్త నీటి బోర్లు వేసేందుకు శాంక్షన్ చేయించడం జరిగిందన్నారు. నగిరిగుట్టలో సున్నంబట్టి సమీపంలో ఒక బోరు, బల్లె నారాయణ ఇంటి సమీపంలో ఒక బోరు మొత్తం మూడు తాగునీటి బోర్లను వేయడం జరుగుతుందన్నారు. నగిరిగుట్టలో నీటి కష్టాలు లేకుండా చేస్తామన్నారు. అనంతరం ఆయనను మహిళలు తమ పిల్లలు చదివి ఇంటి వద్ద ఉన్నారని ఉద్యోగాలు కావాలని ఆయన



కోరారు. మరికొందరు ఇండ్లు లేవని కొత్త ఇల్లు శాంక్షన్ చేపించాలని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ప్రతి ఒక్కరికి సమస్యను పరిష్కరిస్తామని ఆయన వారికి మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాముడు, మారెడ్డి జోగిరెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి వెంకట నామిరెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, నల్లగారి భాస్కర్ రెడ్డి, సా రెడ్డి గంగాధర్ రెడ్డి, కాశీం వలి, భాస్కర్ రెడ్డి, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ ఉల్లిమెల్ల లేక్ ఫ్రంట్ లో క్రిస్మస్ సంబరాలు



**పులివెందుల కదిలించే వార్త డిసెంబర్ 25:**డాక్టర్ వైఎస్ఆర్ ఉల్లిమెల్ల లేక్ ఫ్రంట్, పులివెందుల.క్రిస్మస్ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా రామంజి జువెలర్స్, పివిస్వి జ్యువెలర్స్ మరియు డీకే సావర్కర్ ట్రావెల్స్ సౌజన్యంతో మదనపల్లి సూర్య డాన్స్ అకాడమీ వారు నిర్వహించి సంస్కృతి కార్యక్రమాల్లో భాగంగా అన్నమయ్య కీర్తనలు, జానపదాలు సినిమా పాటలు మొదలగు పాటలు ప్రేక్షకులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి, పాటలు గాజులు తెచ్చి మామ గాజులు తెచ్చి, బంగారం బంగారం, మేఘాలు ఈ వేళ మొదలగు పాటలకు చిన్నారులు నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో నృత్య శిక్షకుడు మాస్టర్ సూర్య ను పరిపాలన అధికారి బి. సుధాకర్ మరియు సీనియర్ అసిస్టెంట్ బి. వరప్రసాద్ రెడ్డి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కదిలించే వార్త
తెలుగు దినపత్రిక
గురువారం
డిసెంబర్ 26 2024

# పులివెందులలోని సీఎస్ఐ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు
# తల్లి విజయమ్మ తో కేక్ కట్ చేయించిన వైయస్ జగన్

పులివెందులలోని సీఎస్ఐ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

తల్లి విజయమ్మ తో కేక్ కట్ చేయించిన వైయస్ జగన్

కుటుంబ సభ్యులతో కలిసి వైయస్ జగన్ దంపతులు ప్రార్థనలు





**పులివెందుల కదిలించే వార్త డిసెంబర్ 25:**పులివెందుల పట్టణ పరిధిలోని సిఎస్ఐ చర్చిలో బుధవారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని వైయస్ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో తల్లి విజయం చేతుల మీదుగా కేక్ కట్ చేసి మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దంపతులు ప్రతి ఒక్కరికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జగన్మోహన్ రెడ్డి పులివెందుల నియోజకవర్గం పర్యటనలో భాగంగా బుధవారం ఉదయం ఎనిమిది గంటలకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిఎస్ఐ చర్చి చేరుకొని సిఎస్ఐ చర్చ్ పాదర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు పాల్గొన్నారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పేరుపేరునా పలకరిస్తూ, వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకుంటూ ప్రతి ఒక్కరికి తోడుగా అండగా నిలుస్తానని, భగవంతుని ఆశీస్సులతో రాబోవు రోజులు మనవేనని ప్రతి ఒక్కరిలోనూ భరోసా కల్పిస్తూ, ఏ ఒక్కరు అధైరపడవద్దని అందరం కలిసికట్టుగా వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు పని చేద్దాం అంటూ, ప్రతి ఒక్కరిని



పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాజీ ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి జెసిఎస్ ఇంచార్జ్ పార్లపల్లి కిషోర్, కౌన్సిలర్ కోడి రమణ, కో ఆప్షన్ చంద్రమౌళి, రైట్స్ త్యాగరాజు, ఇతర వైకాపా నాయకులు, కార్యకర్తలు అభిమానులు, సిఎస్ఐ చర్చ్ సిబ్బంది, వైయస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఏకశీలా జూనియర్ కాలేజీ యాజమాన్యం!!!? ఒత్తిడి తాళలేక ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య!!!?



**హనుమకొండ జిల్లా (కదిలించే వార్త)డిసెంబర్ 25 :** వివరాల్లోకి వెళితే హనుమకొండ నగరం (డబ్బాల )దగ్గర గర్ల్స్ క్యాంపస్ గుగులోతూ శ్రీదేవి ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ,యాజమాన్యం ఒత్తిడ? వల్ల కళాశాలలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొన్నది.యాజమాన్యం తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా MGM పోస్టుమార్టం తరలించారు, సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు ఇది ముమ్మాటికి యాజమాన్యం చేసిన హత్యగానే భావిస్తూ మాకు న్యాయం చేయాలని రోడ్డుపై బైఠాయించారు, ఇదిలా ఉండగా మరోవైపు పెద్ద ఎత్తున విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగారు మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలబడాలని పలు ప్రధాన డిమాండ్లు చేశారు ,ఏకాశిలా విద్యాసంస్థల చైర్మన్ గౌరీ తిరుపతి రెడ్డి పై క్రిమినల్ కేసు నమోదు చేసి ఇంటర్ బోర్డు నుండి ఎంటువంటి పర్మిషన్ లేని గర్ల్స్ క్యాంపస్ సీజ్ చేసి కళాశాల గుర్తింపు రద్దు చేయాలి,అదేవిధంగా విద్యార్థి గుగులోతూ శ్రీదేవి కుటుంబానికి న్యాయం చేయాలనీ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తూ,అర్ధ రాత్రి కళాశాల ముందు నిరసన ధర్నా,కావున DIEO గోపాల్, హనుమకొండ జిల్లా కలెక్టర్ , జిల్లా స్థానిక మంత్రులు, స్థానిక శాసన సభ్యులు చొరవ తీసుకోని విద్యార్థి కుటుంబానికి న్యాయం జరిగే వరకు మృతురాలి కుటుంబానికి అండగా నిలబడతామని, రానున్న రోజుల్లో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విన్నవించారు.

# ఘనంగా క్రీస్మస్ వేడుకలు

## ముఖ్య అతిధిగా పాల్గొన్న పట్టణ అధ్యక్షులు పర్సె సుధాకర్





**ధర్మవరం కదిలించే వార్త,డిసెంబర్ 25 :** ధర్మవరం పట్టణంలో ఘనంగా క్రీస్మస్ వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని( పి ఆర్ టి,) స్ట్రీట్ లోని(ఎ&ఐ జి) మిషన్ కాంపౌండ్ చర్చ్ నందు పాస్టర్ ఎన్. సామ్యూల్,పర్సె సుధాకర్ ను ముఖ్య అతిధిగా ఆహ్వానించి, చర్చిలో కేకును కట్ చేసారు. అనంతరం పర్సె సుధాకర్,క్రైస్తవులందరికి క్రీస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు.అనంతరం పాస్టర్ సామ్యూల్ చర్చిలో వాక్యం బోధిస్తూ డిసెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా క్రీస్తూ పుట్టినరోజును ఘనంగా జరుపుకుంటారని,ప్రపంచ మానవాళికోసం క్రీస్తూ సిలువ వేయబద్దాడని ప్రతి ఒక్కరు ప్రేమ అనురాగాలతో మెలగాలని ఆయన తెలియజేసారు.అనంతరం చర్చిలోని సండే స్కూల్ పిల్లలు క్రీస్తూ పుట్టిన రోజు పాటకు నృత్యం చేస్తూ అందరిని ఆనందిపజేశారు.

# ప్రధాని వాజ్పేయి 100 జయంతి వేడుకలు



**కదిలించే వార్త డిసెంబర్ 25 కనేకల్ :** కనేకల్ మాజీ ప్రధాని భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు వాజపేయి గారి 100 వ జయంతి వేడుకలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో కనేకల్ మండలము కనేకల్ గ్రామం నందు శ్రీ చిక్కనేశ్వర స్వామి కళ్యాణ మండపము నందు బిజెపి మండల అధ్యక్షులు మల్లయ్య చౌదరి, మరియు బిజెపి మాజీ మండల అధ్యక్షుడు కురుబ తిప్పేస్వామి, బిజెపి సీనియర్ నాయకులు కే, రవికుమార్, నాగభూషణ, కే.క్రాంతి కుమార్, హనుమంత రెడ్డి మరియు బిజెపి కార్యకర్తలు ఇందులో పాల్గొనడం జరిగినది,

# నేడు శ్రీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవం



**కనేకల్, కదిలించే వార్త,డిసెంబర్ 25 :** కనేకల్ మండల కేంద్రంలోని చెరువు కట్ట దగ్గర వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు నేడు గురువారం శ్రీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షులు నాగభూషణం సుబ్రమణ్యం తెలిపారు. ఈ సందర్భంగా ఉదయాన్నే ప్రియా అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తికి చెరువు నందు వసంతోత్సవ కార్యక్రమం నిర్వహించి వివిధ అభిషేకాలు హోమాలు అన్నదాన గది ప్రారంభోత్సవం శ్రీ అయ్యప్ప స్వామి గురుబేత్తం పూజలు సాయంత్రం ఐదు గంటలకు పట్టణ పురవీధుల గుండాయప్ప స్వామి గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు శ్రీ అయ్యప్ప స్వామి అన్నదాన సమితి ప్రధాన కార్యదర్శి రా పా ప్రకాష్ తెలిపారు భక్తాదులు ఈ గ్రామంలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## క్రిస్మస్ వేడుకుల సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి

**సర్వమానవాళికి శాంతి సందేశాన్నిచ్చిన యుగకర్త యేసు క్రీస్తు**

**క్రిస్మస్ వేడుకుల సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**కదిలించే వార్త,అనంతపురం, డిసెంబర్ 25:**సర్వమానవాళికి శాంతి సందేశాన్ని ఇచ్చిన యుగకర్త యేసు క్రీస్తు అని



అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. సప్తగిరి సర్కిల్ లోని ఎస్ఐయూ, జీసెస్ నగర్ లోని హెర్మోన్, సి ఎస్ ఐ హోలీ ట్రినిటీ చర్చిలలో జరిగిన ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. పాస్టర్ల ఆయన్ని ప్రత్యేకంగా ఆశీర్వదించారు. అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే దగ్గుపాటి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్లను, క్రిస్టియన్ సోదరులను ప్రత్యేకంగా కలిసి సందడిగా గడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ప్రేమ మార్గంలో ఎవరి మనసునైనా జయించవచ్చని యేసుక్రీస్తు చూపించారన్నారు. కర్తవ్యం, ప్రేమ, కరుణ, సహనం, దయ, త్యాగం ప్రతి ఒక్కరిలో అలవరుచుకోవాలన్నారు. అర్బన్ నియోజకవర్గ ప్రజలందరికీ ఏసుక్రీస్తు ఆశీర్వాదాలు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సీయోను ప్రార్థన మందిరంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**కనేకల్, కదిలించే వార్త, డిసెంబర్ 25 :** కనేకల్ మండల



కేంద్రంలోని సీయోను ప్రార్థన మందిరంలో బుధవారం క్రిస్మస్ పండు గను పురస్కరించుకుని ఘనంగా వేడుకలు నిర్వహించారు. బిషప్.రెవ. సాకే మత్తయి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనం గా నిర్వహించారు.క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రీస్తు జననముకు సంబంధించిన సువార్త వర్తమానాన్ని తెలియపరిచారు ఈ సందర్భంగా చిన్నారుల ఆటపాటలతో క్రిస్మస్ పండుగ ప్రత్యేకతను గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాస్టర్లు ప్రసాద్, దావీదు తదితర సంఘ పాస్టర్లు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# కరెంట్ చార్జీలు పెంచమన్నారుగా ఇదేం బాదుడు బాబు నగర మేయర్ మహమ్మద్ వసీం

**6 నెలల పాలనలో హామీలు ఒక్కటీ అమలు చేయలేదు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకే 27న వైసీపీ ర్యాలీ..**



**కదిలించే వార్త, అనంతపురం అర్బన్, డిసెంబర్ 25 :** అనంతపురం అర్బన్,ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి వస్తే కరెంట్ చార్జీలు పెంచము పెంచము అంటూ పదేపదే చెప్పి ఇప్పుడేమో బాదుతున్నారని నగర మేయర్ మహమ్మద్ వసీం ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రశ్నించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య,మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ తో కలసి బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ 6 నెలల కూటమి పాలనలో ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శించారు.ఎన్నికల ముందు విద్యుత్ చార్జీల పెంచము,పెంచము,పెంచము అని చెప్పిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే రూ.15 వేల కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపారని ఆరోపించారు.పేద మధ్య తరగతి వర్గాలకు పెంచిన విద్యుత్ చార్జీలు పెనుభారంగా మారాయన్నారు.అంతేకాకుండా సూపర్ సిక్స్ హామీలు పట్టించుకోలేదన్నారు.గతంలో ప్రతిపక్ష నేత హోదాలో చేపట్టిన సుదీర్ఘ పాదయాత్ర లో మా నాయకులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల కష్టాలు చూసి చలించి ఇచ్చిన ప్రతి హామీలను అధికారంలోకి వచ్చిన నాటి నుండే అమలు చేశారని,సంక్షేమ క్యాలెండర్ పెట్టి నేరుగా ప్రజల ఖాతాలలో నగదు జమచేశారన్నారు.కూటమి నేతలు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు చూసిజగన్ కంటే ఎక్కువ ఇస్తారని ఓట్లు వేశారని నేడు ప్రజలంతా సూపర్ సిక్స్ అమలు కోసం ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. కూటమి నేతలు హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తే దాడులు దౌర్జన్యాలు కక్ష సాధింపులు చేస్తున్నారని విమర్శించారు. మొన్నటి కడప నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో కడప ఎమ్మెల్యే వ్యవహరించిన తీరు అంతా చూశారన్నారు.ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపితే అక్రమ కేసులు పెడుతున్నారని కేసులకు ఎవరూ బయపడరని,మొన్నటి వైసీపీ రైతు ర్యాలీ విజయవంతం చేసిన తీరే ఇందుకు నిదర్శనమన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి, పోలవరం పేరిట మభ్యపెడుతున్నారని,సంక్షేమ పథకాలు అమలు చేయలేదని ప్రజలంతా గమనిస్తున్నారని పేర్కొన్నారు. తమ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల పక్షాన విద్యుత్ చార్జీల పెంపుపై 27న అన్ని నియోజకవర్గాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారని అందులో భాగంగా అనంతపురం నగరంలో జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో పాతూరు బ్రహ్మంగారి గుడి నుండి పవర్ ఆఫీస్ వరకు జరుగు ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య మాట్లాడుతూ ఆరు నెలల కూటమి పాలనలో రాక్షస పాలన,మోసపు పాలన కొనసాగుతోందని విమర్శించారు. చంద్రబాబు నాయుడు కు మొదటి నుండి మ్యానిఫెస్టో అంటే గౌరవం లేదని టిస్యూ పేపర్ లా మ్యానిఫెస్టోను వాడుకున్నారన్నారు.ప్రతిపక్షం లో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లు వద్దని చెప్పి నేడు అమలు చేస్తున్నారని విమర్శించారు. తమ అధినేత వైఎస్ జగన్ ఎప్పుడు ప్రజల పక్షమే ఉంటారని అందులో భాగంగానే విద్యుత్ భారం ప్రజలపై తగ్గించేందుకు ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చారన్నారు.సైపుల్లా బేగ్ మాట్లాడుతూ నమ్మించి మోసం చేయడం చంద్రబాబు నైజమని 6 నెలల పాలనలో ఒక్క హామీని అమలు చేయకపోవడమే ఇందుకు నిదర్శనమన్నారు.హామీలపై ప్రశ్నిస్తే ఆర్థిక పరిస్థితి బాగాలేదు అంటున్నారని,40 ఏళ్ళు రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడుకు హామీలు ఇచ్చినప్పుడు తెలియదా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అని ప్రశ్నించారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై కమిటీలతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.ప్రజలు గత పాలనకు ప్రస్తుత పాలనకు తేడా గమనించాలని ఆయన సూచించారు.సమావేశంలో కార్పొరేటర్లు నరసింహులు, సోనీ రమణ , ఇసాక్ , రహంతుల్లా, శ్రీనివాసులు, రాజేశ్వరి,నాయకులు చింతకుంట మధు , కిషోర్ , హబీబుల్లా , రవి , దాదా,ఖలందర్ , గఫూర్ , షేక్ష వలీ , రియాజ్ , ఏ1 రఫీ , హుస్సేన్ పీరా , అన్సార్ , ఖాదర్ , జావీద్ , శోబా, భారతి తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో సాంస్కృతిక ప్రదర్శనలు



**పులివెందుల కదిలించే వార్త డిసెంబర్ 25:**పులివెందల లోని శిల్పారామంలో ఆదివారం క్రిస్మస్ పండుగ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఏంజెల్ ఫాషన్స్, యాష్ టాటూ స్టూడియో మరియు మెన్స్ బ్రాండ్స్ వారి సౌజన్యంతో స్థానిక విజయవాడ ఎక్సలెంట్ ఇన్స్టిట్యూట్ వారి నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్, కరెస్పాండెంట్ శ్రీమతి గీత మరియు చిట్టి, చందన డ్యాన్స్ మాస్టర్ల అధ్వర్యంలో వారి చిన్నారులచే క్రిస్మస్ పాటలకు మరియు సినిమా పాటలకు నృత్య ప్రదర్శనలు నిర్వహించారు.చలి రాతిరి ఎదురు చూసే తూరుపేమో చుక్క చూపే గొల్లలేమో పరుగునొచ్చె దూతలేమో పొగడ వచ్చె పుట్టాడు పుట్టాడురో రారాజు మెస్సయ్యా పుట్టాడురో మన కోసం, ఇళ్ళలోన పండుగంట కళ్ళలోన కాంతులంట ఎందుకో ఎందుకే కోయిలా చెప్పవే చెప్పవే కోయిలా, యేసు రక్తము రక్తము,యేసువై కొండదువెన్, గోదారి గట్టు మీద రామ సిలకవే తదితర క్రిస్మస్ పాటలకు మరియు సినిమా పాటలకు నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆర్ సి ఎం చర్చ ఫాథర్ ఆరోగ్యస్వామి చేతులమీదుగా కేక్ కటింగ్ చేశారు.ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ శ్రీమతి గీత, నృత్య శిక్షకుడు చిట్టి, చందన పరిపాలనా అధికారి సుధాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## విందు కార్యక్రమమునందు పాల్గొన్న సి.ఈ.సి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి





**తనకల్లు (కదిలించే వార్త) 25:**తనకల్లు మండలం పరిధిలోని ఈరోజు అనగా 25.12.24 వ తేదీన తనకల్లు మండలం కనసాని వారి పల్లి. గ్రామంలో ధనికొండ గంగమ్మ గుడి వద్ద అగ్రహారం గ్రామానికి చెందిన ఆగ్రహం రమణారెడ్డి ఏర్పాటు చేసిన విందు నందు వైసీపీ రాష్ట్ర సి.ఈ.సి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. అనంతరం గంగమ్మ తల్లి ఆశీర్వాదం తీసుకున్నారు. వైయస్సార్ రాష్ట్ర సీఈసీ సభ్యునికి అగ్రహారం రమణారెడ్డి దుశాలతో సత్కరించారు.ఈ కార్యమంలో అగ్రహారం పెద్ద కుల్లాయ రెడ్డి,దుగినేపల్లి.భయ్యా రెడ్డి, గొర్ల జనార్దన్ రెడ్డి, బీసీ కన్వీనర్ చిప్పలమోహన, కుల్లాయప్ప, లక్ష్మీపతి, నందిగానిపల్లి రమణారెడ్డి. వెంకట మల్లప్ప నాయుడు.ప్రజాప్రతినిధులు,వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పేదలకు దుస్తులు పంపిణీ చేసిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



**ములుగు జిల్లా, (కదిలించే వార్త)డిసెంబర్ 25 :**క్రిస్మస్ పండగ సందర్భంగా ములుగు జిల్లా చింతకుంట చర్చిలో ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ హాజరయ్యారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ ఏసుప్రభువు మార్గంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ప్రభువును ప్రార్థించి , కాంగ్రెస్ పార్టీ గెలుపులో క్రైస్తవులు కీలక పాత్ర పోషించారు అంటూ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేసినారు చర్చికి వచ్చిన పేద వారికి పాస్టర్ పెరుమాండ్ల భాస్కర్ సరోజనమ్మ గార్లతో కలిసి రామకృష్ణ షాలిని దంపతులు దుస్తులు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు యాకోబు మణిరం జవహర్ జుమ్ము అబ్రహం పెద్ద సంఖ్యలో క్రైస్తవ్యులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు కి స్వామివార్ల వస్త్రాలు బహుకరణ



**మడకశిర, కదిలించే వార్త డిసెంబర్ 25 :** మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు కి భక్తరపల్లి ఈనెల 13వ తేదీ నుండి 19వ తేదీ వరకు భక్తరపల్లి గ్రామంలో కొలువుదీరిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి మరియు జిల్లెడగుంట శ్రీ ఆంజనేయ స్వామి వార్ల బ్రహ్మోత్సవాలు ఇటీవల అంగరంగ వైభవంగా జరిగాయి. బ్రహ్మోత్సవాలు సందర్భంగా స్వామివార్లకు ఆలయ కమిటీ సమర్పించిన వస్త్రాలు విశేషమైన పూజలు అందుకున్నాయి. స్వామివార్ల పాదాల చెంత విశేష పూజలు అందుకున్న వస్త్రాలను ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కి వారి నివాసానికి తీసుకొచ్చి మర్యాదపూర్వకంగా అందించారు. అంతేగాకుండా స్వామివారి తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యేకి అందించారు. బ్రహ్మోత్సవాలు జరిగిన తీరుపై ఎమ్మెల్యే ఆలయ కమిటీ వారిని ఆరా తీశారు. భక్తులకు అందుతున్న సౌకర్యాలు, ఆలయంలో అభివృద్ధి చేయాల్సిన విషయాలపై అడిగి తెలుసుకున్నారు.

## సి ఎస్ ఐ చర్చి లో ఎమ్మెల్యే దగ్గుపాటి కి ప్రార్థనలు



**కదిలించే వార్త, అనంతపురం అర్బన్, డిసెంబర్ 25 :**



అనంతపురం అర్బన్,స్థానిక అరవింద నగర్లోని సి ఎస్ ఐ చర్చి లో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కి ప్రార్థనలు చేస్తున్న సి ఎస్ ఐ చర్చి పాస్టర్ మరియు డివిజనల్ చైర్మన్ బెనహర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సర్వ మానవాళికి ఏసు బోధనలు అను సరణీయము ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**హనుమకొండ కదిలించే వార్త డిసెంబర్ 25 :** గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ మన్నా చర్చ్ (జాన్ పాక) లో నిర్వహించిన క్రిస్టమస్ వేడుకల్లో స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య తో కలిసి పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి, క్రైస్తవ మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాన్ని నింపాలని, ప్రతి ఇంట ఆనందపు కాంతులు వెదజల్లాలని కోరుకుంటూ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రేమ, దయ, శాంతి మార్గాలను చూపిన క్రీస్తు బోధనలు విశ్వమానవాళికి సదా ఆచరణీయం అని క్రీస్తు పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. యేసు క్రీస్తు జన్మదినోత్సవం పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు ఎంతో పవిత్రతతో జరుపుకునే క్రిస్మస్ పండుగకు విశేషమైన పండగ అని యేసు క్రీస్తు ప్రజలకు ప్రేమ, కరుణ, సహనం, క్షమా గుణాలను ప్రబోధించారని, ఆయన చూపిన మార్గం మన మందరం అనుసరించాలని అన్నారు.

## చర్లపల్లి లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**పరకాల నడికూడ, కదిలించే వార్త, డిసెంబర్ 25 :** హన్మకొండ జిల్లా పరకాల నియోజకవర్గం నడికూడ మండలం చర్లపల్లి గ్రామం లోని బస్టాండ్ కూడలిలో బొల్లారం నాగరాజు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీస్తు బోధనలు కార్యాచరణ ప్రపంచ మానవాళికి ఎంతగానో ప్రభావితం చేశాయని పాపులను సైతం క్షేమించే ఓర్పు, సహనం, దర్శణికత మానవ సమాజానికి క్రీస్తు చూపిన అత్యద్భుతమైన శాంతి మార్గమన్నారు. ఈ కార్యక్రమం లో క్రైస్తవ సోదరులు గ్రామ పెద్దలు బొల్లారం బిక్షపతి, శనిగరం జోసప్, మాజీ ఎంపీటీసీ బొల్లారం అనసూర్య-ఆనందం, శ్రీను, ప్రభాకర్, సాంబయ్య, తిరుపతి(డీలర్), గ్రామ యూత్ సీ.ఆర్.ఓ శ్రీనివాస్, బొల్లారం తిరుపతి, అనిల్, వెంకటేష్, శ్రీపతి, శ్రీకాంత్, మహేష్, బాలు యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



**భూపాలపల్లి జిల్లా, (కదిలించే వార్త) డిసెంబర్ 25:**ఈ రోజు భూపాలపల్లి మండలం, మొరంచపల్లి గ్రామంలోని విజయ బాలాజీ గార్డెన్స్ నందు జరిగిన గణపురం మండలం, గొల్లపల్లి గ్రామ వాస్తవ్యులు,గండ్ర అభిమాని గుండా అన్నపూర్ణ - సుమన్ గార్ల కుమార్తె నామకరణం మరియు డోలారోహణ కార్యక్రమంలో మరియు చిట్యాల మండలం, అందుకుతండా గ్రామ వాస్తవ్యులు భూక్యా మోహన్ కుమార్తె కర్ణ వేదన కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అనంతరం చిట్యాల మండలం నైన్ పాక గ్రామంలోని బేతేస్త ప్రార్థన మందిరం నందు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంట గణపురం,చిట్యాల మండల ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కదిలించే వార్త
తెలుగు దినపత్రిక
గురువారం
డిసెంబర్ 26 2024

## ఘనంగా అటల్ బిహారీ వాజ్ పాయ్ జన్మదిన వేడుకలు




**పరకాల కదిలించే వార్త డిసెంబర్ 25 :** భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బీహారి వాజ్ పాయ్ జన్మదిన వేడుకలు పరకాల పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పరకాల నియోజకవర్గ కాంట్టేస్టేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు మాట్లాడుతూ దేశానికి ఆదర్శ పురుషుడు మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి అని శత్రుదేశంతో సైతం శాంతి కోరుతూ బస్సు యాత్ర చేసి ప్రపంచ శాంతికి మారుపేరుగా నిలిచారని అన్నారు. రాజకీయ చతురతతో పాటు స్వచ్ఛమైన రాజకీయాలే దేశానికి ముఖ్యమని చరిత్రత్మక నిర్ణయాలతో దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టారని అన్నారు. దేశ అభివృద్ధికి గ్రామీణ అభివృద్ధి ముఖ్యమని ఆ రోజుల్లో దేశంలోని ప్రతి గ్రామానికి రోడ్లు, వైద్య, విద్య సౌకర్యాలు కల్పించేందుకు ముఖ్య భూమిక పోషించాలని గుర్తు చేశారు. బారత రాజకీయ భీష్మ పితామహులు, ఆధర్శనాయకుడు, ఆజాతశత్రువు మన అటల్ బిహారీ వాజ్పేయి ఆశయాలను కొనసాగించాలని ఈ సందర్భంగా యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంతి లాల్, నడికూడ మండల అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి, పరకాల పిఎస్సి చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణ చారి, పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, కుక్కల విజయ్, జిల్లా ఉపాధ్యక్షుడు బాసాని సోమరాజు ,జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మేకల రాజవీరు, పాలకుర్తి తిరుపతి, మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, మంతెన సంతోష్, ఆకుల రాంబాబు, సంఘ పురుషోత్తం, సంఘవేన రవీందర్ యాదవ్, ఆర్ పి సంగీత, భూత్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.